# శిష్టకరణముల సంపూర్ణ చరిత్ర

కొండవలస చలపతిరావు పట్నాయక్

న్యూ కాలనీ, శ్రీకాకుళం.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1) | విషయసూచిక | 1 |
| 2) | శిష్టకరణముల సంపూర్ణ చరిత్రను ఎందుకు వ్రాశాను? | 2 |
| 3) | ఆర్యులు, అనార్యులు | 3 |
| 4) | ద్రావిడులు, మతములు | 4 |
| 5) | కులవ్యవస్థ | 6 |
| 6) | గౌడ బ్రాహ్మణులు | 14 |
| 7) | కళింగ రాజులు | 16 |
| 8) | కళింగ రాజ్యములో శిష్టకరణములు | 20 |
| 9) | గజపతి రాజులయొద్ద, గోల్కొండ నవాబుల యొద్ద ఉన్నతోద్యోగములు చేసిన శిష్టకరణములు | 23 |
| 10) | ఆంగ్లేయుల పరిపాలనాకాలంలో శిష్టకరణములు | 26 |
| 11) | స్వాతంత్ర సమరములో శిష్టకరణములు, స్వాతంత్ర రాజ్యములో వారి పరిస్థితి | 27 |
| 12) | గ్రామ కరణములుగా శిష్టకరణములు | 28 |
| 13) | ఉపాధ్యాయులుగా శిష్టకరణములు | 30 |
| 14) | లేఖరులుగా శిష్టకరణములు | 33 |
| 15) | కవులుగా శిష్టకరణములు | 34 |
| 16) | శిష్టకరణముల ఆచారములు, మాతృభాష | 42 |
| 17) | గోత్రం అంటే ఏమిటి? | 46 |
| 18) | శిష్ట కరణముల వివాహకర్మ | 47 |
| 19) | శిష్టకరణముల బిరుదులు, ఇంటి పేర్లు | 50 |
| 20) | శిష్ట కరణముల గోత్రములు | 54 |
| 21) | ఈ గ్రంథమును వ్రాయడానికి గ్రంధకర్తకు ఉపయోగపడిన గ్రంథములు | 56 |
| 22) | ప్రముఖుల ప్రశంసా పత్రములు | 57 |

# శిష్టకరణముల సంపూర్ణ చరిత్రను ఎందుకు వ్రాశాను?

శిష్టకరణముల చరిత్ర కూర్మ పురాణము, పద్మ పురాణము, భవిష్య పురాణము, బ్రహ్మాండ పురాణము, విష్ణు పురాణము, స్కంద పురాణము, బృహద్ధర్మ పురాణములవంటి పురాణములోనేగాక దశవిధ బ్రాహ్మణ శాఖా వివరము, బృహన్నారదీయము, వేదనారాయణ కథాసుధారసము, పరాశరస్మృతి, నాడి శాస్త్రము, విప్రవంశము, ఉజ్వరము, చరణవ్యూహము, శ్రీ ఉత్కళ విప్రవంశప్రదీపిక, గౌడ నియోగి రత్న భూషణము, శిష్ట దర్శినీ విమర్శాఖండము, బృహ జ్యోతిషార్ణవము, శిష్టకరణ కులేతిహాస సంగ్రహము మొదలుగాగల అనేక గ్రంథములలో కూడా చెప్పబడినది. గాని ఏ పురాణములోనూ, ఏ గ్రంథములోనూ శిష్టకరణముల సంపూర్ణ చరిత్ర లేదు. అంతే గాక ఈ పురాణములలోని విషయములు పరస్పర విరుద్ధముగా ఉన్నవి. 'పురాణము'నకు అర్థము పూర్వ చరిత్రయని, వినోభాభావేగారన్నట్లు చరిత్రకారులు ఎవరికి తోచినట్లు వారు వ్రాశారు.

శిష్టకరణములు సూతులు (శూద్రులు) అని కొన్ని పురాణములలో చెప్పబడినది. వీరు కాయస్థులు (క్షత్రియులు) అని మరికొన్ని పురాణములలో చెప్పబడగా వీరు గౌడ బ్రాహ్మణులనీ, ఉత్కళ విప్రులనీ మరికొన్ని పురాణములలో చెప్పబడినది. వీరు వైశ్యునికి శూద్ర స్త్రీ వలన కలిగినవారగుటచే శూద్రులేయని బృహద్ధర్మ పురాణములో చెప్పబడినది. ఇందులో ఏది నిజం? పరిశోధించి, సంపూర్ణ చరిత్రను వ్రాయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘ గౌరవాధ్యక్షులు, మేజర్, డాక్టరు శ్రీ తట్టికోట జోగారావుగారు నన్ను ప్రోత్సహించారు. అంకిత భావంతో ఎనిమిదేండ్లు పరిశ్రమించి, పరిశోధించి 1984 సం॥ నాటికి ఈ సంపూర్ణ చరిత్రను వ్రాయగలిగాను.

సామాజిక పరివర్తనకు సంబంధించిన సంఘటనలనూ, విషయములనూ ఒక క్రమ పద్ధతిని వ్రాయబడిన విషయ సంగ్రహము 'చరిత్ర' అనబడుతుంది. సామాజిక పరివర్తన ప్రధానంగా దేశ రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి దేశ రాజకీయ పరిస్థితులతో బాటు శిష్టకరణముల జాతిలో చోటు చేసుకున్న సాంఘిక, విద్యా విషయిక, ఆర్థిక పరిస్థితులలో సంభవించిన మార్పును వివరించాను. గ్రంథ విస్తారము జరుగకుండా జాగ్రత్త పడ్డాను.

రచయితకు ఉండవలసిన పద ప్రయోగం, వాక్య నిర్మాణములో ఉన్నత పరిజ్ఞానం, పద సంపదతో మంచి పరిచయం, పదాలు, నుడికారాలు, అలంకార, వ్యాకరణ శాస్త్రములపై అధికారం, అన్నిటికి మించి జ్ఞాన సంపద వంటి లక్షణములు నాలో లేవు. ఐననూ చారిత్రక గ్రంధాన్ని రచించడానికి సాహసించాను. రచనాభిజ్ఞాన మానసులు నా రచనలోని వ్యాకరణాది దోషములను మన్నించ ప్రార్థన. సామాన్యునికి సహితం అర్థమయ్యే విధంగా సులభశైలిలో వ్రాశాను. ఇది నా తొలి రచన.

ప్రముఖ న్యాయవాది, అఖిల భారత శిష్టకరణసంఘ అధ్యక్షులుగా నుండిన కీ॥శే॥ పట్నాయకుని సూర్యప్రకాశరావుగారు, సర్వశ్రీ ప్రహ్లాద్ పట్నాయక్ (రిటైర్డు ఛీఫ్ ఇంజనీర్, భువనేశ్వర్) ఆర్.ఎన్. ప్రసాద్ పట్నాయక్ (జిల్లా జడ్జి, భువనేశ్వర్), ఆంధ్రప్రదేశ్ శిష్ట కరణ సంఘ గౌరవాధ్యక్షులు మేజర్ డాక్టర్ తట్టికోట జోగారావు, బూరవిల్లి కృష్ణమూర్తి (రిటైర్డు ఇన్‌కమ్ టేక్స్ ఆఫీసరు, శ్రీకాకుళం) అనంతపట్నాయకుని జయమన్మధరావు (రిటైర్డు డిప్యూటీ కలక్టరు, శ్రీకాకుళం), సాహిణి సత్యనారాయణ పట్నాయక్ (రిటైర్డు జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీకాకుళం) వంటి పెద్దలు ఎందరో ఈ చారిత్రక గ్రంథమును చదివి, ప్రశంసా పత్రాలను వ్రాసి పంపినందుకు నా కృతజ్ఞతాభివందనములు, సన్నిక చరిత్రకారునిగా గుర్తించి, నన్ను ఘనంగా సన్మానించిన గరివిడి శిష్టసేవాసమితి, పొందూరు శిష్టకరణ సంఘం, శ్రీకాకుళం పట్టణ శిష్టకరణ సంఘముల వారికి నా హృదయపూర్వక ధన్యవాదములు.

కె. చలపతిరావు పట్నాయక్

రచయిత

**జాతికి అంకితం**

సంఘ శ్రేయస్సు కోసం వ్రాయబడిన ఈ గ్రంథాన్ని సంఘానికే అంకితం ఈయడం సముచితంగా ఉంటుందని భావించి, ఈ దినం శ్రీకాకుళంలోని కోడి రామమూర్తి స్టేడియంలో జరుగుతున్న బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘ అధ్యక్షులు కళాతృష్ణ శ్రీ తుంబలి శ్రీనివాసరావుగారి ద్వారా జాతికి అంకితమిస్తున్నాను.

రచయిత

తే 24-4-1990 ది.

# శిష్టకరణముల సంపూర్ణ చరిత్ర

ఒక జాతి చరిత్రను చెప్పే ముందు 'జాతులు' అంటే ఏమిటో, అవి ఎలా ఏర్పడ్డాయో వివరించడం అవసరం.

వంశపారంపర్యమైన కొన్ని లక్షణాలు కలిగిన ప్రజాసమూహం 'జాతి' అనబడుతుందని డబ్ల్యూ.ఇ.రిప్లే 'రేసెస్ ఆఫ్ యూరప్' అనే గ్రంథములో వ్రాశాడు. మన దేశంలో సుమారు 3000 జాతులు ఉన్నాయి. ఒక జాతి ప్రజల లక్షణాలు కలిగినవారు వేరే జాతుల వారిలో ఉన్నారు. గనుక రిప్లే గారి జాతి నిర్వచనం మన దేశంలోని జాతులకు సరిపోదని చెప్పాలి. మన దేశంలో జాతులెలా ఏర్పడ్డాయో చెప్పాలంటే ఆర్యులు, అనార్యులు, ద్రావిడులు గురించి చెప్పవలసి ఉంటుంది.

**ఆర్యులు:** కొన్ని వేల సంవత్సరాల క్రితం ఉత్తరధృవ ప్రాంతములో ప్రళయం సంభవించింది. ఫలితంగా ఆ ప్రాంతములో నివాసముండిన ప్రజలలో అసంఖ్యాకులు చనిపోయారు. బ్రతికి బట్ట కట్టినవాళ్లు ఆ ప్రదేశములో ఉండడానికి భయపడి ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. ఆ విధంగా ఉత్తర హిందూదేశానికి వచ్చి, స్థిరపడినవారిని ఆర్యులన్నారు. ఆర్యులు ఉత్తర ధృవ ప్రాంతము నుండి వచ్చినవారు గనుక స్వేత వర్ణమువారు. ఆర్యులు గొడ్డు మాంసాన్ని తినేవారు, వారి మాతృభాష సంస్కృతం.

పైన ఉదహరించిన ప్రళయాన్ని గురించి ఆర్యులు వేదములలో వ్రాశారు. పారశీకులూ శ్వేత వర్ణము వారే. వారునూ గొడ్డు మాంసాన్ని తింటారు. వారి మాతృభాష సంస్కృతానికి అతి చేరువలో నుండే భాష. పైని పేర్కొన్న ప్రళయాన్ని గురించి పారశీకులుకూడా తమ వేదగ్రంథమైన 'జెండా వెస్తా'లో వ్రాశారు. అదేవిధంగా గ్రీకులు, తదితర అనేక పాశ్చాత్య దేశీయులు తమ పురాణ గ్రంథములలో పై నుదహరించిన ప్రళయాన్ని గురించి వ్రాశారు.

గనుక ఆర్యులతో బాటు పారశీకులు, గ్రీకులు తదితర అనేక పాశ్చాత్య దేశీయులు కూడా ఉత్తర ధృవ ప్రాంతములో ప్రళయం సంభవించేటప్పటికి అక్కడే ఉండేవారని స్పష్టమౌతున్నదని కీ॥శే॥ బాలగంగాధర తిలక్ వంటి మేధావులు నిర్ణయించారు.

ఆర్యులనే జాతి లేనేలేదనీ, ఆర్యులు ఉత్తరధృవ ప్రాంతము నుండి గాని, వేరొక చోట నుండిగాని రాలేదని డాక్టరు బి.ఆర్. అంబేడ్కర్ వంటి మేధావులు అభిప్రాయపడ్డారు (శూద్రులు-ఆర్యులు గ్రంథములో) ఎవరి అభిప్రాయాలు వారివి.

కీ॥శే॥ బాలగంగాధర తిలక్ అభిప్రాయం ప్రకారం ఆర్యులు ఉత్తర హిందూ దేశానికి వచ్చి, సింధునది పరీవాహిక ప్రాంతములో స్థిరపడ్డారు. ఈ నదికి పెర్షియనులు 'హిందు' అనీ, గ్రీకులు 'ఇండస్' అనీ పిలుస్తారు. గనుక మన దేశానికి హిందూ దేశమనీ, ఇండియా అనీ పేర్లు వచ్చాయి. కాళిదాసు వ్రాసిన 'అభిజ్ఞాన శాకుంతలము' లోని కథానాయకుడు భరతుడు. ఆ భరతుడు పరిపాలించిన దేశం గనుక 'భారతదేశం' అని కూడా అంటారని కొందరు చరిత్రకారులు వ్రాశారు. ఆర్యులలో నుండిన పురు, యదు, భరత, తుర్వశ అనే నాలుగు తెగలలో ప్రధానమైన 'భరత' తెగ పేర భరతదేశం అనే పేరు వచ్చినదని మరికొందరు చరిత్రకారులు వ్రాశారు.

ఉత్తర ధృవ ప్రాంతములో జరిగిన ప్రళయం వలస ఆర్యులు ప్రకృతి శక్తికి భయపడ్డారు. ప్రకృతికి దైవత్వాన్ని ఆపాదించి పూజింప నారంభించారు. ఆ విధంగా ఆర్యులచే పూజింపబడే దేవతలు వరుణుడు, ఇంద్రుడు, సూర్యుడు, అగ్ని, ఉషస్సు (సూర్యోదయం), నక్షత్రములు. ప్రకృతి శక్తుల గురించి ఆర్యులు వేదములలో వ్రాశారు. వేదములకు సంబంధించిన మతం గనుక ఆర్యులది 'వైదికమతం' అనబడింది.

**అనార్యులు:** ఆర్యులు గాక ఆనాడు ఉత్తర హిందూ దేశంలో ఉండిన ప్రజలు అనార్యులనబడ్డారు. ఆర్యులు కానివారు అనార్యులు. అనార్యులు అనాగరికులు. మన దేశ శీతోష్ణస్థితిని బట్టి అనార్యులు నల్లని శరీర ఛాయ గలవారు.

నాగరిక దేశాలుగా చెప్పబడుతున్న ఇంగ్లాండు, అమెరికాల వంటి విదేశాలలో నేటికీ శ్వేత జాతీయులు నల్లని శరీర ఛాయ గలవారిని ఏహ్యభావంతో చూస్తున్నట్టే ఆనాడు శ్వేత జాతీయులైన ఆర్యులు అనార్యులను ఏహ్యభావంతో చూచేవారు, ఆర్యులు; అనార్యులూ ఒకే ప్రాంతములో నివశిస్తున్నప్పటికీ ఈ రెండు తెగలవారు ఐకమత్యంతో మెలగలేకపోయేవారు. శ్వేతజాతీయులైన ఆర్యులంతా ఒక జాతిగానూ, అనార్యులంతా వేరొక జాతిగానూ పరిగణింపబడేవారు. అంటే శరీర రంగును బట్టి హిందువులు రెండు జాతులుగా విభజింపబడ్డారు. గనుకనే జాతికి 'వర్ణము' అనే పేరు వచ్చింది. (వర్ణము అంటే రంగు కదా!) అనార్యులను దస్యులనీ, అయజ్వులనీ పిలిచేవారు. ఆర్యులకు దాస్యం చేసేవారు దస్యులు. యజ్ఞ యాగాదులను చేయనివారు అయజ్వులు.

ఆర్యులలో స్త్రీల జనాభా తక్కువ. కాబట్టి అనార్య స్త్రీలు నల్లని శరీర ఛాయగలవారైనప్పటికీ ఆర్యులు అనార్య స్త్రీలతోనే తమ కామతృష్ణను తీర్చుకొనేవారు. ఆర్యులకూ, అనార్యులకూ అనేక యుద్ధములు జరిగాయి. ఆర్యులు ఉత్తర ధృవ ప్రాంతమునుండి తమతో పశు సంపదను తీసుకొని వచ్చారు. గుర్రములను కూడా తెచ్చారు. అంత వరకు మన దేశంలో గుర్రములు లేవు. ఈ కొత్త జంతువును చూచి అనార్యులు భయపడేవారు. ఆర్యులు యుద్ధములలో గుర్రములను ఉపయోగించేవారు.

ఫలితంగా అనార్యులు యుద్ధములలో ఓడిపోయేవారు. అలా ఓడిన అనార్యులు ఆర్యులకు దాస్యము చేయవలసినదే. అనార్యులు బలహీనులు గనుక అనార్య స్త్రీలను ఆర్యులు ఎత్తుకొని పోయేవారు. ఆర్యులకు అనార్య స్త్రీల వలన కలిగిన సంతానం నల్లని ఛాయలో ఉండేవారు. క్రమేపి హిందువులలో శ్వేతవర్ణం మాయమై, నల్లని ఛాయ మిగిలింది.

**ద్రావిడులు:** వేదములను ఆర్యులు వ్రాశారు. వేదములలో ఉత్తర హిందూ దేశము గురించి తప్ప దక్షిణ హిందూ దేశము గురించి వ్రాయబడలేదు. గనుక ఆర్యులకు దక్షిణ హిందూ దేశపు ఉనికిని గురించి తెలియదనుకోవాలి.

ఆర్యులు ఉత్తర ధృవ ప్రాంతమునుండి ఉత్తర హిందూ దేశానికి వచ్చి స్థిరపడినట్లే ఆఫ్రికా ఖండము నుండి కొందరు తూర్పు దిశగా పయనించి, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మీదుగా దక్షిణ హిందూదేశం చేరి స్థిరపడ్డారు. వీరిని ద్రావిడులన్నారు. ఆ విధంగా ఆఫ్రికా నుండి దక్షిణ హిందూ దేశానికి వచ్చిన వారిలో కొందరు ఆస్ట్రేలియా, కొందరు ఇండొనేషియా, మరికొందరు దక్షిణ అమెరికా దేశాలకు పోయి, ఆయా దేశాలలో స్థిరపడ్డారు. మరికొంతమంది ఆఫ్రికనులు పోలెండ్, జర్మనీ, స్వీడన్, డెన్మార్క్ దేశాలకు పోయి, ఆయా దేశాలలో స్థిరపడ్డారు.

దక్షిణ హిందూ దేశానికి వచ్చి స్థిరపడిన ద్రావిడులు మన దేశపు మొట్టమొదటి నాగరికతా నిర్మాతలనబడ్డారు. వారు పత్తి, ఉన్ని బట్టలను నేసి, వాడటం ప్రారంభించిన 3000 సంవత్సరాల తరువాతనే పాశ్చాత్యులు వాటి వాడకాన్ని తెలుసుకున్నారు. దీనిని బట్టి ద్రావిడులెంత నాగరికులో అర్థమౌతుంది. ద్రావిడులు రాగి, కంచు, తగరము వంటి లోహములతో తయారు చేసిన విల్లంబులు, కత్తులు, గొడ్డళ్ళు, బరిసెలు, ఈటెలు మొదలైన ఆయుధాలనూ, వంట పాత్రలనూ ఉపయోగించేవారు, మేడలు, మిద్దెలు, నగరములు, రహదారులు, మురికి నీటి కాలువలు, సరోవరములూ నిర్మించుకొనేవారు.

పరశురామునిచే ఓడింపబడి, ఇతర దేశాలకు పారిపోయిన వారు గనుక వీరిని ద్రావిడులన్నారని మహాభారతములో చెప్పబడినది. (దు గతౌ అనే ధాతువు వలన). ద్రావిడ శబ్దానికి పూర్వ పదము 'ధమిళ్ల' - అంటే బౌద్ధ ధర్మములను అవలంబించినవారని అర్థమును డాక్టరు చిలుకూరి నారాయణరావుగారు చెప్పారు. ద్రావిడులు ఆఫ్రికా ఖండము నుండి వచ్చినట్లే ఆసియా ఖండములోని మధ్య పీఠభూమిలో నివసించేవారు కొందరు త్రివిష్టపము, నేపాల్‌ల మధ్యనున్న పర్వత ప్రాంతముగుండా మన దేశం వచ్చి, మనలో కలసిపోయారు. వీరిని 'యక్షులు' అనేవారు. ఆంధ్రప్రదేశ్‌లో 'జక్కులు'గా పిలువబడుతున్న జాతివారు ఈ యక్షుల సంతతివారైయుండవచ్చునని కొందరు చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. ఈ విధంగా అనేక పాశ్చాత్యులు మన దేశం వచ్చి, మనలో కలసిపోయారు గనుక హిందువులలో అనేక దేశాల ప్రజల రక్తం ప్రవహిస్తున్నది. అదే విధంగా అనేక భాషలు, అనేక సంస్కృతులూ ఉన్నాయి.

ఆర్యులు నీరు, నిప్పు, గాలి, తేజస్సు, ఆకాశం అనే పంచభూతములను పూజిస్తే ద్రావిడులు చెట్టు, పుట్ట, రాయి, రప్ప, కొండ, స్త్రీ, పురుషుడు వంటి భౌతిక - పదార్థాలను పూజించేవారు. ఆర్యులు తిన్నట్టే ద్రావిడులు కూడా గొడ్డు మాంసాన్ని తినేవారు. జైన, బౌద్ధ మతాలు వచ్చిన తరువాతనే వీరు శాఖాహారులయ్యారు.

'కుర్వంతో విశ్వ మార్యం' అని ఋగ్వేదం చెప్తున్నది. ప్రపంచమంతా ఆర్యమతాన్ని స్వీకరింపజేయాలని ఆర్యుల అభిలాష. ఏ మతం వారైనా తమ మతాన్ని ప్రపంచ దేశాలన్నిటిలో అవలంబింప జేయాలని కోరుకుంటారు. 'మతం' అంటే ఏమిటి? 'మతము' అనే సంస్కృత పదానకి అర్థం 'ఒక మూల పురుషుని సిద్ధాంతము' అని ప్రపంచంలో ప్రతీ మతానికీ ఒక మూలపురుషుడున్నాడు. హిందూ మతానికి తప్ప. ప్రతీ మతానికీ ఒక మూలగ్రంధం ఉంది. హిందూ మతానికి తప్ప. ప్రపంచంలో సుమారు 500 మతాలు ఉన్నాయి. వాటిలో 10 మతాలు ముఖ్యమైనవి. ఈ మతముల విషయంలో కొందరు ప్రముఖుల అభిప్రాయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

'ప్రకృతిని గూర్చిన భయమే మతస్థాపనకు దారితీసింది' అన్నారు బెర్ట్రండ్ రసెల్.

'బలహీన మనస్కుల మూఢ విశ్వాసమే మతం' అన్నారు ఎడ్మండ్ బర్క్.

'గుడ్డి నమ్మకం, అతీత శక్తులపై ఆధారపడటం, మాయావాదం మత సారాంశాలు' అన్నారు పండిత జవహర్‌లాల్ నెహ్రూ. 'స్వార్థ త్యాగమే భగవంతుని స్వరూపం. దైన్యమును, దారిద్ర్యమునూ తొలగించి, జాతిని ఉద్ధరించేదే నిజమైన మతం' అన్నారు స్వామీ వివేకాంద.

'మతం బాహ్య కర్మకాండలో లేదు. దీనజనోద్ధరణ కంటె మతం ముఖ్యమైనది కాదు' అన్నారు మహాత్మాగాంధీ.

'స్వర్గ లోకములోని స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కంటె భూలోకం లోని మానవ సేవ' మిన్న' అన్నారు అరవిందుడు.

'దేశ సేవయే దైవ సేవ' అన్నారు స్వామీ రామతీర్థ. 'ఒక అవతారముపైననో, ప్రవక్త పైననో ఆధారపడినవి మతములనబడును' అన్నారు కులపతి శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్య.

ఆర్యమతాన్ని 'హిందూ మతం' అంటున్నాం. ప్రతీ మనిషికీ 'ఆత్మ' ఉన్నదనీ, ఆ ఆత్మకు చావు లేదనీ, మనుష్యుడు

ఎంతటివారికైనా కర్మఫలం అనుభవింపక
అనుభవించే సుఖదుఃఖములకు అతడు పూర్వ జన్మలో చేసిన కర్మలే కారణమనీ, హిందూ మత సిద్ధాంతం.
తప్పదనీ, అందుకే మానవుడు అనేక జన్మలను ఎత్తవలసి వస్తుందనీ

'హిం' అంటే హింస (పాపము)

'దూ' అంటే దూరము చేసేది.

పాపమును దూరం చేసేది గనుక హిందూమతం అన్నారనీ వివరీతార్థాన్ని చెప్పారు కొందరు స్వాములవారు.

మన దేశంలో సుమారు 55 కోట్ల మంది హిందువులున్నారు.

ఏ మతమూ హింసను ప్రోత్సహించవు.
మన దేశంలో బౌద్ధమతం, జైనమతం, ఇస్లాం మతం, క్రైస్తవ మతం కూడా ఉన్నాయి. ఏ మతస్తుల వారైనా సోదరులేనన్న భావంతో, ఐక్యమత్యంగా
భగవంతుడు లేడని చెప్పవు. గనుక అన్ని మతాలనూ గౌరవించి,
మెలగి దేశాభ్యుదయానికీ, మానవాభ్యుదయానికీ కృషి చేయాలి.

మన దేశంలో నున్న మతాల గురించి క్లుప్తంగా ఈ దిగువ వ్రాస్తున్నాను.

మతం గనుక బౌద్ధమతం అన్నారు. సర్వజీవ
**బౌద్ధమతం:** క్రీ.శ. 6వ శతాబ్దములో సిద్ధార్థుడనే బుద్ధుడు స్థాపించిన మోక్షము లభిస్తుందనీ ఈ
హితము, దయ, కరుణ ఈ గుణములు గలిగిన సత్ప్రవర్తనవలననే దుఃఖ నివారణ జరుగుతుందనీ, ఈ మతంలో హీనయాన, మహాయాన
మతం బోధిస్తున్నది. పశు హింసతో కూడిన యజ్ఞ యాగాదులను ఈ మతం నిషేధిస్తున్నది. హీనయాన బౌద్ధులు. బుద్ధుని దేవునిగా
అనే రెండు శాఖలు ఉన్నాయి. బుద్ధుని దేవునిగా భావించి, ఆరాధించేవారు
భావించినప్పటికీ విగ్రహారాధన చేయనివారు మహాయాన బౌద్ధులు.

హింసలనూ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మన
ఈ మతం వర్ణ వ్యవస్థను, యజ్ఞయాగాదులనూ, వైదిక కర్మలలోని బలులనూ,
దేశంలో పుట్టిన ఈ మతం తూర్పు ఆసియా అంతటా వ్యాపించింది.

ఈనాడు ప్రపంచంలో సుమారు 28 కోట్ల బౌద్ధ మతస్తులున్నారు.

ఈ మతం మహావీరుని కంటే
**జైనమతం:** బుద్ధుని సమకాలికుడైన వర్ధమాన మహావీరుడు ఈ మతాన్ని స్థాపించాడు. 'జినులు' అంటే
ముందే ఉన్నదని కొందరుచరిత్రకారులు అభిప్రాయపడ్డారు. జైనమత ప్రవక్తలను 'జినులు' అంటారు. వర్ణ వ్యవస్థనూ, యజ్ఞ
జయించినవారని అర్థము. అహింస ఈ మత ప్రధాన లక్షణం. బౌద్ధ మతము వలెనే ఈ మతము కూడా
యాగాదులనూ వ్యతిరేకిస్తుంది.

భగవంతుడు
**క్రైస్తవ మతం:** యూదు జాతీయుడైన జీసస్ క్రైస్ట్ స్థాపించిన మతం గనుక క్రైస్తవ మతం అనబడుతున్నది. బైబిల్ భగవంతుని వాణియని క్రైస్తవుల
సర్వాంతర్యామి. మానవులంతా దేవుని బిడ్డలే. గనుక మానవులంతా సోదర, సోదరీమణులే.
విశ్వాసము.

మనదేశంలో 4వ శతాబ్దంలో సిరియా
ఈ మతం 1వ, శతాబ్దములోనే రోమన్ సామ్రాజ్యమునందంతటనూ వ్యాపించింది. క్రీ॥శ॥ 1769లో మన దేశంలో ఆంగ్లేయులు పరిపాలన ప్రారంభించిన తరువాత
నుండి కేరళ రాష్ట్రానికి వ్యాపించింది. ఈనాడు ప్రపంచంలో సుమారు 115 కోట్ల క్రైస్తవులున్నారు.
మనదేశమందంతటా ఈ మతం వ్యాపించింది.

అరేబియాలో మహమ్మద్ అను ప్రవక్తచే స్థాపింపబడిన
**ఇస్లాం మతం:** బౌద్ధమతం స్థాపింపబడిన 6వ శతాబ్దములోనే అల్లా కంటె వేరొక దైవము లేడని వీరి విశ్వాసము.
మతమిది. 'ఇస్లాం' అంటే సర్వస్వాన్నీ భగవదర్పితం చేయడం అని అర్థము. ఈనాడు ప్రపంచములో సుమారు 80 కోట్ల మంది ఇస్లాం
మహమ్మద్ ద్వారా భగవంతుని వాణి 'ఖురాన్' యని వీరి నమ్మకము.
మతస్తులున్నారు.

ప్రపంచములో క్రైస్తవ మతస్తులే అధిక సంఖ్యాకులు.

# కులవ్యవస్థ

ఆర్యులలో మొదట శరీర ఛాయను బట్టి రెండు తెగలు ఏర్పడ్డాయని ఇంతకు ముందే వ్రాశారు. ఈ వర్గాలనే వర్ణాలు అన్నారు. మరికొంత కాలానికి వీరిలో పని విభజన జరిగింది. త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు పని విభజన చేసుకున్నట్లు.

విద్యావంతులు, మేధావులు, నీతికోవిదులూ బ్రాహ్మణ సంఘముగానూ, ధర్మ శాస్త్రమునందు పరిజ్ఞానము గలిగి, కండ బలము, గుండె బలములు గలిగినవారు క్షత్రియులుగానూ, వ్యవహారిక జ్ఞానము గలిగి, వర్తక వ్యాపారములనూ, వ్యవసాయమునూ, గో సంరక్షణనూ చేయగలవారు వైశ్య సంఘముగనూ మూడు సంఘములేర్పడ్డాయి. ఈ మూడు సంఘములకు సేవలు చేసేటందుకు అనార్యులను శూద్ర సంఘముగా ఏర్పరిచారు.

ఆర్యులలో ఏర్పడిన మూడు సంఘములలోని సభ్యులు ఎవరికి ఏ వృత్తి యందు ఆసక్తి ఉంటే వారు ఆ వృత్తి సంఘమునకు మారే అవకాశం ఉండేది. అదే విధంగా ఒక సంఘములోని సభ్యుడు వేరొక సంఘములోని కన్యను వివాహం చేసుకోవచ్చును. మరికొంత కాలానికి శూద్రులలో కూడా పనివిభజన జరిగింది. ఆయుధాలనూ, వంట పాత్రలనూ తయారు చేసేవారు ఒక సంఘము, వెదురు చాపలు, బట్టలూ అల్లేవారు ఒక సంఘము, బట్టలను నేసేవారు ఒక సంఘము, పట్టుబట్టలు నేసేవారు ఒక సంఘము, బట్టలను ఉతికేవారు ఒక సంఘము, పాదరక్షలను తయారు చేసేవారు ఒక సంఘము, క్షురకర్మలను చేసేవారు ఒక సంఘము, మట్టితో కుండలను తయారు చేసేవారు ఒక సంఘము, వడ్రంగి పని చేసేవారు, కమ్మరపు పని చేసేవారు ఒక సంఘంగానూ - ఈ విధంగా ఆనాటికి ఎవరు ఏ వృత్తిని చేసే వారో వారు ఆ వృత్తి సంఘములో ఉండవలసినదే. ఈ సంఘాలనే జాతులన్నారు. ఈ జాతులు విచ్ఛిన్నం కాకుండా శాశ్వతంగా ఉండేటందుకు పునాదులు వేయబడ్డాయి. మొదటిలా కాకుండా ఒక సంఘములోని సభ్యుడు ఇంకొక సంఘానికి మారడం, వేరొక సంఘములోని కన్యను వివాహం చేసుకోవడం నిషేధింపబడ్డాయి. సంఘములన్నీ కులాలుగా మారాయి. ఈ కులాలన్నిటిపైనా బ్రాహ్మణులు ఆధిక్యతను ఉంచుకున్నారు. విద్యావంతులు, మేధావులు కదా! అన్ని జాతుల పైనా ఆధిక్యతను కలిగి ఉండడానికి గాను బ్రాహ్మణుడు దైవ సమానుడని స్మృతులలో వ్రాశారు. మనుస్మృతిలోని ఈ క్రింది శ్లోకం వంటివి.

శ్లో॥ దైవాధీనం జగత్సర్వం
మంత్రాధీనం దైవతం
తస్మంత్రం బ్రాహ్మణాధీనం
బ్రాహ్మణో మమదేవతా.

అంటే సమస్త జగత్తు దైవాధీనమై ఉన్నది. ఆ దైవము మంత్రాధీనమై ఉన్నాడు. ఆ మంత్రము బ్రాహ్మణాధీనమై ఉన్నది. అందువలన మంత్రము ద్వారా దైవము, దైవము ద్వారా సమస్త జగత్తు కూడా బ్రాహ్మణాధీనమై యున్నది. గనుక బ్రాహ్మణుడు దైవ సమానుడని అర్థము.

ఈ దైవ సమానులైన బ్రాహ్మణుల విధులేమిటో ఈ క్రింది శ్లోకములో వివరింపబడింది.

శ్లో॥ అధ్యాపన మధ్యయనం
యజనం యాజనం తథా
దానం ప్రతిగ్రహశ్చైవ
బ్రాహ్మణానం అకల్పయత్.

అంటే-చదవడం, చదివించడం, యజ్ఞములను చేయడం, చేయించడం, దానములను ఈయడం, పుచ్చుకోవడం ఇవి బ్రాహ్మణుల ధర్మములు.

క్షత్రియ ధర్మములేమిటో ఈ క్రింది శ్లోకములో వివరింపబడింది.

శ్లో॥ ప్రజానాం రక్షణం దానం
ఇజ్యాధ్యయన మేవచ-
విషయ ష్వనాసక్తిశ్చ
క్షత్రియస్య సమాసతః

అంటే- ప్రజలను రక్షించడం, దాన ధర్మములను చేయడం, అగ్నిహోత్రాది యజ్ఞములను చేయడం, వేదములను చదవడం, ఇంద్రియ కాంక్షలకు లోనుగాకుండా ఉండటం ఇవి క్షత్రియ ధర్మములు.

వైశ్యుల ధర్మములేమిటో ఈ క్రింది శ్లోకములో వివరింపబడింది.

శ్లో॥ పశూనాం రక్షణం దానం
ప్రభుః కర్మ సమాదిశత్
ఏతాపామేవ వర్ణానాం
శుశ్రూపాస్య నసూయయా.

అంటే- బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య జాతులపట్ల అసూయా ద్వేషాలు లేకుండా వారికి సేవలు చేయడం శూద్రుల ధర్మము.

శూద్రుడు ధనవంతుడైతే అగ్రవర్ణములవారికి సేవలు చేయడు, గనుక అవకాశములున్నప్పటికీ, చేతనైనప్పటికీ శూద్రుడు ధనార్జన చేయరాదనిన్నీ, ఒకప్పుడు ధనార్జన చేస్తే ఆ ధనం బ్రాహ్మణునికే చెందాలనీ ఈ క్రింది శ్లోకములో చెప్పబడింది.

శ్లో॥ శక్తే నాపిహి శూద్రేణ
నకార్యో ధన సంచయః
శూద్రోహి ధనమాసాధ్యా
బ్రాహ్మణేనేన బాధతేః

బ్రాహ్మణునికి దానము చేసినవాడు ముసలితనమూ, చావూ, లేకుండా దీర్ఘాయువు కలిగి, అమరుడైపోతాడని ఋగ్వేదములో చెప్పబడింది. బ్రాహ్మణ సేవ చేయని శూద్రుడు అల్పాయుష్కుడౌతాడని పరాశర స్మృతిలో చెప్పబడింది.

శూద్రుడు విద్యావంతుడైతే అగ్రవర్ణముల వారికి సేవలు చేయ నిరాకరించవచ్చు. 'విద్యాహీన పశుః' అన్నారు కదా! శూద్రులు పశువులలాగా తెలివిలేనివారుగా ఉంటే గదా తెలివిగలవారు వారిని బానిసలుగా ఉపయోగించుకోగలరు. శూద్రుడు ఎన్ని శాస్త్రములు చదివినా, పండితుడైనా కుక్కముట్టుకున్న నెయ్యి లాగా వాడి చదువు ఎందుకూ పనికిరాదని ఈ క్రింది శ్లోకములో చెప్పబడింది.

శ్లో॥ పండితస్యాపి శూద్రస్య
శాస్త్రజ్ఞాన రతస్యచ
వచనం తస్య నగ్రాహ్యమ్
శునోచ్ఛిష్టం హవిర్యథా.

శూద్రుడు వేదములను వింటే వాని చెవులలో సీసము కాచి, పోయాలనీ, వేదములను చదివితే నాలుకను కోయాలనీ, వేదములను ముట్టుకుంటే వాని చేతులను ఖండించాలనీ, స్మృతులలో చెప్పబడింది. 'విజ్ఞానేశ్వరీయము' లో కూడా ఇదే విధముగా చెప్పబడింది.

ఋగ్వేదములో 10,552 మంత్రాలు ఉన్నాయి. వాటిలో 6000 మంత్రాలు ఇంద్రుడు, అగ్నిదేవుని గురించే స్తోత్రాలూ, ప్రార్థనలూ, సోమరసం (సారాయి) గురించి సుమారు 1200 మంత్రాలు ఉన్నాయి. మిగిలిన 3352 మంత్రాలు కూడా సోమరసం, వాయువు, వరుణుడు, సూర్యుడు, అశ్వనీకుమారులు, ఆవులు, గుర్రాలు, నీరు, కుండలూ వీటి వర్ణనలే.

అథర్వణవేదంలో దయ్యాలు, జబ్బులు, శాంతులు, తిట్లు, దీవెనలు, చేతబడులు మొదలైన మంత్రాలు ఉన్నాయి.

వేదములలో బూతి శ్లోకములు లెఖ్ఖకు మించినవి.

వేదముల యొక్క అంతిమ భాగంలో ఉపనిషత్తులు బ్రహ్మతత్వమునూ, ఆత్మ జ్ఞానమునూ ప్రభోదిస్తాయి గనుక మనోబలాన్ని చేకూర్చుకొనేటందుకుగాను వాటిని చదవాలని శ్రీ శంకరాచార్యులు, శ్రీ వివేకానందుడూ చెప్పారు. ఈ ఉపనిషత్తుల సంఖ్య 108. వాటిలో ప్రధానమైనవి పది. అవి (1) ఈశావాస్యోపనిషత్తు (2) కేనోపనిషత్తు (3) కఠోపనిషత్తు (4) ప్రశ్నోపనిషత్తు (5) ముండకోపనిషత్తు (6) మాండూక్యోపనిషత్తు (7) తైత్తిరీయోపనిషత్తు (8) ఐతరేయోపనిషత్తు (9) ఛాందోగ్యోపనిషత్తు మరియు (10) బృహదారణ్యకోపనిషత్తు (శ్రీశ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వాముల వారిచే అనువదింపబడి శ్రీ శుక బ్రహ్మాశ్రమము, శ్రీకాళహస్తి (చిత్తూరు జిల్లా) వారిచే ప్రచురింపబడిన 'ఉపనిషద్రత్నాకరము'లో 108 ఉపనిషత్తులలోని ముఖ్యమైన శ్లోకములను, వాటి అర్థములనూ యిచ్చియున్నారు.(

భగవద్గీతలోని 2వ, అధ్యాయంలో 45వ శ్లోకములో వేదముల గురించి శ్రీకృష్ణుడు అర్జునుడికి ఏమని చెప్పాడు? 'ఓ అర్జునా! వేదములు సాత్విక, రాజస, తామస గుణాల గురించి మాత్రం చెప్తాయి. గనుక నీవు వాటికి దూరంగా ఉండి ఆత్మ పరాయణుడవుకమ్ము' అని చెప్పాడు.

వేదముల గురించి వేమన యోగి ఈ క్రింది పద్యం చెప్పాడు.

ఆ॥ వేద విద్యలెల్ల వేశ్యలవంటివి,
భ్రమల పెట్టి తేటపడగ నియవు
గుప్త విద్యయొకటి కులకాంత వంటిది
విశ్వదాభిరామ వినురవేమ.

ఆ॥ వేనవేలు చేరి వెర్రికుక్కలవలె
అర్థహీన వేద మఱయ చుందు
కంఠ శోషకంటె గలిగెడి ఫలమేది?
విశ్వదాభిరామ వినురవేమ.

యోగి వేమన ఈ విధంగా వ్రాస్తే-

బుద్ధ భగవానుడు, ఆచార్య చార్వాకుడు, కబీరుదాస్‌లు ఈ క్రింది విధంగా వ్రాశారు.

'వేదాలు ఎంతో హాశ్యాస్పదమైనవి, వ్యర్థమైనవి, పనికిమాలినవి. అటువంటి వేదములలో బ్రాహ్మణులకు గల జ్ఞానం వినాశకరమైనది. నీరు లేని ఎడారి వంటిది. దారీ తెన్నూ లేని అడవి వంటిది. కనుక నీతిగల, తెలివిగల మనిషి ఎవ్వడూ వేదం దగ్గరకు పోడు' అన్నాడు బుద్ధ భగవానుడు.

'వేదాలనూ మూడు రకాల మనుషులు - మోసగాళ్ళు, హాస్యగాళ్ళు, దొంగలూ రచించారు. వేదాలను బుద్ధిమంతులు, నీతిమంతులు రచించలేదు. ఎందుకంటే వాటిలో అశ్లీలమైన, అర్థంలేని, హింసాయుతమైన మంత్రాలుకోకొల్లలుగా ఉన్నాయి' అన్నారు ఆచార్య చార్వాకుడు.

'పరమాత్మ వేదాలకు అందడు. కాని బ్రాహ్మణ పండితులు వేదాలతో పెనవేసుకొని పడి చస్తారు. నిజానికి వేదాలు అసత్యానికి చక్కని అంగరఖాలు (చొక్కాలు), వేదములను చదవటం వలన గాని, వినటం వలన గాని నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక తత్వ విచారణ ఏమీ లభించవు' అన్నాడు కబీరుదాసు.

వేదములలో వర్ణాశ్రమ ధర్మాలు, ఆచారాల పట్టింపులు కనుపించవు. విగ్రహారాధన, కుల మతముల ప్రసక్తి లేదు మోక్షము, పునర్జన్మ, స్వర్గ, నరకముల గూర్చి లేనేలేదు. కర్మ, భక్తి, యోగము, జ్ఞానయోగం, ఆత్మ, పరమాత్మ, జన్మరాహిత్యం వంటి ఆధ్యాత్మిక విషయాలకు ఉపనిషత్తులే ఆధారం.

శూద్రుడు ఎన్ని శాస్త్రములు చదివినా, ఎంత పండితుడైనా వాని పాండిత్యం ఎందుకూ పనికిరాదని చెప్పబడినా మహాభారతములో ఆదికవి నన్నయభట్టు "బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులు ఏక వేదయోగ్యులైన అకామఫల సంయోగంబుల పుణ్య లోకంబులు పడయుదురు" అని వ్రాశాడు.

"శూద్రులు, స్త్రీలు, వైశ్యుల వంటి పాపాత్ములు కూడా నన్ను నమ్మితే వాళ్లకు కూడా మోక్షాన్ని ప్రసాదిస్తాను" అని శ్రీకృష్ణుడు భగవద్గీతలోని ఈ క్రింది శ్లోకములో చెప్పాడు.

శ్లో॥ మాంహి పార్థ వ్యపాశ్రిత్య
యేపిస్యుః పాపయోనయః
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తే
పియన్తి పరాంగమిమ్.

ఐతే భగవంతుని దృష్టిలో కూడా తనచే సృష్టింపబడ్డ శూద్రులు, స్త్రీలు, వైశ్యూలూ పాపులన్నమాటే గదా!

బ్రాహ్మణ, క్షత్రియులలోని స్త్రీలు కూడా పాపాత్ములే! అగ్రవరణములలో నొకటైన వైశ్యులు పాపాత్ములెందుకయారు?

నాలుగు వర్ణములనూ తానే సృష్టించానని శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీతలోని ఈ క్రింది శ్లోకములో చెప్పాడు.

శ్లో॥ చాతుర్వర్ణం మయాసృష్టం
గుణకర్మ విభాగశః
తస్యకర్తా రమపిమాం
విర్ధ్య - కర్తా రమవ్యయం.

ఏ పాశ్చాత్య దేశంలోనూ సృష్టించని ఈ చాతుర్వర్ణములను తాను జన్మించిన ఈ పుణ్యభూమిపై సృష్టించడంలో

గుణ కర్మలను నిబిడీకృతమైయున్న రహస్యమేమిటో! చాతుర్వర్ణములను తానే సృష్టించానని చెప్పి తాను కర్తను కానంటాడేమిటి? గుణ కర్మలను బట్టి వర్ణములను నిర్ణయించానంటాడు గదా ఒకే వర్ణములోని ప్రజల గుణగణములు ఒకేలా లేవెందుకని? నాబోటి సామాన్యునికి అర్థం కాదు.

ఈ మహాభారతములోని భీష్మ పర్వములో ఆనాటికి 156 జాతులు ఉండేవని భగవద్గీత మహాభారతములోని భాగమే కదా. ఈ మహాభారతములోని భీష్మ పర్వములో ఆనాటికి 156 జాతులు ఉండేవని వ్రాశాడు వ్యాసమహర్షి. వీరుగాక యవనాదులు ఇరవై జాతులవారుండేవారనీ, దక్షిణ హిందూదేశంలో 52 జాతులు ఉండేవనీ వ్రాశాడు. ఆ విధంగా ఆనాటికి హిందూ దేశంలో 228 జాతులు ఉండేవని స్పష్టమౌతున్నది. శ్రీకృష్ణ పరమాత్ముడు సృష్టించినవి నాలుగే జాతులైనా అన్ని జాతులెలా అయ్యాయి?

సుమారు 2300 సంవత్సరాల క్రితం గ్రీకు రాయబారి మెగాస్తనీసు మన దేశం వచ్చేటప్పటికి మనదేశంలో 120 జాతులు ఉండినట్టు వ్రాశాడు. మహాభారత యుద్ధం జరిగిన నాటికి ఉండిన జాతుల కంటె 108 జాతులు తగ్గాయా? మెగాస్తనీసు అంచనా తప్పు అయి వుండాలి. ఈనాడు మన దేశంలో 16 వేల జాతులు ఉన్నట్టు అంచనా.

భగవద్గీతలోనే గుణకర్మలనుబట్టి బ్రాహ్మణుడుగా ఎవరూ పుట్టడం లేదనీ, పుట్టేటప్పుడు ప్రతి ఒక్కడూ శూద్రుడేననీ ఈ క్రింది శ్లోకములో చెప్పబడింది.

శ్లో॥ జన్మనే జాయతే శూద్రాం
కర్మణే జాయతే ద్విజః
వేద పాఠంతు విప్రాణాం
బ్రహ్మ జ్ఞానంతు బ్రాహ్మణః

అంటే- పుట్టుకతో ప్రతి ఒక్కడూ శూద్రుడే. కర్మ ద్వారా ద్విజుడు (బ్రాహ్మణుడు)గా మారుతాడు. వేదము చదివిన వాడు విప్రుడు. బ్రహ్మజ్ఞానము గలవాడే బ్రాహ్మణుడు. శూద్రుడు వేదం ఎలా చదవగలడు? చదవనిదే విప్రుడెలాగు అవుతాడు? వేదములు చదవనిదే బ్రహ్మజ్ఞానము రాదట! 'ద్విజుడు' అంటే రెండుసార్లు పుట్టినవాడని అర్థము. శూద్రుడుగా పుడతాడుకదా - అది మొదటి పుట్టుక. ఉపనయనం అయినప్పుడు రెండవ పుట్టుగ. అప్పుడు ద్విజుడు అవుతాడు. ఐతే బ్రాహ్మణ స్త్రీల సంగతేమిటి? వాళ్లకూ ఉపనయనం ఉంది. శిష్ట బ్రాహ్మణ స్త్రీలకు కూడా ఉపనయనం చేయాలని పరాశరమునీంద్రుడు ఈ క్రింది శ్లోకములో వ్రాశాడు.

శ్లో॥ ద్వివిధాః స్త్రియః బ్రహ్మ వాదిస్సద్యో వధ్వశ్చేతి సద్యోవధూనా
ముపస్థితే వివాహే యధాకథంచిత్ ఉపనయనం కృత్వాశిష్ఠాః కుర్వన్తి

స్మృతి ముక్తా ఫలంలో కూడా స్త్రీల ఉపనయనం గూర్చి చెప్పబడింది. ఐతే బ్రాహ్మణులందరిలోనూ ఈ ఆచారం ఉన్నట్టు కనుపించదు. అందుకేనేమో శూద్రురాలిగా పుట్టిన స్త్రీ ఉపనయనం కాని కారణంగా జీవితాంతం శూద్రురాలిగానే ఉంటుందనీ, అటువంటి శూద్ర స్త్రీకి బ్రాహ్మణుని వలన కలిగినవాడు బ్రాహ్మణుడెలా అవుతాడని యోగి వేమన ఈ క్రింది పద్యములో అంటాడు.

ఆ॥ ఉదయమందు శూద్రుడుత్తమోత్తముడెట్లు
సతికి సూద్రతనము సత్యమెగద?
తల్లి శూద్రయయ్యె తానెట్లుబాపడు
విశ్వదాభిరామ వినురవేమ.

శూద్రుడు ఆవు పాలనూ, పెరుగునూ, నేయినీ ఉపయోగించకూడదు. వాటిని అగ్రవర్ణముల వారే వాడాలి. శూద్రుడు బ్రాహ్మణుని దగ్గర అపానవాయువును విడువకూడదు. అలా విడిస్తే వానిగుదములను కోసి వేయాలి.

చాతుర్వర్ణములలో వివాహముల గురించి ఈ క్రింది శ్లోకములలో చెప్పబడింది. బ్రాహ్మణుడు నాలుగు వర్ణముల స్త్రీలనూ, క్షత్రియులు మూడు వర్ణముల స్త్రీలను, వైశ్యుడు రెండు వర్ణముల స్త్రీలను, శూద్రుడు తన వర్ణమునకు చెందిన స్త్రీని మాత్రమే ఒకతెను వివాహం చేసుకోవచ్చును.

శ్లో॥ అధ బ్రాహ్మణస్య వర్ణానుక్రమేణ చతుస్రోభార్యా భవన్తి
త్రిస్రః క్షత్రియస్య ద్వేవైశ్యస్య ఏకా సూద్రస్య తాసాం సవర్ణా
వేదనే పాణిగ్రాహ్యా అసవణాన్ వేదనేశరః క్షత్రియతనయా
ప్రతోదో వైశ్యకన్యయా వసన దశాస్త్రః శూద్ర కన్యయా

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు మొదట తమ స్వజాతి స్త్రీని వివాహం చేసుకున్న తరువాతనే పరజాతి స్త్రీలను వివాహం చేసుకోవాలి.

అధర్వణ వేదములో బ్రహ్మ జాయ (బ్రాహ్మణుని భార్య). శీర్షికలో ఈ క్రింది విధంగా చెప్పబడింది.

"ఒక స్త్రీకి బ్రాహ్మణేతరులైన పదిమంది భర్తలు ఉండవచ్చుగాక. ఆమె చేతిని ఒక బ్రాహ్మణుడు పరిగ్రహిస్తే నాటి నుండి ఆమె ఆ బ్రాహ్మణునికే భార్య."

బ్రాహ్మణుడు నాలుగు వర్ణముల స్త్రీలను వివాహం చేసుకోవచ్చును గదా! వివాహిత స్త్రీలను కూడా బ్రాహ్మణులు వివాహం చేసుకోవచ్చునని దీని వలన అర్థమౌతున్నది.

ఐతే ఒక స్త్రీకి పదిమంది భర్తలు ఉండడమేమిటని సందేహం కలగడం సహజం. ఇంగ్లాండుకు చెందిన 'పెరసాయాగన్' అనునామెకు అక్షరాలా అరవై ఒక్క మంది భర్తలట, అమెరికాకు చెందిన 'బెవెర్లియన్' అనునామెకు పదహారు మంది భర్తలు, ద్రౌపదికి ఐదుగురు భర్తలు, జటిలుడనే ముని కుమార్తెకు ఏడుగురు భర్తలు. దాక్షాయణి అనే మునికన్య ప్రచేతసులనే పదిమందికి భార్య అయింది కదా! ఆనాడు బహుభర్తృత్వ వివాహాలు (Polyogamy) అమలులో ఉండేది. ఈనాటికీ లడక్ ప్రాంతములోని కొన్ని కుటుంబాలలో ఎంతమంది సోదరులు ఉన్నా వారిలో పెద్దవాడి భార్య ఆ సోదరులందరికీ భార్యయే, తోడా, కోటా అనే ఆదిమ జాతులలో ఈనాటికీ ఈ ఆచారం ఉన్నది.

కుల ధర్మాలను విడిచి ప్రవర్తించేవారికి నరక ప్రాప్తి కలుగుతుందని ఈ క్రింది శ్లోకములో శ్రీకృష్ణ పరమాత్ముడు చెప్పినట్టు భగవద్గీతలో వ్రాయబడి ఉన్నది.

శ్లో॥ ఉత్పన్న కుల ధర్మాణాం
మనుష్యాణాం జనార్ధన
నరకే నియతం హ్యపో
భవతీత్యను శుశ్రుమ.

కుల ధర్మాలను పాటించని బ్రాహ్మణులకు నరకప్రాప్తి కలగకుండా ఉండేటందుకు కొన్ని ప్రాయశ్చిత్తములు సూచింపబడ్డాయి. గాని ఇతర వర్ణముల వారికి అటువంటి ప్రాయశ్చిత్తములు సూచింపబడలేదు. గనుక వాళ్లు నరకమును అనుభవించవలసినదే.

బ్రహ్మణుడంత దుర్మార్గుడైనా పూజనీయుడేననీ, శూద్రుడెంత సన్మార్గుడైనా పూజనీయుడు కాడనీ పరాశర మునీంద్రుడు ఈ క్రింది శ్లోకములో చెప్పాడు.

శ్లో॥ దుశ్శీలోపి ద్విజః పూజ్యోన శుద్రో విజతేంద్రియః
కః పరత్యజ్యగాం దుష్టాం దుహ్యాత్ క్షీరవతీం ఖరీమ్.

'ఆవు ఎంత పొగురుబోతుదైనా దాని పాలు శ్రేష్టమైనదే. గాని గాడిద ఎంత సత్ప్రవర్తనగలదైననూ దాని పాలు శ్రేష్టమైనది కాదు అంటాడు పరాశర మునీంద్రుడు. బ్రాహ్మణుని ఆవుతోనూ, శూద్రుని గాడిదతోనూ పోల్చాడు. ఐతే మహాభారతములోని అరణ్య పర్వములోని ఈ క్రింది శ్లోకములో "శూద్రయోనియందు జన్మించినవాడు సద్గుణములను అలవరచుకున్నందున బ్రాహ్మణునిగానో, క్షత్రియునిగానో, వైశ్యునిగానో మారవచ్చును' అని వ్రాశాడు వ్యాసమహర్షి. (తానూ అలాగు మారినవాడే!)

శ్లో॥ శూద్ర యౌనో హి జాతస్య సద్గుణాను పతిష్టతం
వైశ్యత్వం లభతే బ్రహ్మన్ క్షత్రియత్వంత ద్రైవచ.

మహా భారతములోని అనుశాసన పర్వములోని ఈ క్రింది పద్యములో భీష్ముడు ధర్మరాజుకి చెప్పాడు 'క్షత్రియునకు పుట్టిన విశ్వామిత్రుడు బ్రాహ్మణుడయ్యాడు' అని.

కం॥ నరనాథుడై యుండియుఁ
జరుతరగుణ సంక్రమమున సద్బ్రాహ్మణ తా
స్ఫురణంబ బడసెఁ దపమును
గర మధికంబతని యందు గలిగెం గుమారా.

అంటే- 'మంచి రాజనీతి దురంధరుడునూ, పరిపాలనా దక్షుడును క్షత్రియునిగా జీవితాన్ని ప్రారంభించినవాడునూ ఐనట్టి విశ్వామిత్రుడు జ్ఞానమును పొందినవాడై, తపోశక్తి నార్జించి, బ్రాహ్మణుడయ్యాడు' అని అర్థము.

విశ్వామిత్రుడు క్షత్రియునిగా పుట్టినప్పటికీ జ్ఞానార్జునచే బ్రాహ్మణుడైనప్పుడు శూద్రుడు ఆ విధంగా బ్రాహ్మణు ఎందుకు కాకూడదూ?

కణ్వుడు క్షత్రియుడు, అతని కుమారుడు మేధాతిథి. ఈ మేధాతిథి కుమారుని పేరు కూడా కణ్వుడే. ఈ కణ్వుడు బ్రాహ్మణుడట.

శ్లో॥ పుత్రం ప్రతిరథస్యాసీత్ కణ్వం స్సుముభవన్న పం
మేధాతిథిస్సు తస్తస్యయస్మాత్ కణ్వభవేద్విజః

నందరాజులు శూద్రులు. వారి తరువాత రాజ్యాధికారాన్ని చేపట్టిన చాళుక్యులు కూడా శూద్రులే. ఐతే వారు 'హిరణ్య గర్భనిది' అనబడే ప్రక్రియ ద్వారా క్షత్రియులయ్యారు. ఏమిటీ 'హిరణ్యగర్భనిది'? శూద్రుడైనా ధనవంతుడైతే అగ్రవర్ణం వాడిగా మారడానికి ఇదొక సూక్ష్మమైన చిట్కా, ధనవంతుడైన శూద్రుడు తాను కూర్చోవడానికి సరిపడేటంతా పెద్ద బంగారు పాత్ర నొకదానికి చేయించి, దానిలో కూర్చుంటే పురోహితునకు వచ్చిన శ్లోకములు, ఈ ధనవంతునికి అర్థంకాని శ్లోకములు వల్లె వేస్తాడు. ఆ దెబ్బతో ఆ శూద్రుడు బ్రాహ్మణుడై ఆ బంగారు పాత్ర నుండి బయటకి వస్తాడు. ఆ బంగారు పాత్ర పురోహితునికి దక్కుతుంది. శూద్రుడు బ్రాహ్మణుడు కావడానికి పురోహితుని ధనవంతునిగా చేయవలసి ఉంటుంది. అంతే, బ్రాహ్మణులే కాదు క్షత్రియులుగానో, వైశ్యులుగానో మారవచ్చు - ధనం మూలం.

మన రామాయణ మహాభాతర గాథలలోనూ ఇతర ఇతిహాసములలోనూ చెప్పబడిన కొందరు పురాణ పురుషుల పుట్టుకల గురించి వింటే 'కులం' అంటే ఏమిటో అర్థం కాదు.

మహాభారత గాథను వ్రాసిన వ్యాసమహర్షి జన్మ వృత్తాంతాన్ని చూద్దాం. శక్తి అనే వానికీ ఒక పంచమ స్త్రీకి పుట్టాడు. పరాశర మునీంద్రుడు. అటువంటి పరాశర మునీంద్రుని జాతి ఏమిటి? అటువంటి పరాశర మునీంద్రునికీ ఒక బెస్తకన్య అయిన మత్స్యగంధికీ పుట్టాడు వ్యాసుడు. అటువంటి వ్యాసుడు బ్రాహ్మణుడట!

చనిపోయిన కాశీరాజు భార్యలైన అంబిక, అంబాలికలకు వ్యాసుని అక్రమ సంబంధం వలన కలిగిన సంతానం ధృతరాష్ట్ర, పాండురాజులు, వీరు క్షత్రియులట!

అంబిక, అంబాలికల దాసిగానుండిన దానికి వ్యాసుని వలన కలిగిన సంతానం విదురుడు. ఈ విదురుని జాతి ఏమిటి?

వ్యాసుడు ఘృతాది అనే వేశ్యను చూడగనే వాని ఇంద్రియం స్కలించి, నిప్పు తయారు చేసేటందుకు ఉపయోగపడే ఆరణి (కుంపటి)లో పడింది. ఆ ఆరణిలో శుకుడు జన్మించాడు. శకుని కులమేమిటి. (ఆడదాని అవసరం లేకుండానే పురుష ఇంద్రియముతో మాత్రమే మానవుడు జన్మించడం ప్రకృతి నైజానికి విరుద్ధం అది వేరే విషయం)

సూర్యుడు, వరుణుడూ ఆకాశంలో పయనిస్తుండగా ఊర్వశి వారి కంటపడింది. వారిరువురికీ ఇంద్రియ స్కలనమై, క్రింద పడింది. ఊర్వశి ఆ ఇంద్రియాలను ఒక కుండలో భద్ర పరచింది. ఆ కుండలో నుండి అగస్త్య, వశిష్టులు పుట్టుకొచ్చారు. ఈ ఇరువురి కులాలేమిటి?

భరతుని తండ్రి దుష్యంతుడు, తల్లి శకుంతల. ఈ శకుంతల తల్లిదండ్రులు దేవవేశ్య అయిన మేనక, క్షత్రియుడైన విశ్వామిత్రుడు. అటువంటి భరతుని కులమేమిటి?

గౌతమ మునీంద్రుని కుమార్తె అంజనాదేవి. ఈమె 'కేసరి' అనే నామధేయం గల కోతిని వివాహం చేసుకుంది. ఈమెకు వాయుదేవుని వలన ఆంజనేయుడు జన్మించాడు. ఈ ఆంజనేయుని కులం ఏమిటి?

కుంతీదేవికి వాయుదేవుని వలన భీముడు, యముని వలన ధర్మరాజు, ఇంద్రుని వలన అర్జునుడు, సూర్యుని వలన కర్ణుడూ జన్మించారు. వీళ్ల కులములేమిటి?

ఆకాశంలో పయనిస్తున్న హనుమంతుని శరీరం నుండి ఒక చెమట బిందువు (ఇంద్రియం కాదు), సముద్రంలో పడితే ఆ చెమట బిందువును మింగిన చేపకు పుట్టాడు మత్స్య వల్లభుడు. వాని జాతి ఏమిటి?

అదేవిధంగా బ్రహ్మదేవుని స్వేత బిందువు వలన జన్మించిన భృగువు, అంగీరస మహర్షులు ఏ జాతివారు?

దేవతలకు గురువైన బృహస్పతి భార్య తార. ఈమె వైశ్యుడైన చంద్రుడిని ప్రేమించింది. చంద్రుని వలన ఆమెకు పుట్టిన బుధుడు శూద్రుడెలా అయ్యాడు?

విశ్వకర్మ కుమార్తె సంజ్ఞ. ఈమె క్షత్రియుడైన సూర్యుడ్ని వివాహమాడింది.

గౌతమ మునీంద్రుని భార్య అహల్య. ఈమె ఇంద్రుని వలన వాలినీ, శతానందునీ కన్నది. వారిరువురూ ఏ జాతివారు? ఈమె సూర్యుని వలన సుగ్రీవుని కన్నది. ఈ సుగ్రీవుని జాతి ఏమిటి?

గౌతమ మునీంద్రుడు, రుష్యశృంగుడు, గార్గేయుడు, జంబూక మహర్షి, మాండూక మహర్షి, శౌనక మహర్షి - వీళ్ల తండ్రులకు స్త్రీలు దొరకలేదేమో! జంతువులతో కామవాంఛను తీర్చుకున్నట్టున్నారు. గౌతమ మునీంద్రుడు గోవునకూ, రుష్యశృంగుడు లేడికీ, గార్గేయుడు గాడిదకూ, జంబూక మహర్షి నక్కకూ, మాండవ మహర్షి కప్పకూ, శౌనక మహర్షి కుక్కకూ పుట్టారట! వీళ్లందరి జాతులేమిటి?

సూర్యుడు కస్యప మునీంద్రుని కంటి నుండీ, చంద్రుడు సముద్రములో నుండి, సీతాదేవి భూమి నుండీ, పార్వతీ దేవి, మైనాకుడూ పర్వతరాజుకి, లక్ష్మీదేవీ, జ్యేష్టాదేవీ, ధన్వంతరీ చంద్రునిలాగా సముద్రానికి జన్మించారట. వీళ్ల జాతులేమిటి? 'సూర్యుడు క్షత్రియుడు, చంద్రుడు వైశ్యుడు, బుధుడు శూద్రుడు, శని చండాలుడు' అని బృహజ్జాతికలోని జ్యోతిసార సంగ్రహములో చెప్పబడినది. వీరికి ఆయా జాతులెలా వచ్చాయి?

పార్వతీదేవి నలుగుపిండితో తయారు చేసిన వినాయకుడి జాతి ఏమిటి?

పార్వతి పరమేశ్వరులు రతిక్రీడలో నుండగా అచ్చటికి అగ్నిదేవుడు వెళ్లాడు. వానిని చూచి పార్వతీదేవి, ఈశ్వరుడూ రతిక్రీడను విరమించి, విడిపోయారు. వారి రతిక్రీడను చూచిన అగ్నిదేవుడు ఆశ్చర్యంతో నోరు తెరచి నిల్చున్నాడు. అగ్నిదేవుని నోట పడింది శివుని ఇంద్రియం. అగ్నిదేవుడు ఆ ఇంద్రియాన్ని ప్రక్కనున్న రెల్లపొదలో ఉమ్మేశాడు. ఆ రెల్ల పొదలో నుండి పుట్టాడు సుబ్రహ్మణ్య స్వామి అని స్కందపురాణములో చెప్పబడింది. ఈ సుబ్రహ్మణ్యస్వామి జాతి ఏమిటి?

ఇటువంటి పుట్టుకలు మన పురాణములలో లెక్కకు మించి ఉన్నాయి. ఈ వ్యభిచార దోషపూరితమైన పుట్టుగలకు జవాబు ఈ క్రింది శ్లోకములో ఉన్నది.

శ్లో॥ పౌరాణికానాం వ్యభిచార దోషో
నకించిదస్తి నస్మృతం పురాణే
పురాణకర్తా వ్యభిచార జాతః
తస్యాపి పుత్రోవ్యభిచార జాతః

పురాణ పురుషులకు వ్యభిచార దోషం లేదట! వ్యాసమహర్షి, కృపాచార్యుడు, ఋష్యశృంగుడు, ద్రోణాచార్యుడు, ద్రుపదమహారాజు, వశిష్ఠుడు, పరాశర మునీంద్రుడు, భీష్ముడు, భరతుడు, ధృతరాష్ట్ర, పాండురాజులూ, వీళ్లంతా సంకరులేకదా!

బ్రాహ్మణులు బ్రహ్మదేవుని ముఖమునుండీ, క్షత్రియులు బ్రహ్మదేవుని బాహువుల నుండీ, వైశ్యులు బ్రహ్మదేవుని ఊరువుల నుండీ, శూద్రులు బ్రహ్మదేవుని పాదముల నుండీ జన్మించారని యజుర్వేదములోని ఈ క్రింది శ్లోకములో చెప్పబడింది.

శ్లో॥ బ్రాహ్మణోస్య ముఖమాసీత్
బాహూ రాజన్య కృతః
ఊరూ తదస్య యద్వైశ్యః
పద్భ్యాం శూద్రో అజాయత.

చాతుర్వర్ణములూ బ్రహ్మదేవుని శరీరములోని వేర్వేరు భాగముల నుండి జన్మించారట. ఐతే 'చాతుర్వర్ణం మయాసృష్టం' అంటాడేమిటి శ్రీకృష్ణుడు?

ఈ కులతత్వం భారతీయ సాంస్కృతిక, సాంఘిక, రాజకీయ, ఆర్థిక, మానసిక ప్రవృత్తులపై ప్రభావం కలిగి ఉన్నదనే వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు.

విశ్వామిత్రుడు, శంకరాచార్యులు, రామానుజాచార్యులు, స్వామి వివేకానంద (1863-1902), మహావీరుడు, గౌతమ బుద్ధుడు, వీరబ్రహ్మేంద్రయోగి, యోగి వేమన, మహాత్మాగాంధీ, సుబ్రహ్మణ్య భారతి, డాక్టర్. అంబేడ్కర్, డాక్టరు రామమనోహర లోహియా, గురజాడ అప్పారావు కవి, విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ వంటి పెద్దలెందరో ఈ కులవ్యవస్థను వ్యతిరేకించారు. భగవాన్ సత్యసాయిబాబా కులవ్యవస్థ కొనసాగాల్సిందే అంటున్నారు.

స్వాతంత్రం సిద్ధస్తే కుల, మత, వర్గాతీత సామ్యవాద ప్రజాస్వామ్య రాజ్యాన్ని స్థాపిస్తామన్నారు మహాత్మాగాంధీ. మన రాజ్యాంగం కూడా అదే విధానాన్ని సూచిస్తున్నది. గాని ఈనాటి స్వార్థపరులైన రాజకీయ నాయకులు దేశాభ్యున్నతిని విస్మరించి, తామూ తమ పార్టీ పరిపాలనాధికారాన్ని హస్తగతం చేసుకొని, చిరకాలం అధికారంలో కొనసాగడానికి అవసరమైన మార్గాల నన్వేషించి, 'కులం' అనే అస్త్రాన్ని ప్రయోగించి, అధికారంలో కొనసాగుతున్నారు. గాంధీ మహాత్ముడు చెప్పిన కుల, మత, వర్గాతీత సామ్యవాద ప్రజాస్వామ్య రాజ్యం ఎండమావిలా చిక్కుకుండా పోతుంది.

లోక్‌సభ, శాసనసభలకు జరుగుతున్న ఎన్నికలలోనే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలలోనూ, సహకార సంస్థల ఎన్నికలలోనూ తుదకు విద్యార్థి సంఘాల ఎన్నికలలో కూడా 'జాతి' పేరుతో అభ్యర్థులు పోటీ చేస్తున్నారు, ప్రచారం చేస్తున్నారు, గెలుపొందుతున్నారు. అధిక సంఖ్యాకులైన ఓటర్లున్నగల కులానికి చెందిన అభ్యర్థులకే పార్టీ అభ్యర్థులుగా టిక్కెట్లు యిస్తున్నారు. రాజకీయపార్టీల అధినేతలు. అటువంటి అభ్యర్థులే గెలుపొందుతున్నారు. అల్ప సంఖ్యాక వర్గాలకు రాజకీయ రంగములో స్థానం లేకుండా పోయింది.

ఓటు విలువ తెలియని విద్యా విహీనులు, అమాయకులు అయిన ఓటర్లలో కులతత్వాన్ని లేవనెత్తి, కులం బలంతో అధికారాన్ని చేపట్టిన నాయకులు వారి కులానికి చెందిన ఓటర్లకే సహకరిస్తున్నారు.

"తనకు విశ్వాసపాత్రుణ్ణి తమ బంధువర్గంనుంచో, చుట్టాలనుంచో, కులస్థుల నుంచో ఎన్నుకోవలసి వచ్చే పరిస్థితి అత్యంత ప్రమాదకర పరిస్థితి. ఇందువల్ల దేశమంతా చిదాచిదలై పుచ్చిపోయే ప్రమాదం వుంది, విశ్వాసపాత్రులను తన కులస్థుల నుంచే

ఎన్నుకోవడం కొనసాగించినట్లైతే దేశం ఏం బాగుపడుతుంది?" అని తన ఆవేదనను వ్యక్తం చేశాడు కీ॥శే॥ డాక్టర్ రామమనోహర లోహియా 1963 సం॥లో సికింద్రాబాద్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో, ఆయన ఇంకా ఇలా అన్నారు "ప్రపంచంలో చాల రకాల అన్యాయాలు ఉన్నాయిప్పుడు. కులాలకు సంబంధించిన అన్యాయం. జన్మతః ఒకరు ఉన్నత కులానికీ, మరొకరు నీచ కులానికీ చెందినవాడనే అసమానతలను పెంచే అన్యాయం. ధనిక, పేదల మధ్య అంతరం అనే అన్యాయం, స్త్రీ, పురుషుల మధ్య అసమానతలను పెంచే అన్యాయం. తెల్లవారు, నల్లవారూ రంగు భేదపు అన్యాయం. ఇలా ఈ అన్ని రకాల అన్యాయాలకు వ్యతిరేకంగా నేడు మానవజాతి పోరాడుతూ ఉంది. ఈ పోరాటం సఫలం అయినట్లయితే మానవజాతికి మంచి రోజులు రాగలవు".

సుమారు రెండున్నర దశాబ్దాల క్రితం డాక్టరు రామమనోహర లోహియా చెప్పిన పరిస్థితి ఈనాటికీ కొనసాగుతున్నది.

"నేను భగవంతుని ఆదేశాలను అక్షరాలా పాటిస్తున్నాను, కులతతత్వానికి సంబంధించి మహాత్మాగాంధీ ఇలా అన్నారు. కొంతమందిని ఎక్కువగానూ, ఇంకొంత ఆయన దృష్టిలో మానవులందరూ సమానమే. కాని మనం అలా సమానంగా చూడటం లేదు, భగవంతునికి అపచారం మందిని తక్కువగానూ, మరికొంత మందిని మరీ తక్కువగానూ చూస్తున్నాం. ఇలా చూడడం ద్వారా అంతరాత్మ చేస్తున్నట్టే అవుతుంది. ఈ తేడాలు అసలు భగవంతుడే సృష్టించాడని కొందరు వాదిస్తున్నారు. ఇదే సత్యమనినా చెప్పడం లేదు. దురదృష్టవశ్శాత్తు భగవంతుడనేవాడె ఈ తేడాలను సృష్టించి ఉంటే నా పోరాటాన్ని ముందుగా భగవంతునితోనే ప్రారంభిస్తాను."

"మానవ చరిత్రలో సిగ్గు పడవలసిన అధ్యాయాలు ఎన్నో ఉన్నాయి. ఇంకొక సందర్భంలో మహాత్మాగాంధీ ఇలా అన్నారు. వీటి సంఖ్య చరిత్ర పుటలను దాటి పల్లుబుకుతున్నాయి. మన పూర్వులు చేసినంత మాత్రాన అవన్నీ మంచిపనులేనని మనం గట్టిగా నమ్మవలసిన అవసరం లేదు. వారు చేసిన పొరపాట్లను సవరించి, వారి కీర్తిని కాపాడవలసిన బాధ్యత మన అందరి మీదా ఉన్నది."

భారతీయ సమాజంలో నాటుకుపోయిన కులాలు, కులతత్వం ఇప్పట్లో పోయేవి కావనీ, చిరకాలం ఉంటాయని సామ్యవాదరాజ్యమైన సోవియట్ యూనియన్ లోని ప్రాచ్య వ్యవహారాల శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారంటే ఆశ్చర్యపోనవసరం లేదు. భారత సమాజంలో ఉన్నత వర్గాలు, సంపన్నులు, విద్యావంతులూ ఓటర్లను కులతత్వం పేరిట మోసగించి, మాయచేసి ఓట్లు సంపాదించడానికి అలవాటు పడ్డారని కూడా ఆ శాస్త్రజ్ఞులు అన్నారు. వారన్నది నూటికి నూరుపాళ్లు నిజం.

ఈ కులతత్వం ఓట్ల సంపాదనతో సరిపోలేదు. కేంద్ర ప్రభుత్వంలో బ్రాహ్మణ కులానికి చెందిన స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ గారి కుటుంబ సభ్యుల పరిపాలనా కాలంలో బ్రాహ్మణ కులస్తులకు ఎంత ప్రోత్సాహం, సహకారం అందజేస్తున్నారో తెలియజెప్పడానికి ఈ క్రింది వివరాలు చాలు.

1982 సం॥ ఆగష్టు 11వ తేదీన లోక్‌సభలో పార్లమెంటు సభ్యుడు శ్రీరామ్ విలాస్ పాశ్వాన్ యిచ్చిన ఉపన్యాసంలో తెలియజేసిన వివరాలివి. ఈ గణాంక వివరములు నిరాధారమైనవని గాని, తప్పుడు లెక్కలనిగాని ఆనాటి పరిపాలకులు సవాలు చేయలేక మిన్నకున్నారంటే ఈ వివరాలు వాస్తవమైనవేనని అనడానికి సందేహం లేదు.

ఆనాటికి దేశం మొత్తంలో ఉండిన గవర్నర్లు, ఆనాటికి ఉండిన కేంద్ర మంత్రుల సంఖ్య 49 కాగా బ్రాహ్మణులు 34 మంది. ఆనాటికి దేశంలో వివిధ రాష్ట్రాలలో నున్న ప్రధాన లెఫ్టినెంట్ గవర్నర్లు సంఖ్య 27 కాగా, వారిలో బ్రాహ్మణులు 13 మంది. ఆనాటికి దేశంలో గవర్నర్ల కార్యదర్శుల సంఖ్య 24 కాగా వారిలో కార్యదర్శుల సంఖ్య 26 కాగా వారిలో 14 మంది బ్రాహ్మణులు. ఆనాటికి దేశంలో ఉండిన విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సంఖ్య 98 కాగా, వారిలో 50 మంది బ్రాహ్మణులు 14 మంది. ఆనాటికి దేశం నుండి విదేశాలకు పంపబడిన విదేశీ రాయబారుల సంఖ్య 140 కాగా, వారిలో 91 మంది బ్రాహ్మణులు. ఆనాటికి కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలలో పనిచేస్తుండిన ముఖ్య నిర్వహణాధికారుల సంఖ్య 158 ఉండగా బ్రాహ్మణులు. ఆనాటికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి కార్యాలయలలో పనిచేస్తుండిన ఒకటవ తరగతి ఉద్యోగుల వారిలో 91 మంది బ్రాహ్మణులు. ఆనాటికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి కార్యాలయలలో పనిచేస్తుండిన ఒకటవ తరగతి ఉద్యోగుల సంఖ్య 56 ఉండగా వారిలో బ్రాహ్మణేతరులు ఒక్కరూ లేరు. 56 మందీ బ్రాహ్మణులే! 1979 సం॥ జనవరి 11వ తేదీ నాటికి పాలనా యంత్రాంగములో 3546 మంది ఐ.ఏ.యస్ అధికారులుండగా వారిలో 2000 మంది బ్రాహ్మణులే. 1982 సం॥లో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 16 ఉండగా వారిలో 9 మంది బ్రాహ్మణులు. వివిధ హైకోర్టులలో ఆనాటికి ఉండిన న్యాయమూర్తుల సంఖ్య 336 కాగా వారిలో 169 మంది బ్రాహ్మణులు. పై ఉద్యోగము మొత్తం సంఖ్యలో సగటున బ్రాహ్మణులు 56.5 శాతం ఉన్నారు. మిగిలిన ఉన్నత కులాల వారెంత శాతం ఉంటారో, షెడ్యూల్డు కులాలు, తెగలవారు ఎంత శాతం ఉంటారో, భాషాపరంగా అల్ప సంఖ్యాకులవారు, వెనుకబడిన తరగతులవారికి ఎంత శాతం ఉన్నదో ఊహించవచ్చు. ఇదేనా మహాత్మాగాంధీ కలలుగన్న కుల, మత, వర్గాతీత సామ్యవాద ప్రజాస్వామ్య రాజ్యం?

కులవ్యవస్థను నిర్మూలించే ధ్యేయంతో 1971 సం॥లో హైదరాబాదులో కులనిర్మూలన సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాష్ట్ర కుల నిర్మూలన సంఘం ఏర్పడింది. కుల, వర్ణ, వర్గ, విచక్షణలకు అతీతంగా నవ సమాజం ఏర్పాటు చేయాలనే సత్సంకల్పంతో ఏర్పడిన ఈ సంఘం ఏమి సాధించింది? ప్రభుత్వం, ప్రజాప్రతినిధులూ కులతత్వాన్ని పెంచి, పోషిస్తూ ఉంటే ఈ సంఘాలు ఏమి చేయగలవు? యువతలో రావాలి నవచైతన్యం. "కీర్తికైనను, అపకీర్తికైన బాలురపై నుండు బాధ్యతంతయును" అన్నాడు కదా శ్రీనాథుడు. 'మతం' అంటే ఏమిటో 'కులం' అంటే ఏమిటో యువకులంతా తెలుసుకొని కుల, మత, వర్గాతీత సామ్యవాద ప్రజాస్వామ్య రాజ్యస్థాపకు కృషి చేయాలి. మహాత్మాగాంధీ గారి ఆత్మకు శాంతి కలగాలంటే వేరొక మార్గం లేదు.

# గౌడ బ్రాహ్మణులు

వృత్తులననుసరించి బ్రాహ్మణ జాతిలో అనేక శాఖలేర్పడ్డాయి. మన పురాణముల ప్రకారం ఆర్య బ్రాహ్మణులలో దశవిధ శాఖలు ఉన్నాయి. వాటిలో కాయస్త బ్రాహ్మణశాఖ ఒకటన్నారు. ఈ కాయస్తులలో నాలుగు ఉపశాఖలున్నాయి. అవి (1) సూత కాయస్తులు (2) అంబష్ట కాయస్తులు (3) మహిష్య కాయస్తులు (4) శిష్ట కాయస్తులు అనేవి. వంగ దేశపు కాయస్తులు శిష్ట కాయస్తులు.

వాస్తవానికి కాయస్తులు బ్రాహ్మణులు కారు. వీరు క్షత్రియులు. పురాణ గాథల ననుసరించి శిష్ట కాయస్తులను గౌడ బ్రాహ్మణులని కూడా అన్నారు. అలా ఎందుకు వ్రాశారు?

మానవుడు చేసే పాప, పుణ్యములను వ్రాయటానికి ఒకరు కావలసి వచ్చింది. అటువంటి వానికోసం బ్రహ్మదేవుడు తపస్సు చేశాడు. ఫలితంగా బ్రహ్మదేవుని శరీరం నుండి దివ్యమైన రూపముతో (చేతనొక సిరాబుడ్డీ, కలముతో అని కూడా కొన్ని పురాణములలో వ్రాశారు) ఒక బ్రాహ్మణుడు జన్మించాడు. 'కాయము' అంటే శరీరము. బ్రహ్మదేవుని కాయము నుండి పుట్టినేవాడు గనుక వానిని కాయస్త బ్రాహ్మణుడన్నారు. వానికి 'చిత్రగుప్తుడు' అని నామకరణం చేశారు. చిత్రగుప్తుడు యమధర్మరాజు యొద్ద కూర్చొని, మానవులు చేసే పాప, పుణ్యములను వ్రాస్తున్నాడు.

చిత్రగుప్తుడు దక్ష ప్రజాపతి కుమార్తెను వివాహం చేసుకున్నాడు. వారికి విచిత్రగుప్తుడనే కుమారుడు జన్మించాడు. ఆ విచిత్ర గుప్తునికి మనుకన్య వలన ధర్మగుప్తుడనే కుమారుడు కలిగాడు. ఆ ధర్మగుప్తునికి అప్సరస వలన (1) మధిర (2) గౌడ (3) నాగర (4) నైగమ అను నలుగురు కుమారులు కలిగారు. వీరిలో రెండవ వాడైన గౌడుని సంతతి వారు గనుక వీరిని గౌడ బ్రాహ్మణులన్నారట. ఈ గౌడ బ్రాహ్మణులలో (1) శాశని (2) ఘాటియా (3) కోటికి (4) శాంతా (5) శ్రోత్రియొ (6) ఖాద్రి (7) సాహు (8) పండా (9) శతపస్తి (10) శిష్టకరణములు అనే దశవిధ ఉపశాఖలు ఉన్నాయని కొన్ని పురాణములలో వ్రాయగా గౌడ బ్రాహ్మణులలో (1) గౌడులు (2) మైధులు (3) ఉత్కళులు (4) సారస్వతులు (5) కన్యాకుబ్జులు అనే ఐదు ఉపశాఖలు ఉన్నాయని మరికొన్ని పురాణములలో వ్రాశారు. 'కరణీకోద్ధారిణీ' అనే గ్రంధములో కరణములలో పన్నెండు ఉపశాఖలున్నాయనీ అవి (1) శిష్ట కరణములు (2) కరణ కమ్మలు (3) చిట్టి కరణములు (4) అంబష్ట కరణములు (5) దుబ్బాయి కరణములు (6) మాగధ కరణములు (7) శ్రీనివాస కరణములు (8) సూత కాయస్తులు (9) కాయస్త కరణములు (10) వైశ్య కాయస్తులు (11) మతిహంస కాయస్తులు మరియు (12) పండిత కరణములు. ఇటీవల వరకు భిన్నశాఖలుగా పరిగణింపబడుతుండిన (1) కస్పాకరణములు (2) బలగ కరణములు ప్రసక్తి ఏ పురాణములలోనూ కనిపించదు. దీనిని బట్టి ఈ శాఖలు రెండునూ పూర్వము నుండియు ఉండిన శాఖలు కావని తేట తెల్లమౌతున్నది. ఇటీవల కాలంలో ఆనాటి కులపెద్దలుగా చెప్పుకొనే పెద్దలు తమ అడుగులకు మడుగులొత్తని అమాయకులను వేధించే దురుద్దేశంతో వీరిని వేర్పరిచేరని అర్థమౌతున్నది. ఇటువంటి సంఘ బహిష్కరణలు చేసి సంఘములో తమ ఔన్నత్యాన్ని చాటుకొనే ప్రబుద్ధులు ఆనాడు అన్ని జాతులలోనూ ఉండేవారు. అటువంటి దుశ్చర్యలకు ఈనాడు ఎవరైనా పాల్పడితే వారు శిక్షార్హులు.

శిష్ట కరణములందరూ ఒకటేయనీ, వారిని వేర్వేరు శాఖలుగా విభజించి, జాతి సమైక్యతను భగ్నం చేయడం వలన జాతి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదమున్నదనీ అఖిల భారత శిష్టకరణ సంఘం నా అభ్యర్థననూ, వాదనలనూ అంగీకరించింది. అందుకు అఖిల భారత శిష్టకరణ సంఘమునకు నా కృతజ్ఞతాభివందనములు. జాతి సమైక్యతకు దోహదం చేసే ఈ చర్య సర్వత్రా హర్షదాయకం.

శిష్ట కరణములు కాయస్త బ్రాహ్మణులని చెప్పడం సరికాదు. కాయస్తులు ఉత్తర హిందూ దేశములో ఉన్నారు. వీరు బోస్, మిత్రా, ఘోష్, రథ్, దత్తా అనే బిరుదులు కలిగి ఉన్నారు. సుభాష్‌చంద్రబోస్, వివేకానందస్వామీ కాయస్తులే. వీరు క్షత్రియులు, కాయస్త బ్రాహ్మణులంటే క్షత్రియ బ్రాహ్మణులు.

శిష్ట కరణములను గౌడ బ్రాహ్మణులని పురాణములలో చెప్పడానికి గల కారణం - చిత్రగుప్తుని మునిమనుమలలో నొకడైన గౌడుని సంతతివారు గనుక. ఇది కూడా సరికాదు.

కాశ్మీరు ప్రాంతపు బ్రాహ్మణులను కాశ్మీరు బ్రాహ్మణులనీ, ఉత్కళ (ఒరిస్సా) రాష్ట్రములోని బ్రాహ్మణులను ఉత్కళ విప్రులనీ, ఆంధ్రదేశములో నున్న బ్రాహ్మణులను ఆంధ్ర బ్రాహ్మణులనీ, ద్రవిడ దేశములో నున్న బ్రాహ్మణులను ద్రవిడ బ్రాహ్మణులనీ, గుజరాత్ రాష్ట్రములోనున్న బ్రాహ్మణులను గుజరాతీ బ్రాహ్మణులనీ, మహారాష్ట్రలోనున్న బ్రాహ్మణులను మహారాష్ట్ర బ్రాహ్మణులనీ ఎలా అంటున్నామో అదే విధంగా గౌడ దేశములో నుండిన బ్రాహ్మణులను గౌడ బ్రాహ్మణులని ఉంటారంటాను నేను. గౌడ దేశం ఎక్కడున్నది? ఇప్పుడు 'బంగ్లాదేశ్'గా పిలువబడుతున్న ప్రాంతం (1905 సం॥ మొదలు 1947 సం॥ వరకు తూర్పు బెంగాల్‌గా పిలువబడి, అటు తరువాత బంగ్లాదేశ్ అవతరించే వరకు 'తూర్పు పాకిస్తాన్'గా పిలువబడుతూ ఉండిన ప్రాంతం) 1905 సం॥నకు ముందు 'గౌడదేశం'గా ఉండేది. ఒకప్పుడు ఈ ప్రాంతం 'పుండ్రదేశం'గా పిలువబడేది. వంగ, విహార దేశాలకు గౌడపురము రాజధాని నగరంగా ఉండేదట. ఈ గౌడపురము గంగానదీ తీరములో ఉన్నది.

ఉద్యోగరీత్యా వంగదేశములో నివాసముండిన క్రీ॥శ॥ ఉరిటి జానకిరామ పాఠనాయకు వ్రాసిన 'శ్రీగౌరంగ 'లీలామృతము' అనే
గ్రంథములో వారు తెలియజేశారు 'గౌడ దేశము' గురించి. 15వ, శతాబ్దము ప్రారంభంలో వంగదేశంలో కొంతభాగం 'గౌడదేశం'గా
పిలువడేదనీ, ఈ దేశానికి 'గౌడు' అనుపట్టణం ముఖ్యపట్నంగా ఉండేదనీ, 'హుస్సేన్షహ' యను తురుష్కుడీదేశాన్ని
పరిపాలించేవాడనీ, గౌరంగ ప్రభువు ఈ దేశానికి చెందినవాడేననీ వ్రాశాడు. క్రీ॥శ॥ 1485లో వంగదేశములో జన్మించిన చైతన్య
మహా ప్రభువు పూర్వ నామము విశ్వంభరుడు. ఈయనకు శ్రీకృష్ణ చైతన్యుడు, గౌరంగుడు అని కూడా పిలిచేవారు. నేటికీ ఒరిస్సా
రాష్ట్రములో శ్రీకృష్ణ చైతన్యుని భక్తులు అనేకులున్నారు. కళింగ రాజులలో నొకడైన ప్రతాపరుద్రుడు రాజ్యభ్రష్టుడై గౌడదేశము
చేరి, చైతన్య ప్రభువును ఆశ్రయించి, తన శిష్యునిగా చేరి, తన జీవిత శేషాన్ని పారమార్థిక చింతనలో గడిపి, క్రీ॥శ॥ 1538లో
మరణించాడని కళింగదేశ చరిత్ర వలన తెలుస్తున్నది.

ఇండియన్ ఏంటిక్వ్యయరీ (1880 సం॥), మరియు హిష్టరీ ఆఫ్ మైగ్రేషన్స్ (1891 సం॥)

గౌడ దేశపు ఉనికి గురించి ఇండియన్ ఏంటిక్వ్యయరీ (1880 సం॥), మరియు హిష్టరీ ఆఫ్ మైగ్రేషన్స్ (1891 సం॥) యను చారిత్రక గ్రంథములలో ఈ క్రింది విధంగా ఉన్నది. "Gauda is a division in Pundra Desa a district in Bengal" అని Indian Antequary లో ఉన్నది.

"The real home of Gaur Brahmins is Gaur in Bengal" అని History of migrations, 1891లో ఉన్నది.

సంస్కృతములో 'గౌర' అంటే ఏగును. ఏనుగులు విస్తారంగా విహరించే ప్రదేశం గనుక మొదట ఈ దేశానికి గౌరదేశమన్నారని కాలక్రమేణా గౌడగా మారినదనీ భావించవలసియున్నది. గౌడ బ్రాహ్మణుల స్వస్థలం వంగదేశములోని 'గౌర్' అని సుమారు 100 సంవత్సరముల క్రితం ఆంగ్లేయులు వ్రాసిన 'హిష్టరీ ఆఫ్ మైగ్రేషన్స్'లో వ్రాయబడి ఉన్నది కదా!

గౌడ దేశపు బ్రాహ్మణులు గౌడ బ్రాహ్మణులనబడ్డారన్న వాదన సహేతుకమైనది.

# కళింగరాజులు

శిష్టకరణముల చరిత్ర కళింగరాజుల చరిత్రతో ముడిపడి ఉన్నది. కనుక కళింగ రాజుల చరిత్రను (అవసరమైనంత మేరకు) వ్రాస్తున్నాను.

కళింగ రాజ్యం అతి పురాతనమైనదట. రామాయణ, మహాభారత గాథలలో కళింగరాజుల ప్రసక్తి ఉన్నది. కాళిదాసు వ్రాసిన 'రఘు వంశము' లోనూ, దండి వ్రాసిన 'దశ కుమార చరిత్ర' లోనూ కళింగ సంస్కృతి కొనియాడబడినది. కళింగ రాజులు బలిచక్రవర్తి సంతతివారుగా చెప్పబడ్డారు. కళింగ గాంగులు బ్రహ్మ కుమారుడైన అత్రి సంతతివారట. అందుకే వీరు ఆత్రేయ గోత్రికులు. అత్రి కుమారుడైన చంద్రుని వంశము లోనివారు గనుక చంద్ర వంశ క్షత్రియులన్నారట. చంద్రుని కుమారుడు బుధుని వంశములో పురూరవ, ఆయు, నహుష, యయాతి, తుర్వసులు జన్మించారు. తుర్వసునకు చాల కాలము వరకు సంతానము లేదు. గంగాదేవిని ఆరాధించగా గాంగేయుడను కుమారుడు జన్మించాడు. గనుక ఈ వంశమునకు గాంగవంశము అన్నారట.

మహాభారత యుద్ధము జరిగి ఇప్పటికి సుమారు 5222 సంవత్సరములైనదని చరిత్రకారుల అంచనా. (మరి కొందరు చరిత్రకారులు 2200 సంవత్సరములు మాత్రమే అయినదంటున్నారు) హర్యానా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములలోని కొంత భాగం ఆనాటి కురుపాంచాలదేశం.

మహాభారత యుద్ధములో ఇప్పటి బీహారు, బెంగాల్, ఒరిస్సా ప్రాంతాల రాజులు - అంటే ఆనాటి మగధ, విదేహ, అంగ, వంగ, కళింగ దేశాల రాజులు అస్సాంలోని ప్రాగ్జ్యోతిష పురాధీశుడైన భగదత్తుడూ కౌరవులకు అండగా నిలిచారు. (ఈ భగదత్తుడు కంసుని కుమారుడు) వీరుగాక సౌవీర రాష్ట్రాన్ని పరిపాలిస్తుండిన జయద్రథుడు, గాంధార దేశస్థుడైన శకుని, త్రిగర్త, కేకయ, శిబిముద్ర దేశాల అధిపతులు కూడా కౌరవులకు అండగా నిలిచారు. పాండవుల పక్షాన పంజాబు రాష్ట్రమైన పాంచాల రాజు, విరట రాజు, కరుష, పశ్చిమ మగధ, కాశీ ప్రాంతములోని రాజులు మాత్రమే నిలిచారు. యాదవులలో శ్రీకృష్ణుడు పాండవుల పక్షం కాగా బలరాముడు తటస్థుడయ్యాడు. యాదవులలో 'వృష్ణి' అనే తెగలో సాత్యకి పాండవుల పక్షం కాగా కృతవర్మ కౌరవపక్షం అయ్యాడు. అంటే ఆనాటి మధ్యప్రదేశ్, గుజరాత్, గంగానదీ తీరంలోని రాజులు మాత్రమే పాండవ పక్షంగా నిలిచారు. మొత్తంపైని పాండవ పక్షాన ఏడు అక్షోహిణుల సైన్యం ఉండేది. కౌరవ పక్షాన పదకొండు అక్షోహిణుల సైన్యం ఉండేది. భీష్మ, ద్రోణులు కౌరవ పక్షాన ఉండి కూడా పాండవుల పట్ల అభిమానంతో వ్యవహరించారు. తమ రహస్యాలను తామే వెల్లడిచేసి, శత్రువులకు అంటే పాండవులకు సహకరించారు.

మహాభారత యుద్ధకాలంలో గౌడ దేశంతో కూడిన కళింగదేశాన్ని చిత్రాంగదుడనే గాంగవంశపు రాజు పరిపాలించే వాడు. ఈతడు దుర్యోధనుని మేనమామ, చిత్రాంగధుడు కౌరవులకు సహాయంగా పంపిన సైన్యంలో 60 వేల రథములు, 10 వేల ఏనుగులూ ఉన్నాయట. కళింగ రాజ్యం ఏనుగులకు ప్రసిద్ధి (గనుకనే గాంగవంశపు రాజుల తరువాత కళింగదేశాన్ని పరిపాలించిన ఓఢ్ర రాజులు గజపతిరాజులని చెప్పుకున్నారు) మహాభారత యుద్ధము జరిగేటప్పటికి కళింగదేశ ముఖ్యపట్టణము రాజపురము.

మహాభారత యుద్ధములో కౌరవుల తరపున పోరాడటానికి కళింగరాజుచే పంపబడిన సైన్యములో అధిక సంఖ్యాకులు గౌడ దేశపు బ్రాహ్మణులు. ద్రోణుడు, కృపాచార్యుడు, అశ్వద్ధామ బ్రాహ్మణులై యుండి యుద్ధ వీరులుగా ప్రఖ్యాతి వహించారు గదా! శుంకులు, కణ్వులు, శాతవాహనులు, బృహత్పలాయనులు, విష్ణు కుండిన వంశీయులూ వీరంతా బ్రాహ్మణులైననూ భుజబల సంపన్నులై రాజ్య పరిపాలన చేయలేదా! అదే విధంగా రాజనీతి, విలు విద్యల నెరిగిన గౌడ బ్రాహ్మణులు మహాభారత యుద్ధములో కౌరవుల పక్షాన యుద్ధం చేశారు. కాని కౌరవులు ఓడిపోయారు. అంటే కళింగ సైన్యములోని వీరులనేకులు వీరస్వర్గాన్ని అలంకరించారు.

మహాభారత యుద్ధంలో ఇరుపక్షాలలో అధిక సంఖ్యాకులు చనిపోతారనీ, ఫలితంగా చనిపోయిన వీరుల స్త్రీలు తక్కువ కులాల వారితో వివాహాలు చేసుకోవలసి వస్తుందనీ, ఆ విధంగా వర్ణ సాంకర్యం జరుగుతుందనీ అర్జునుడు ముందుగనే ఊహించాడని భగవద్గీతలోని ఈ క్రింది శ్లోకము వలన మనకు అర్థమౌతున్నది.

శ్లో॥ అధర్మాభి భవాత్కృష్ణ ప్రదుష్యన్తి కులస్త్రియః
స్త్రీషు దుష్టాను వార్ష్ణేయ జాయతే వర్ణ సంకరః

మహాభారత యుద్ధములో వంగదేశములోని గౌడ బ్రాహ్మణ వీరులు అధిక సంఖ్యలో చనిపోయిన కారణంగా వారి స్త్రీలు స్వజాతి (బ్రాహ్మణ) పురుషులు దొరకని కారణంగా క్షత్రియులను వివాహం చేసుకున్నారు. ఆనాటి నుండి వంగదేశములోని గౌడ బ్రాహ్మణులు శిష్ట కాయస్థులు (క్షత్రియులు)గా చెప్పుకోనారంభించారు. ఐతే వంగదేశములోని శిష్ట కాయస్థులు అందుకు అంగీకరించలేదు. శిష్ట కాయస్థులుగా మారిన గౌడ బ్రాహ్మణుల సంఖ్య హెచ్చుగా నున్నందున వారి మాటే నెగ్గింది. అని ఆనాటి శిలా శాసనముల వలన అర్థమౌతున్నది.



Scanned by CamScanner

ఉత్తర రామాయణములోనొక కథ ఉన్నది. శంభూకుడనే శూద్రుడొకడు బొందితో స్వర్గానికి పోదలచి, తలక్రిందుగా తపస్సు చేస్తూ ఉంటాడు. అతడు శూద్రుడు గనుక శ్రీరాముడు వాని తలను ఖండించి వేస్తాడు. శూద్రుడు మోక్ష సాధనకు అనర్హుడని.

వంగ దేశములో ఒక కాయస్థ కుటుంబములో జన్మించిన వివేకానందుడు క్షత్రియునకు బ్రాహ్మణ స్త్రీ వలన కలిగిన సంతానమునకు వారసుడు గనుక మనుస్మృతి, పరాశర స్మృతి, అమర కోశముల ననుసరించి తాను 'సూతుడు గనుక మోక్ష సాధనకు అనర్హుడని ఆనాటి వంగదేశపు బ్రాహ్మణులు అన్నారు. దానికి వివేకానందుడు యిచ్చిన సమాధానమిది-

"యమాయ ధర్మరాజాయ చిత్రగుప్తాయ వైనమః" అను మంత్రాన్ని జపిస్తూ, ఎవరి పాదారవిందములను బ్రాహ్మలు సమస్కరిస్తారో ఆ చిత్రగుప్తుడే మా క్షత్రియ వంశానికి మూలపురుషుడు

వివేకానందుని పై మాటలను బట్టి చిత్రగుప్త వంశీయులైన వంగదేశపు కాయస్థులు (క్షత్రియులు) సూతులైనప్పటికీ కాయస్థులుగా చెప్పుకుంటున్నారని స్పష్టమౌతున్నది.

భవిష్య పురాణములో నొక గాథ ఉన్నది - కాయస్థులకు సంబంధించినది. కాయస్థునికి మారుతి కన్య వలన కలిగిన ముగ్గురు కాయస్థులు వివాహం చేసుకున్న రాచకన్యలకు పుట్టిన బిడ్డలకు వారి తల్లులను బట్టి అంబష్టుడు, మహిష్యుడు, సూతుడు అనే పేర్లు వచ్చాయి. వారి వంశీయులే అంబష్ఠ కాయస్థులు, మహిష్య కాయస్థులు, సూత కాయస్థులుగా పిలుపబడుతున్నారు. ఈ పురాణములో శిష్ట కాయస్థుల ప్రసక్తి లేదు. ముగ్గురు కాయస్థ సోదరులకు ముగ్గురు రాచకన్యల వలన కలిగిన బిడ్డలు వేర్వేరు కాయస్థులెలా ఔతారు? తల్లులనుబట్టి వేర్వేరు శాఖల వారెందుకయ్యారు? ఇది అర్థము లేనిదిగా కనిపిస్తున్నది కదా.

బ్రాహ్మణ స్త్రీకి క్షత్రియ పురుషుని వలన కలిగిన సంతానం సూతులనబడ్డారు. గాని వారు కాయస్థులు (క్షత్రియులు)గా చెప్పుకున్నారుగనుకనూ, వారు క్షత్రియ ధర్మములను పాటిస్తున్నారు గనుకనూ ఈ క్రింది శ్లోకములో 'సూతా క్షత్రియ ధర్మాణి' అని వ్రాశారు.

శ్లో॥ సూతా క్షత్రియ ధర్మాణి ధీమంతశ్చైవ కీర్తితః
తేషాం వైశస్త్ర భేదేన, దతాశర్మేత్ చేచ్యతే.

శుక్రాచార్యుడు బ్రాహ్మణుడు, అతని కుమార్తె దేవయాని. ఈమె క్షత్రియుడైన యయాతిని వివాహం చేసుకున్నది, క్షత్రియ పురుషుడైన యయాతికి బ్రాహ్మణ స్త్రీ అయిన దేవయానికి పుట్టినవారు (మనుస్మృతి ననుసరించి) సూతులు అనబడాలి. ఈ యయాతి వంశీయులే కదా పాండవులు. పాండవులు క్షత్రియులైనప్పుడు క్షత్రియునికి బ్రాహ్మణ స్త్రీ వలన కలిగిన సంతానమంతా క్షత్రియులమని చెప్పుకోవడంలో తప్పేముంది?

భారత గాథను శౌనికాది మునీంద్రులకు చెప్పిన ఉగ్రశవుడూ, ధృతరాష్ట్రునకు కురుక్షేత్ర ఘట్టములను వివరించిన సంజయుడు, విరాటపర్వములోని కీచకుడు, కర్ణుని పెంచిన అదిరథుడు - వీళ్లంతా సూతులే. (సూతులన్నా సూద్రులన్నా అర్థమొక్కటే).

వంగదేశములోని కాయస్థులు బ్రాహ్మణుల కంటె, క్షత్రియుల కంటె తక్కువ జాతి వారనీ, వైశ్యుల కంటె ఎక్కువ జాతివారనీ పరిగణింపబడుతుండేవారు. బ్రాహ్మణులు బ్రహ్మదేవుని ముఖము నుండీ, క్షత్రియులు బ్రహ్మదేవుని బాహువుల నుండీ, కాయస్థులు బ్రహ్మదేవుని శరీరము నుండీ, (కాయము నుండి), వైశ్యులు బ్రహ్మదేవుని ఊర్వుల నుండీ, సూద్రులు బ్రహ్మదేవుని పాదముల నుండీ పుట్టారని కొందరు వ్రాశారు. శరీరంలో వరుస క్రమంలో ముఖము తరువాత బాహువులు, కాయము, ఊర్వులు పాదములు గనుక బ్రాహ్మణ, క్షత్రియ, కాయస్థ, వైశ్య, సూద్రులు ఆక్రమంలో వస్తారని కొందరు పురాణ కర్తలు అభిప్రాయపడ్డారు. అలాగునైతే ఐదు జాతులు ఉండాలి. భగవద్గీతలో చెప్పబడినవి నాలుగు జాతులేకదా!

అనేక పురాణములలో చెప్పబడిన దానికి భిన్నంగా శిష్టకరణ జాతి గురించి 'బృహద్ధర్మ పురాణము'లో చెప్పబడినది. కాళిదాసు వ్రాసిన 'రఘువంశము' ఆధారంగా ఈ బృహద్ధర్మ పురాణము'లో ఆ విధంగా వ్రాసి యుండవచ్చును. ఉత్తర హిందూదేశములో నున్న నాలుగు కాయస్థ జాతులలో నొకటైన అంబష్ఠ కాయస్థులు వైశ్యునికి సూద్ర స్త్రీ వలన కలిగినవారని 'అమరము'లో వ్రాయబడింది. కాయస్థులందరూ అదే సంతానం కాదు. శిష్ట కాయస్థులే శిష్టకరణములు గనుక శిష్టకరణములు వైశ్యునికి సూద్ర స్త్రీ వలన కలిగినవారనడం సరికాదు.

కళింగ రాజులు మైసూరు రాష్ట్రములోని కోలారు, నంది దుర్గములను పరిపాలించారు. ఆ చరిత్రను క్లుప్తంగా వ్రాస్తాను-

2వ, శతాబ్దములో వంగదేశముతో కూడిన కళింగ రాజ్యము నుండి కొందరు సాహసోపేతులైన కళింగరాజులు ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు తరలిపోయారు. కళింగ క్షత్రియులు (కాయస్థులు) మైసూరు రాష్ట్రములోని కోలారు, నంది దుర్గముల పరిపాలకులయ్యారని అర్వాచీన గాథల వలన తెలుస్తున్నది. మెగాస్తనీసు వీరిని 'గంగారిడై' అని పేర్కొన్నాడు. గాంగవంశీయులు గనుక, గాంగేయుడనే రాజు ఉండేవాడు వీరిలో, అతని కుమారుడు వీరోచనుడు. వాని కుమారులలో నొకడైన కోలాహలుడు తన పేరిట కోలాహపురమును నిర్మించి మైసూరు ప్రాంతాన్ని పరిపాలించాడు. మైసూరు రాష్ట్రములోని అప్పటి



Scanned by CamScanner

కోలాహాపురమే ఈనాటి కోలారు. వీరి వంశములో వీరసింహుడనేవాడు జన్మించాడు. ఇతనికి కామార్ణవ, దానార్ణవ, గుణార్ణవ, మారసింహ, వజ్రహస్తుడు అను పేర్లు గల ఐదుగురు కుమారులు ఉండేవారు. కామార్ణవుడు తన పినతండ్రియైన శబరాదిత్యుని యుద్ధములో చంపి, తాను ఆక్రమించిన కళింగ రాజ్యాన్ని తిరిగి వశపరచుకకున్నాడు. దంతపురాన్ని తన రాజధానీ నగరంగా చేసుకొని కళింగ రాజ్యాన్ని పరిపాలించాడని చరిత్ర వలన తెలుస్తున్నది.

క్రీ॥శ॥ 497 లో కామార్ణవుడు రాజధానీ నగరంగా చేసుకున్న దంతపురం గురించి చెప్పవలసి ఉన్నది.

మొదట ఈ నగరము పేరు 'నరేంద్రపురం' అని 'దథవంశము' అను చారిత్రక గ్రంథము వలన తెలుస్తున్నది. ఈ నరేంద్రపురం మహాగోవిందుడను రాజు నిర్మించాడని 'మహాగోవింద సుత్తాంతము' అను గ్రంథము వలన అర్థమౌతున్నది. కళింగ రాజులలో నొకడైన బ్రహ్మదత్తుని పరిపాలన కాలంలో ఖేమ ఋషి బుద్ధుని ఎడమ దౌడ మీది కోర దంతాన్ని తెచ్చి, ఈ కోటలో ప్రతిష్ఠించినప్పటి నుండి ఈ కోట 'దంతకోట'గా పిలువబడేది. బాదామి చాళుక్య రాజైన పులకేశి పరిపాలనా కాలంలో పులకేశి అల్లుడు దంతకుమారుడను వాడు దంతకోటలో ప్రతిష్ఠింపబడిన బుద్ధుని దంతాన్ని తామ్రలిప్తికి గొనిపోయాడని చారిత్రక ఆధారములు ఉన్నాయి. కళింగ రాజ్యాన్ని అధిరాజు ఇంద్రవర్మ పరిపాలించాడు. విష్ణుకుండిన రాజైన ఇంద్రభట్టారక వర్మ ఇతని ప్రత్యర్థి. ఈ ఇంద్రభట్టారకవర్మ యొక్క సామంతులను అధిరాజు ఇంద్రవర్మ చేరదీసి, వారి సహకారంతో ఇంద్రభట్టారక వర్మను యుద్ధములో చంపివేశాడు. ఆ కశితో విష్ణు కుండినులకూ, కళింగ రాజులకూ సహజమైన వైరం ఉండేది, గనుక విష్ణుకుండినులు తరచుగా కళింగ రాజ్య రాజధానీ నగరమైన దంతపురం మీదికి దండెత్తేవారు. వీరుగాక కొన్యాడ (కొన్యాడ అనే పేరు 'కొండగోడ'కు రూపాంతరము) రాజులు కూడా దంతపురము పైకి తరచుగా దండెత్తేవారు. ఈ కొన్యాడ రాజులు 'శైలోద్భవులు' అనబడేవారు. మహాకోసల పరిపాలకులైన సోమవంశీయులు కూడా దంతపురము పైకి తరచుగా దండెత్తేవారు.

( ఈ సందర్భంగా చాళుక్య రాజ్య రాజధానీ నగరం గురించి చెప్పవలసి వస్తున్నది. చాళుక్య రాజైన విష్ణు వర్ధనుడు తన రాజధానీ నగరమైన వేంగి నగరము సమతల మైదానముగా ఉండి, శత్రువుల దాడులకు అనువుగా నుండుట వలన గోదావరి నదికి ఉత్తర తీరంలో రాజమహేంద్రవరము (రాజమండ్రి) నిర్మించి, దానిని తన రాజధానీ నగరంగా చేసుకున్నాడు. అదే విధంగా) కళింగ రాజులు విష్ణుకుండిన, కొన్యాడ, మహాకోసల రాజుల బారినుండి రాజధానీ నగరమైన దంతపురాన్ని కాపాడుకోవడం ఇబ్బంది కలుగుతున్న కారణంగా దంతకోటకు తూర్పు దిశలో ప్రవహిస్తున్న వంశధార నదికి ఆవలి ఒడ్డున శ్రీముఖలింగము దగ్గర కళింగ నగరాన్ని నిర్మించి అచ్చటికి వారి రాజధానీ నగరాన్ని తరలించారు. ఈ కళింగ నగర నిర్మాణం క్రీ॥శ॥ 570-580 మధ్యకాలంలో జరిగింది.

7వ, శతాబ్దములో కళింగదేశములో వైదిక ధర్మోద్ధరణ జరిగింది కళింగరాజులు పూర్వగాంగులు లేక తూర్పు గాంగులనబడ్డారు. వీరు మొదట శైవ మతస్థులు. తరువాత వీరు వైష్ణవ మతస్థులయ్యారు. శ్రీముఖలింగములోని దేవాలయములు, శ్రీకూర్మంలోని దేవాలయములు, పూరీ లోని శ్రీ జగన్నాథ దేవాలయం, శ్రీకాకుళం సమీపంలోని అరసవిల్లిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయం, ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్రములో నున్న భువనేశ్వర్‌లోని దేవాలయములు, కోణార్క్‌లోని సూర్యదేవాలయము కళింగరాజులు నిర్మించినవే. క్రీ॥శ॥ 676 మొదలు 688 వరకు కళింగ రాజ్యాన్ని పరిపాలించిన దేవేంద్రవర్మ అనేక దేవాలయములను నిర్మింపజేశాడు. ఈతని మనుమని పేరు కూడా దేవేంద్రవర్మయే. ఈ మనుమడు తన తాతగారి కీర్తిని నిలపడానికి అనేక శాసనములను వ్రాయించాడు. ఆ శాసనములే ఆనాటి చరిత్రకు ఆధారము. కళింగరాజులు కళింగదేశాన్ని సుమారు 900 ఏండ్లు పరిపాలించారు. అంత సుదీర్ఘకాలం పరిపాలించిన రాజులు మన దేశంలోనే కాదు ప్రపంచ చరిత్రలో కనిపించరు- కళింగరాజులు తప్ప. వీరిలో గుణమహార్ణవుడు, కామార్ణవుడు, వజ్రహస్తుడు, నందివర్మ, దేవేంద్రవర్మ, రాజేంద్రవర్మ, అనంతవర్మ, భూపేంద్రవర్మ, యశోవర్మ, లక్ష్మణసేన శశాంక నరేంద్ర గుప్త, శ్రీహర్షగుణ మహార్ణవుడు; గుండ మహారాజు, ఇమ్మడి కామార్ణవుడు, గుండ మహాపతి, ముమ్మడి కామర్ణవుడు, ఇమ్మడి వజ్రహస్తదేవుడు, రాజరాజు ముఖ్యులని క్రీ॥శ॥ 1078 నాటి చోళగంగు శాసనము వలన తెలుస్తున్నది.

కళింగ రాజులు తమ రాజధానీ నగరాన్ని దంతపురం నుండి కళింగ నగరానికి మార్చినప్పటికీ కొంత సైన్యాన్ని దంతపురంలో ఉంచారు. క్రీ॥వ॥ 1098లో చోళసైన్యం దంతపురంపై దండెత్తి, ఈ పూర్వ రాజధానీ నగరాన్ని నేలమట్టం చేశాయి. గాని ఈ సైన్యం వంశధార నదిని దాటి నూతన రాజధానీ నగరమైన కళింగనగరాన్ని ముట్టడించి హస్తగతం చేసుకోలేకపోయింది. గనుక కళింగరాజు, తన అంతఃపుర స్త్రీలు, కొందరు ప్రధాన రాజోద్యోగులూ, కొంత సైన్యం కూడా సురక్షితంగా ఉండగలిగారు. కళింగరాజ్యం చోళరాజుల హస్తగతం కాలేదు. ప్రస్తుత కళింగ పట్నం, శ్రీకాకుళం కూడా కళింగరాజులు రాజధానీ నగరములుగా ఉండేవని ప్రఖ్యాత చరిత్రకారులైన కన్నింగ్‌హామ్, ప్లినీలు వ్రాశారు. ఖారవేలుని పరిపాలనా కాలంలో కళింగరాజులు వారి రాజధానీ నగరాన్ని ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్రం రాజధానీ నగరమైన భువనేశ్వర్ సమీపాన ఉండిన 'శిశుపాల్‌ఘర్'కు మార్చారు.

క్రీ॥శ॥ 1073లో లంకాధిపతిగా పట్టాభిషిక్తుడైన విజయబాహుని భార్యలలో 'త్రిలోక సుందరి' యనునామె కళింగరాజు కుమార్తె. క్రీ॥శ॥ 12వ, శతాబ్దములో సింహళాన్ని కళింగరాజులు పరిపాలించారు.

క్రీ॥శ॥ 1299-1300 మధ్యకాలంలో కళింగరాజైన నాల్గవ నరసింహుని పరిపాలనా కాలంలో కళింగరాజ్య పతనం ప్రారంభమైంది. నరసింహుని మరణానంతరం అతని కుమారుడు నాల్గవ వీరభానుదేవుడు సింహాసనాన్ని అధిష్ఠించాడు.



Scanned by CamScanner

కళింగమునకు దక్షిణంగా కొండవీటి మన్నీలు, తెలంగాణములో రేచర్ల పద్మ వెలమ నాయకులు, గుల్బర్గలో బ్రహ్మని సుల్తానులు, ప్రబలులయ్యారు. వీరంతా కళింగదేశంపై తరచుగా దండెత్త నారంభించారు. రేచర్ల పద్మవెలమ నాయకులలో నొకడైన అనవేతా నాయకుడు నాల్గవ నర్సింహుని ఓడించాడు. నాల్గవ నరసింహుడు తన కుమార్తెను అనవేతా నాయకుని మనుమడైన కుమారాన్నపోతానేనికి యిచ్చి, సంధి చేసుకున్నాడు. గాని అనవేతా నాయకుని కుమారుడైన కుమార సింగమనాయుడు కళింగముపై దండెత్తి కొంత భాగాన్ని తన రాజ్యంలో కలుపుకున్నాడు. క్రీ॥శ॥ 1417 లో బహమనిసుల్తాను ఫిరోజ్‌షా యున్నూ, క్రీ॥శ॥ 1421లో మాళవ రాజ్యాధిపతి సుల్తాన్ హూషింగ్ ఘోరీయున్నూ కళింగరాజ్యంపైకి దండెత్తి, అనేక ఏనుగులను ఎత్తుకొనిపోయారు. హంపీ విజయనగరం రాజు రెండవ దేవరాయలు ఈ రాజ్యంపై దండెత్తి కొంత భాగాన్ని ఆక్రమించుకున్నాడు. రాజమహేంద్రవరం రాజ్యాధిపతులు వేమారెడ్డి, వీరభద్రారెడ్డి సింహాచలం ప్రాంతం వశపరచుకున్నారు. అప్పటికే వీరభానుదేవుని సింహాసనాన్ని తన మంత్రులలో నొకడైన కపిలేశ్వర గజపతి ఆక్రమించేశాడు. ఆ విధంగా రాజ్యభ్రష్టుడైన వీరభానుదేవుడు గుడారి ప్రాంతము చేరి శేష జీవితాన్ని గడిపాడు.

పైని చెప్పినట్టు సుమారు 888 సంవత్సరముల క్రితం అనగా క్రీ॥శ॥ 1098లో చోళ సైన్యములచే ముట్టడింపబడి నేలమట్టమైన 'దంతకోట' గురించి మరికొంత చెప్పవలసి ఉన్నది. ఇది శ్రీకాకుళం జిల్లా, సరుబుజ్జిలి రెవెన్యూ మండలములో చేరియున్న పురుషోత్తపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నది. రొట్టవలస, రావివలస, పాలవలస, చిన్నపాలెం, పెద్దపాలెం, కొండవలస, మునగ వలస గ్రామముల మధ్య నున్నదీ శిథిలమైన దంతకోట. ఈనాడు ఈ కోట 'దంతవరపు కోట'గా పిలువబడుతున్నది. ఇది దంతవక్త్రుని కోట యని భావింపబడుతున్నది. సుమారు 1500 ఏండ్ల క్రింత నిరింపబడిన మట్టి ప్రాకారం ఈనాటికీ నిలిచి ఉన్నది. ఆనాటి కోట దుర్గ శ్యామలాదేవి విగ్రహం ఈనాడు 'సామ్మాలమ్మ'గా పిలువబడుతూ, ఆరాధింపబడుతున్నది. గోకర్ణస్వామి, మధుకేశ్వరస్వామి యను రెండు శివలింగములు ఉన్నాయి. మరికొన్ని విగ్రహములు కూడా ఎండకు ఎండి, వానలో తడుస్తూ గత 888 ఏండ్లుగా నిలిచి ఉన్నాయి. పురావస్తుశాఖ వీటిని పదిలపరచే ప్రయత్నం చేయలేదు.

రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులలో ఈ పురాతన కోటలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉండేది. ఎందుకనో ఆ ప్రయత్నం విరమించి, బొబ్బిలి సమీపంలోని బాడంగి యొద్ద విమానాశ్రయాన్ని నిర్మించారు. అది పూర్తి అయ్యేటప్పటికి యుద్ధ విరమణ జరగడంతో ఆ విమానాశ్రయం నిష్ప్రయోజనమై ఆహార సంస్థ గిడ్డంగిగా ఉపయోగపడుతున్నదిప్పుడు.

Scanned by CamScanner

# కళింగ రాజ్యములో శిష్టకరణములు

కళింగరాజులు ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు వచ్చినపుడు తమతో గౌడదేశపు కాయస్తులను తీసుకొని వచ్చారు. రాజనీతి, విలువిద్యలలో ప్రవీణులై, భుజబలము, సాహసము గల వీరులు వారికి అవసరము గదా!

సముద్రగుప్తుడు, అశోకుడు కళింగదేశముపై దండెత్తినపుడు, కొన్యాడ, మహాకోసల మున్నగు రాజులు అనేక పర్యాయములు దంతకోటపైకి దండెత్తినపుడూ కళింగసైన్యంలో అధిక సంఖ్యాకులు మరణించినపుడు కళింగరాజులు మరి కొందరు కాయస్త వీరులను వంగదేశము నుండి రప్పించారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నొక జిల్లా కేంద్రముగా ఉన్న సిల్‌హాట్ (SYLHOT)నుండి కొందరుకాయస్త వీరులు వచ్చినట్టు ఆనాటి శాసనముల వలన తెలుస్తున్నది.

6వ, శతాబ్దములో చాళుక్యుల పరిపాలనా కాలంలో కన్నడ దేశీయులు కొందరు ఆంధ్ర ప్రాంతానికి వచ్చి, సైనికులుగా, రాజోద్యోగులుగా మరికొందరు వర్తకులుగా స్థిరపడ్డారు. అదే విధంగా వంగదేశ కాయస్తులు కళింగ రాజుల యొద్ద శాసనములను వ్రాసే ఉద్యోగులుగా, సైనికోద్యోగులుగా, ఇతర రాజోద్యోగులుగా చేరారు.

'శిష్టి' అంటే రాజ శాసనము. 'కరణము' అంటే వ్రాసేవాడు. రాజ శాసనములను వ్రాసే శిష్ట కాయస్తులను శిష్టి కరణములన్నారు. అది 'శిష్ట కరణములు'గా రూపాంతరం చెందింది. 'శిష్టులు' అంటే ఆర్యులు, సత్ప్రవర్త గల వారని కూడా అర్థాలు ఉన్నాయి. మరికొందరు 'సృష్టి కరణములు ' అని వ్రాసుకున్నారు. శ్రీ మన్మహా మహోపాధ్యాయులైన శ్రీ పరవస్తు వేంకట రంగాచార్యులయ్య వారిచే రచింపబడిన వేదనారాయణ కథాసుధారసము' పీఠికలో సృష్టికరణముల యుత్పత్తి క్రమరూపకంబుల గూర్చి వ్రాయబడినది ఆనాటి తెలుగు శైలిలో యథాతథంగా ఈ క్రింద వ్రాస్తున్నాను.

"శ్రీమంతుడగు వేదనారాయణుని పైకి, మంత్రియగు చిత్రగుప్తుని దోడ్కొని యతనితో యుద్ధము సేయ నప్పుడయ్యమునికి, చిత్రగుప్తునికిని, మీ రిరువురు ధరణిని నరులుగా బుట్టుండని శాపంబిచ్చిన చిత్రగుప్తుండు, భయభ్రాంతుడై స్వామి, నిరపరాధినగు నన్ను కరుణింపుమని ప్రార్థింపగా చంద్రగుప్త పురంబున సుమతియను పేరిట నుద్భవంబంది ఉళ కన్యాదానంబులు జేసితివేని శాప విముక్తుండవై నిజ స్థానంబున కరుగుదువని వరమియ్యనట్లు, చంద్రాపురంబున జన్మించి పింమట నా సుమతి పుత్రులకు, దుర్వాస, సముద్రుల వలన సంభవించిన శాప విముక్తి కొఱకు ధవళగిరికి బోయి తపోమహాత్మ్యంబు వలన సాక్షాత్కరించిన శ్రీమన్నారాయణ కరుణా కటాక్ష వీక్షణంబులచే శాపగతిబోయి బ్రాహ్మణులె గాన, వేద పఠనాధికారంబున వేదోక్తము నుపనయన వివాహములును, కర్మఁ సంగతులనెడ శర్మ సొజ్జదగి, గణిత శాస్త్ర ప్రావీణ్యంబును గలిగి శంఖ చక్రాంకితభుజులై శ్రీమన్నారాయణ పాదారవింద శేవాపరులై, భాగవత పూజసంబులు జేయుచు సృష్టికి సాధనమైన వారుగా సృష్టి కరణాభిధానులై యాచంద్రార్కంబుగా వర్థిల్లుచుందురని చక్రధరుండానతిచ్చి యంతర్హితుండయ్యె".

"వేద నారాయణ కథా సుధారసము"లో చెప్పబడిన గాథను బట్టియే కొందరు 'సృష్టికరణములు' అని వ్రాసుకుంటున్నారని నా యభిప్రాయము.

కళింగ రాజుల యొద్ద శిష్టకరణములు రాజ శాసనములను వ్రాసే ఉద్యోగములలోవంశపారంపర్యంగా ఉండేవారని ఆనాటి శాసనములను వ్రాసిన వారి పేర్లను బట్టి అర్థమౌతున్నది. వారు భానుచంద్రుడు, అతని కుమారుడు విజయచంద్రుడు, అతని కుమారుడు ఆదిత్యమంచి, ఈతని కుమారుడు ఖండి చంద్రుడు, ఖండి చంద్రుని కుమారుడు సర్వచంద్రుడు, ధర్మచంద్రుని కుమారుడు శాంబపురంలో ఉపాధ్యాయునిగా ఉద్యోగము చేస్తూ శాసనములను వ్రాసేవాడు (అతని పేరు శాసనములో చెరిగిపోయి అర్థం కాలేదు) సైనికాధ్యక్షునిగా ఉండిన మాతృవరుని కుమారుడు రుద్రదత్తుడు కూడా కొన్ని శాసనములను వ్రాశాడు. బెంగాల్ (వంగదేశపు) శిష్ట కాయస్తులలో సుభాన్ చంద్రబోస్, శరత్‌చంద్ర బోస్, బంకించంద్రుడు, మొదలైన పేర్లలో 'చంద్రుడు' అన్నపేరుసర్వ సామాన్యం. పైని పేర్కొన్న శిష్ట కరణముల పేర్లలో చంద్రుడు పేరుగలవారే ఎక్కువ సంఖ్యలో ఉండటానికి కారణం వీరంతా వంగదేశము నుండి వచ్చినవారు కావడం.

శ్లో॥ గౌడ విప్రులగుచు ఘనరాచకార్య ని
ర్వాహకత్వ నిపుణ వైభవమున
శిష్టులై చరింప శిష్టకరణములని
వాడుచుందు రఖిల వసుధ జనులు.

అనే వాడుక ననుసరించి 'శిష్టి' గాక 'శిష్ట'యని వ్రాయనారంభించారు శిష్టకరణములు.

వంగదేశము నుండి కళింగరాజులచే తేబడిన శిష్ట కాయస్తులు కొందరు కళింగదేశములో ప్రధాన సైనికాధిపతులు (Chief Commandants) ఉండేవారు. గనుక వీరిని 'పట్టు నాయకులు' అన్నారు.

(కొన్ని గ్రామముల సముదాయములో ప్రధానమైన గ్రామములో గ్రామాధికారులు, అమీనాలూ ఉండేవారు. అటువంటి



Scanned by CamScanner

ప్రాధాన్యత గల గ్రామములకు 'పట్టుపురం' (ప్రధానమైన గ్రామము) అనే పేరు వచ్చినది. శ్రీకాకుళం జిల్లాలో కోట బొమ్మాళి సమీపములో నొక పట్టుపురం చావర సమీపములో నొక పట్టుపురం, బరంపురం సమీపములో నొక పట్టుపురం ఉన్నాయి.

అనాటి కళింగనగరము ఈనాటి శ్రీముఖలింగం ప్రాంతము. శ్రీముఖలింగములోని మధుకేశ్వర ఆలయము కళింగరాజులే నిర్మించారు. ఈ ఆలయములో లభించిన ఒక శిలా శాసనములో ఈ క్రింది విధంగా ఉన్నది.

"శిష్టికరణ జాతీయుడు మధురి నాయకుడు అతని భార్య గుండమ నాయకీ కళింగరాజులయొద్ద ప్రధాన సైనికాధిపతులుగా ఉండెడివారు."

(ఈ శాసనములో 'శిష్టి' యని వ్రాయబడినది 'శిష్ట' యనికాదు.) కళింగ రాజ్యములో పట్టునాయకుడిగా నుండిన శిష్ట కరణముల పేర్లన్నీ తెలియకపోయినా ఈ జాతి మహిళలు కూడా అనాడు సైనికాధిపతులుగా ఉండేవారని పై శాసనము వలన అర్థమౌతున్నది. శిష్ట కరణ జాతి వీరవనిత గుండమ నాయకి పేరును జాతిలో చాలా మంది పెట్టుకొనేవారు. ఐతే ఆ పేరు 'గున్నమ్మగా' రూపాంతరం చెందింది.

కళింగ రాజ్యంలో అనాడు ప్రధాన సైనికాధిపతులందరు శిష్టకరణ జాతీయులే గనుక శిష్ట కరణములకు పట్టునాయకులన్నారు. కళింగ దేశాన్ని రాజరాజ దేవేంద్రవర్మ పరిపాలిస్తుండిన కాలం బణపతి యను పట్టునాయకుడు వేంగిరాజును, చోళ సైన్యమును జయించాడని చరిత్ర వలన తెలుస్తున్నది. శ్రీ దుర్గ వరప్రసాద శ్రీ కరణ పతానీ అనే గతేశ్వర మహాసేనాని, అతని కుమారుడు శ్రీకరణ లింగం మహాసేనాపతి గురించి దక్షిణ భారత శాసనముల సంపుటిలోని 970 వ, శాసనములో నున్నది.

క్రీ॥శ॥ 1402-1420 మధ్యకాలంలో కొండవీటి రాజ్యాన్ని కోమటి వేమారెడ్డి పరిపాలిస్తుండగా అతని యొద్ద గజరావు తిప్పానాయకుడు అను శిష్టకరణ జాతీయుడు సైనికాధిపతిగా ఉండేవాడు.

అదే విధంగా క్రీ॥శ॥ 17 వ, శతాబ్దములో శ్రీకాకుళం తక్కు గోల్కొండ నవాబు పరిపాలనలో నుండగా షేర్ మహమ్మద్ ఖాన్ అనునాతడు ఫౌజుదారునిగా ఉండేవాడు. అతని పేరనే శ్రీకాకుళం సమీపంలో షేర్ మహమ్మద్‌పురం వెలసింది. ఈ షేర్ మహమ్మద్ ఖాన్ హిందువుల తిరుగుబాటును అణచివేయలేకపోయాడు. అప్పుడు గోల్కొండ నవాబులు పట్టునాయకుడు నారాయణ దబీరు అను సైనికాధిపతిని శ్రీకాకుళం పంపారు. ఈ నారాయణ దబీరు సంతతివారే జలుమూరు దబీరులు. (ఈ నారాయణ దబీరు సైనికాధిపతిగా గాక మంత్రిగా ఉండేవాడని కొందరు చరిత్ర కారులు వ్రాశారు.). మహారాష్ట్ర భాషలో 'దబీరు' అంటే మంత్రి అని అర్థము.

చరిత్ర పుటలలో ఎక్కని పట్టునాయకులింకెందరో! కాలక్రమేణా 'పట్టునాయకులు' పట్నాయకులు, పాఠనాయకులుగా రూపాంతరం చెందింది. ఈ బిరుదునకు సరియైన అర్థము తెలియక పలురకాలుగా అర్థములను చెప్పారు కవులు. రాజులకు పట్టాభిషేకం జరిగేటప్పుడు పట్టు కిరీటాన్ని ధరింపజేసేవారు గనుక 'పట్టునాయకులు' అన్నారని కొందరు పురాణములలో వ్రాశారు. 'పాఠ్' అంటే చదువు. విద్యా గురువులు గనుక పాఠ్ నాయకులని కొందరు వ్రాశారు. గురువులు నాయకులెలాగౌతారు?

కళింగ రాజ్యంలో అక్షపటలకునిగా నుండిన సూరపోతు అను శిష్టకరణము ఒక మహావిద్యాలయాన్ని స్థాపించాడంటే ఆశ్చర్యపోనవసరం లేదు. అనంతపురం జిల్లాలో నున్న లేపాక్షిలో నేటికినీ నిలచియున్న వీరభద్రేశ్వర ఆలయాన్ని నిర్మించిన విరూపన్న విజయనగర సామ్రాజ్యములో శ్రీకృష్ణ దేవరాయలు యొద్దనూ, అచ్యుత రాయలు యొద్దనూ ఒక చిరు ఉద్యోగి కూడా! ఈ దేవాలయంలో మంటపము, మహా మంటపమూ, కళ్యాణ మంటపము, ఎంతో రమణీయంగా, విశాలంగా ఉంటాయి. మహా మంటపము 66 స్థంభాలపైనిలిచి ఉన్నది. ఈ స్థంభాలపై గాయక, గాయకీమణుల చిత్రములు అత్యంత మనోహరంగా మలచబడ్డాయి. ఈ మంటపం పై కప్పు లోపలి భాగంలో పురాణేతిహాసములోని కథా చిత్రములు చిత్రింపబడ్డాయి. ఇంత చక్కని దేవాలయాన్ని నిర్మించబడడానికి ఎంత పైకము ఖర్చు అయి వుంటుందో ఊహింపగలమా? ఒక చిరు ఉద్యోగి అంతటి ఆలయాన్ని నిర్మించగలిగాడు కదా!

ఉత్తర హిందూ దేశంలో తక్షశిల, ఉజ్జయినిలలో విశ్వ విద్యాలయములు పురాతన మైనవి. క్రీ॥శ॥ 200 ప్రాంతంలో దక్షిణ హిందూ దేశంలో నాగార్జున విశ్వ విద్యాలయం వెలిసింది. వీటన్నిటికంటె నలందా విశ్వ విద్యాలయం చాల పెద్దది. 5 వ, శతాబ్దములో గుప్త రాజులలో కడపటివాడైన బాలాదిత్యుడు దీనిని స్థాపించాడు. ఆ తరువాత హర్షవర్ధనుడు దీనిని చాలా అభివృద్ధి చేశాడు. ఇది అంతర్జాతీయ విశ్వ విద్యాలయంగా రూపొందింది. ఈ విశ్వ విద్యాలయంలో ఎనిమిది కళాశాలలు ఉండేవట. వాటిలో సుమారు పదివేల విద్యార్థుల విద్య నభ్యశించేవారట. చైనా, కొరియా, జావా, సుమిత్ర, సింహళము, మధ్య ఆసియా మొదలైన విదేశాల నుండి కూడా విద్యార్థులు వచ్చి విద్య నభ్యశించేవారట.

అటువంటి అంతర్జాతీయ విశ్వ విద్యాలయాన్ని కళింగ దేశంలో స్థాపించాలనే ఆలోచన కళింగ రాజులకు కలుగలేదు గాని వారి యొద్ద చిరు ఉద్యోగిగా నుండిన శిష్ట కరణ జాతీయుడు సూరపోతు అనునాతనికి కలగడం విద్యయందు తనకు ఉండిన అసక్తిని చాటుతున్నది. సూరపోతుచే స్థాపింపబడిన ఈ విశ్వవిద్యాలయంలో కణ్వశ్రీ వంటి బౌద్ధ పండితులు కూడా విద్యనభ్యసించారంటే అందుకు కారణం ఈ విశ్వ విద్యాలయంలో చతుర్వేదములు, పురాణములు, పురాణేతిహాసములు, బౌద్ధ



Scanned by CamScanner

తత్వ శాస్త్రము, అర్థశాస్త్రము, సంఖ్యా, వైశేషిక, యోగ, తర్క, మీమాంస మొదలుగాగల దర్శన శాస్త్రములు, ఉపనిషత్తులు మొదలైనవి బోధింపబడుతూ ఉండేవి గనుక. ఈ విశ్వ విద్యాలయం కూడా విశ్వ విఖ్యాతి ఆర్జించి చైనా, సింహాళము వంటి విదేశీయులను కూడా ఆకర్షించింది.

ఈ విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు ఉచిత, భోజన, వసతి సౌకర్యములను కల్పించాడట సూరపోతు. వేసవి కాలంలో పాదచారులకై చలివేంద్రముల నేర్పాటు చేశాడట. వాటి నిర్వహణకై కొంత భూదానముచేశాడట. అంతేకాదు ప్రజల స్నానాదులకై ఒక చెరువును త్రవ్వించడానికి కూడా కొంత భూమిని దానంగా యిచ్చాడట. అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి వారి దేవాలయం గోడలలో లభించిన ఒక శిలా శాసనములో ఈ వివరాలన్నీ ఉన్నాయి.

కళింగ రాజ్యములో సైనికోద్యోగులుగా, రాజ వ్యవహారములు చూచే రాజోద్యోగులుగా పనిచేసిన శిష్టకరణముల సంఖ్య చెప్ప నలవి కాదు.

ఆనాడు కళింగ రాజ్యములో అడుగిడితే మహాపాపమని భావించేవారు దక్షిణాది బ్రాహ్మణులు. కళింగ రాజ్యములో వైదిక కర్మలను చేయించే బ్రాహ్మణులు లేక కాయస్తులే (శిష్ట కరణములు) వైదిక కర్మలను చేయించేవారు. క్షత్రియులైనప్పటికీ వైదిక కర్మలను చేయించేవారు గనుక వీరు బ్రాహ్మణులుగా పిలువబడేవారు. వీరు గౌడ దేశము నుండి వచ్చిన శిష్ట కాయస్తులు గనుక వీరు గౌడ బ్రాహ్మణులనబడ్డారు.

ఆనాడు శిష్ట కరణములే గాక మరికొన్ని జాతుల వారు కూడా అగ్రకులాల ఆచార వ్యవహారాలను అనుకరించినట్లు తోస్తున్నది. అందుకే సమాజ శాస్త్ర పండితుడైన శ్రీ ఎమ్. ఎన్. శ్రీనివాస్‌గారు వ్రాసిన 'రెలిజిన్ ఎండ్ సొసైటీ ఎమాంగ్ కూర్గ్' అనే గ్రంథములో సంస్కరణీ ప్రక్రియ (Sanskritization) గురించి ఈ క్రింది విధంగా వ్రాశారు.

"దిగువ కులాలకు చెందిన హిందువులు కొందరూ, ఆదిమ తెగలవారు కూడా వారి వారి కులపరమైన కర్మ కాండలలో నైతేనేమి, ఆచార వ్యవహారములలో నైతేనేమి మార్పును తెచ్చి, అగ్రకులాల వారి ఆచార వ్యవహారములను అనుకరించారు."

ఆనాటి శిష్టకరణములకు నిరుద్యోగ సమస్య లేదనిపిస్తుంది. రాజోద్యోగములలో వీరికే ప్రాధాన్యత ఉండేది. ఆనాటికి కాళింగులు, కాపుల వంటి శూద్రులకు విద్యయందాసక్తి ఉండేది కాదు. ఆ కారణంగా రాజోద్యోగములకు అనర్హులు కూడా! శిష్ట కరణములు రాజోద్యోగములుచేస్తూ, వైదిక కర్మలను చేయడం కష్టంగా ఉండేది. గనుక ఆంధ్ర బ్రాహ్మణులను కళింగ రాజ్యమునకు తెచ్చి, రాజుచే వారికి అగ్రహారములూ, భూములు, ఇండ్లు, పశుసంపదలు యిప్పించి వైదిక కర్మలను అప్పగించారు. ఆ విధంగా శిష్టకరణములు వైదిక కర్మలు చేయించడం అనే కులవృత్తికి స్వస్తి చెప్పారు.

కళింగదేశం ఉత్తరాన మహానది (ఒరిస్సా రాష్ట్రములోని కటకం పట్టణం) మొదలు దక్షిణాన గోదావరి నది (తూర్పు గోదావరి జిల్లాలోని రాజమండ్రి పట్టణం) వరకు విస్తరించి ఉండేది. గనుక శిష్టకరణములు రాజోద్యోగులుగా కళింగ రాజ్యమందంతటా విస్తరించారు. ఈనాటికీ వీరు ఒరిస్సా రాష్ట్రములోని కటక్, పూరీ, కొరాపుట్ జిల్లాలలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలోనూ స్థిర నివాసములేర్పరచుకొని ఉన్నారు.

కళింగరాజుల రాజధానీ నగరములుగా ఉండిన దంతపురం, కళింగనగరం, కళింగపట్నం, శ్రీకాకుళం - ఈ నాలుగూ ప్రస్తుత శ్రీకాకుళం జిల్లాలోనే ఉండడం వలన శిష్టకరణముల జనాభా శ్రీకాకుళం జిల్లాలోనే అధికం. ఖారవేలుని పరిపాలనా కాలంలో ప్రస్తుత ఒరిస్సా రాష్ట్రములోని 'శిశుపాల్‌ఘర్' రాజధానీ నగరమైన తరువాత శిష్టకరణములు అధిక సంఖ్యలో ఆ ప్రాంతానికి తరలిపోయి స్థిరనివాసము లేర్పరచుకున్నారు. ఆ ప్రాంతపు వేష, భాషలతో బాటు ఆచార, వ్యవహారములను అలవరచుకున్నారు.

Scanned by CamScanner

# గజపతి రాజుల యొద్దనూ, గోల్కొండ నవాబుల యొద్దనూ ఉన్నతోద్యోగములను చేసిన శిష్టకరణములు

క్రీ॥శ॥ 1474 లో కళింగరాజుల పరిపాలన అంతమైనదని, గజపతి రాజుల పరిపాలన ప్రారంభమైనదని [illegible] వ్రాశాను. ఈ ప్రాంతాన్ని గజపతిరాజైన ప్రతాపరుద్ర గజపతి పరిపాలిస్తుండగా క్రీ॥శ॥ 1513లో శ్రీకృష్ణ దేవరాయలు ఈ రాజ్యంపైకి దండెత్తాడు. ప్రతాపరుద్ర గజపతి ఓడిపోయాడు. ప్రతాపరుద్ర గజపతి తన కుమార్తెను రాయలకు యిచ్చి, సంధి చేసుకున్నాడు. ఈ తరువాత కాలంలో అస్థిరత్వ కారణంగా కళింగ రాజ్యం ముక్కలైంది. అనేక చిన్న చిన్న రాజ్యాలు ఏర్పడ్డాయి. ఒడ్డె రాజులు జయపురం, పాచిపెంట, సాలూరు, రామభద్రపురం, బొబ్బిలి, పార్వతీపురం, మేరంగి, కురుపాం, పాలకొండ మొదలైన ప్రాంతాలను పరిపాలించేవారు. ఈ చిన్న చిన్న రాజ్యాలన్నీ కలిసి నందాపురం రాజ్యమనబడేది. పర్లాఖిమిడి, మందస, టెక్కలి ప్రాంతాలను గజపతిరాజులు పాలించేవారు. సోంపేట, ఇచ్ఛాపురం ప్రాంతాలను 'పాత్రులు' పాలించేవారు. శ్రీకాకుళం, బొంతలకోడూరు ప్రాంతాలు మహమ్మదీయుల పాలనలో ఉండేవి. చీపురుపల్లి ప్రాంతం కమ్మవీరుల పాలనలో ఉండేవి. కోటబొమ్మాళి, జలుమూరు, ప్రాంతాలు శిష్టకరణములు పాలనలో ఉండేవి. ఈ విధంగా పూర్వ కళింగరాజ్యం ముక్కలై చిన్న చిన్న రాజ్యాలు ఏర్పడ్డాయి.

శ్రీకాకుళం తక్కు అనబడే శ్రీకాకుళం, సర్కారును క్రీ॥శ॥ 1520-22 ప్రాంతములో గోల్కొండ నవాబు వశపరచుకున్నాడు. గాని వడ్డెరాజులు మహమ్మదీయుల పరిపాలనను కొనసాగనీయలేదు. గనుక 50 ఏండ్ల తరువాత అంటే క్రీ.శ. 1571లో కుతబ్‌షా తిరిగి ఈ ప్రాంతాన్ని వశపరచుకున్నాడు.

17 వ, శతాబ్దము నాటికి విశాఖపట్నం, గంజాం జిల్లాలలో 22 జమీందారీలు ఉండేవి. వాటిలో విజయనగరం, బొబ్బిలి, పర్లాఖిమిడి జమీందారీలు పెద్దవి. మిగిలిన 19 జమీందారీలు చిన్నవి.

శ్రీకాకుళం తక్కు గోల్కొండ నవాబుల పరిపాలనలో ఉండగా ఈ సర్కారుకు షేర్ మహమ్మద్ ఖాన్ సాహెబ్ ఫౌజుదారుగా ఉండేవాడని ఇది వరకే వ్రాశాను. షేర్ మహమ్మద్ ఖాన్ తరువాత శ్రీకాకుళం తక్కుకి ఫౌజుదారుగా ఒక హిందువుడు, శిష్ట కరణ జాతీయుడు అయిన కుప్పిలి కూర్మయ్య పట్నాయక్ నియమింపబడ్డాడు. ఈతని తరువాత తిరిగి ఒక మహమ్మదీయుడు జఫరల్లీ ఖాన్ అనునాతడు ఫౌజుదారు అయ్యాడు. ఈతని కాలంలోనే క్రీ॥శ॥ 1743లో విజయనగరం రాజు శ్రీకాకుళంపై దండెత్తి, వశపరచుకున్నాడు. గాని అదే సంవత్సరం ఫ్రెంచివారు ఈ ప్రాంతాన్ని దత్తమండలంగా విజయనగరం రాజు నుండి పొందారు. క్రీ॥శ॥ 1753 నాటికి మాడుగుల, అనకాపల్లి, శృంగవరపుకోట, కలహండి, గుడారి, బొబ్బిలి, పాలకొండ, చీపురుపల్లి, రామచంద్రపురం, కురుపాం, మేరంగి, పార్వతీపురం, చెముడు, సంగాం, సాలూరు, పాచిపెంట, విజయనగరం, మక్కువ, పర్లాఖిమిడి, మందస, టెక్కలి, నందిగాం, మేరంగి, సిర్లకోట, బుడారిసింగి, చీకటి మొదలైన అనేక సంస్థానములు ఉండేవి. క్రీ॥శ॥ 1769లో ఆంగ్లేయుల పరిపాలన ప్రారంభమైంది. గాని క్రీ॥శ॥ 1832లో జాన్ రస్సెల్ గవర్నరుగా నియమింపబడిన తరువాతనే ఈ ప్రాంతపు జమీందారులు ఆంగ్లేయులపై తిరుగుబాటు విరమించారు.

ఈ జమీందారుల పరిపాలనా కాలంలో కూడా శిష్ట కరణములు అమాత్యులుగా, సైనికాధిపతులుగా, కోశాధిపతులుగా, పీఠాధిపతులుగా, మఠాధిపతులుగా, ధర్మ కర్తలుగా, రాచకార్య నిర్వాహకులుగా, ఉపాధ్యాయులుగా, గ్రామ కరణములుగా రాజోద్యోగములను చేస్తూ గౌరవంగా ఆర్థిక యిబ్బందులకు గురి కాకుండా బ్రతికారు.

13 వ, శతాబ్దములో కన్నడ రాష్ట్రములో కొంత భాగం, మైసూరు రాష్ట్రంలో కొంత భాగం కలసి 'అరగ మలెహ' అనే రాజ్యంగా ఉండేది. ఈ రాజ్యాన్ని బుక్కరాయలు సోదరుడైన మారభూపతి పరిపాలించేవాడు. అతని యొద్ద మాధవమంత్రి యను శిష్టకరణము అమాత్యునిగా ఉండేవాడు. ఈ మాధవమంత్రి, తండ్రి చౌడప్ప దీనిని బట్టి కన్నడ దేశంలో కూడా శిష్టకరణములు స్థిరపడ్డారని అర్థమౌతున్నది. కన్నడ, మైసూరు, రాష్ట్రములలో మంత్రి పదవుల నలంకరించిన శిష్ట కరణములు 'దబీరులు' అనబడ్డారు. కన్నడ భాషలో 'దబీరులు' అంటే అమాత్యులని అర్థము. పారశీక భాషలో 'దబీరులు' అంటే చక్కగా వ్రాసేవారని అర్థము. మంత్రి పదవుల నలంకరించిన శిష్ట కరణములు 'దబీరు' అనే గౌరవనామాన్ని తమ ఇంటి పేరుగా పెట్టుకున్నారు.

కళింగ రాజ్యములోనూ, ఆ తరువాత గజపతి రాజుల యొద్దనూ మంత్రిపదవుల నలంకరించిన శిష్ట కరణములందరి వివరములు లభ్యం కాలేదు. గాని 17 వ, శతాబ్దములో గజపతి రాజుల యొద్ద వివిధ సంస్థానములలో మంత్రి పదవుల నలంకరించిన శిష్ట కరణముల పేర్లను కొన్నింటిని కీ॥శే॥ కుప్పిలి కృష్ణమూర్తి కవిగారు వ్రాసిన 'శ్రీ ఉత్కళ విప్రవంశ ప్రదీపిక'లో తెలియజేసి యున్నారు. వాటిని ఈ దిగువ వ్రాస్తున్నాను.

1) మాడుగుల: శ్రీ చక్రధర మహంతి లింగయ్య

2) అనకాపల్లి: శ్రీ శేఖరమహంతి ఆనందపట్నాయక్



Scanned by CamScanner

3.) శృంగవరపు కోట: శ్రీ పాత్రునిమహంతి కృష్ణమహంతి

4) విజయనగరం: శ్రీ పక్కి వెంకటరావు పట్నాయక్

5) చీపురుపల్లి: శ్రీ కుప్పిలి దాలయ్య పట్నాయక్

6) సాలూరు: శ్రీ పక్కి లక్ష్మీ నరసయ్య

7) బొబ్బిలి: శ్రీ పట్నాయకుని రామయ్య

8) పాచిపెంట: శ్రీ త్యాడ చిట్టెయ్య

9) చెముడు: శ్రీ డొంకాడ బలరామయ్య

10) మక్కువ: శ్రీ భోగిల వెంకయ్య పట్నాయక్ మరియు శ్రీ మక్కువ నీలయ్య పట్నాయక్

11) పార్వతీపురం: శ్రీ పాత్రేరు అప్పయ్య పట్నాయక్

12) మేరంగి: శ్రీ బెహరా దాలయ్య పట్నాయక్.

13) జయపురం: శ్రీ బెహరా రాధాకృష్ణ మరియు శ్రీ పతన నాయకుని గోపీనాధ పట్నాయక్

14) కురుపాం: శ్రీ నడుకూరు రంగనాయకులు

15) సిర్లంకోట: శ్రీ పక్కి వెంకటరావు పట్నాయక్ (విజయనగరం కూడా)

16) కోట బొమ్మాళి! శ్రీ ఎల్లు మహంతి పరశురాం పాత్రో

17) సంగాం వలస: శ్రీ మక్కువ రామస్వామి పట్నాయక్.

ఈ మంత్రులను 'దివాన్' లనేవారు.

మదరాసులోని 'ఓరియంటల్ లైబ్రరీ'లో లభించిన గంజాం జిల్లా రిపోర్టరులో శ్రీ మల్లయ్య వ్రాసిన చరిత్రను బట్టి పురుషోత్తమ గజపతి కోట బొమ్మాళి సంస్థానములో ఈ క్రింది శిష్ట కరణములను వివిధ రాజోద్యోగములలో నియమించాడని స్పష్టమౌతున్నది.

మజుందారుగా శ్రీ ఉపేంద్ర పట్నాయకుని, మంత్రి (దివాన్)గా శ్రీ నాగేశ్వర పాత్రుడిని, అంచనాల అధికారిగా శ్రీమణిపాత్రుడిని, సేనాధ్యక్షునిగా శ్రీ బుధ చౌదరిని, ఖజానా అధికారిగా శ్రీ సదాశివుని నియమించడట. వీరిని నియమించేటప్పటికి కోట బొమ్మాళి సంస్థాన ప్రధానిగా నుండిన శిష్టకరణము శ్రీ రఘుపాత్రుడు. ఈతని వంశము వారే తమ యింటిపేరును రఘుపాత్రునిగా పెట్టుకున్నారు. పురుషోత్తమ గజపతి యొద్ద సామంత రాజులుగా కోట బొమ్మాళి పరిపాలకులుగా శిష్ట కరణములు ఉండేవారు.

నందాపురం (జయపురం) సంస్థానములో శిష్టకరణము శ్రీ పతన నాయకుని గోపీనాధకవి మంత్రిగా ఉండేవారు. పర్లాఖిమిడి సంస్థానములో శిష్టకరణము శ్రీ రాజమహంతి గోపీనాధుడు మంత్రిగా ఉండేవాడు. 1535 లో నందాపురం సంస్థానంలో శిష్టకరణము శ్రీ డొంకాడ గోపీనాధకవి మంత్రిగా ఉండేవాడు. పాత్రేరు వాస్తవ్యులు శ్రీ పక్కి అప్పయ్య మంత్రి క్రీ॥శ॥ 1780 లో మంత్రిగా ఉండేవారు గాని ఏ సంస్థానంలోనో తెలియలేదు.

బొబ్బిలి సంస్థానములో మజుందారుగా శిష్టకరణము శ్రీ పతననాయక రామయ్య ఉండేవాడు. మంత్రి పదవుల నలంకరించిన శిష్టకరణములు ఇంకెందరో చరిత్ర పుటలలోకి ఎక్కలేదు. శిష్టకరణములు అనేకులు మంత్రి పదవులలో ఉండేవారు గనుకనే వీరిలో మంత్రి, పాత్రుని ('పాత్రులు' అంటే మంత్రులు), మహాపాత్ర మొదలైన బిరుదులు గలవారు ఈ జాతిలో అనేకులున్నారు. ఏ గౌరవ నామములు ఎలా వచ్చాయో ముున్ముందు వివరిస్తాను.

శిష్టకరణములు రాజోద్యోగులే... కాదు, రాజ్యపాలకులు కూడా. వీరిలో 'శాలివాహనులు' ఒకరని నా విశ్వాసము.

2వ, శతాబ్దములో అప్పటి కళింగదేశము (తూర్పు వంగ దేశము అంటే ఇప్పటి బంగ్లాదేశ్) నుండి దక్షిణ హిందూ దేశనికి వచ్చిన శిష్ట కాయస్తులు 'శాలివాహన వంశం వారు'గా చెప్పుకొని రాజ్యపాలన చేశారు. ఐతే ఇంత వరకు ఏ చరిత్రకారులూ వీరి జాతిని నిర్ధారణ చేయలేదు. కొందరు చరిత్రకారులు మాత్రం వీరు బ్రాహ్మణులే అన్నారు. గౌడ బ్రాహ్మణులని వ్రాయకపోయినా నేను గౌడ బ్రాహ్మణులెందుకు కాకూడదని అంటాను. నా ఈ వాదనకు మరికొన్ని ఆధారములు ఉన్నాయి. వీరి మూలపురుషుడు



Scanned by CamScanner

శ్రీముఖుడు. వీరిలో కొందరు అశోక చక్రవర్తికి సామంతులు, 4వ, శతాబ్దములో, ఈ శాలివాహన రాజులు దక్కనుపీఠభూమిని పరిపాలించారు, మహారాష్ట్రలోని 'పైఠాన్' వీరి మొట్టమొదటి రాజధానీ నగరం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతములోని కరీంనగర్ జిల్లాలోని 'కోటి లింగాలు' వీరి రాజధానీ నగరములలో నొకటిగా ఉండేది. కొంత కాలం తరువాత వీరు తమ రాజధానీ నగరాన్ని కృష్ణానదీ తీరాన ఉన్న అమరావతీ సమీపంలో గల 'ధరణికోట'కు మార్చారు. గౌతమీపుత్ర శాతకర్ణి దక్షిణాన 'కడలూరు' మొదలు ఉత్తరాన ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని శైవక్షేత్రమైన 'శ్రీముఖలింగం' వరకు తన రాజ్యాన్ని విస్తరింపజేశాడు. శాలివాహనుల మూలపురుషుడైన శ్రీముఖుని పేర వారే ఈనాటి శ్రీముఖలింగమును నిర్మించియుండవచ్చును గదా! నాల్గవ శతాబ్దములోనే ఈశాలివాహన శకం అంతమైంది.

ఏసుక్రీస్తు తన 12వ, ఏట తన జన్మస్థానం విడిచి ఎక్కడికో వెళ్లిపోయాడు. 30 ఏండ్ల తరువాతనే తిరిగి జన్మస్థానం చేరుకున్నాడు. బైబిల్ ఈ వాస్తవాన్ని తెలియజేస్తున్నది. ఏసుక్రీస్తు ఈ 30 ఏండ్లు ఎక్కడ ఉన్నట్టు? ఈ సుదీర్ఘ కాలంలో ఏసుక్రీస్తు మన దేశంలో హిమాలయ పర్వతములలో తపస్సు చేసి, మహర్షుల ఆశీస్సులతో దివ్య శక్తులను సంపాదించాడట. హిందూదేశములో ఉన్నప్పుడు ఏసుక్రీస్తు శాలివాహన చక్రవర్తిని కలుసుకున్నాడని చారిత్రక ఆధారాలు ఉన్నాయి.

16,వ శతాబ్దములో జగపతిరాజుల పరిపాలనా కాలంలో కోటబొమ్మాళి, జలుమూరు, శిరిపురం మొదలైన జమీందారీలు శిష్టకరణముల పరిపాలనలో ఉండేవి. వీరుగజపతి రాజులకు సామంతులు. శిష్టకరణములలో అధిపతులు ఉండిన కారణంగానే వీరిలో 'రావు' అనే బిరుదు ఇంటి పేర్లుగా గల వారున్నారు. మురహరిరావు, దధిరావు, గజగంటరావు, మద్దారావు, ప్రతాపరావు, దశమంతరావు, శతమంతరావు, ఉద్దండరావు మొదలైనవి. 'రావు' అంటే అధిపతి యని అర్థము తెలియకనే ఈనాడు రావు బిరుదును అన్ని జాతులవారూ తమ పేరు వెనుక తగిలించుకుంటున్నారు. బొబ్బిలి రాజులు అధిపతులు గనుక వారి యింటి పేరు 'రావు', పైని చెప్పిన బిరుదులను బట్టి శిష్టకరణములలో కొందరు అధిపతులు (రాజులు)గా ఉండేవారని అర్థమౌతున్నది. గనుక శాలివాహనులు శిష్టకరణములు (గౌడ బ్రాహ్మణులు) అని నా వాదన.

Scanned by CamScanner

# ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో శిష్టకర్ణములు

భారతదేశంలో వర్తకం చేయడానికి ఇంగ్లాండు దేశానికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ క్రీ॥శ॥ 1600 లో ఏర్పడింది. నాటి మొగల్ పాదుషా అయిన జహాంగీరు యొద్ద అనుమతి పొంది ఈ కంపెనీ వారు వ్యాపారం ప్రారంభించారు. సుగంధ ద్రవ్యాలనూ, వస్త్రాలనూ భారతదేశంలో కొనుగోలు చేసి, తమ స్వదేశమైన ఇంగ్లాండుకు ఎగుమతి చేసే వారు. ఇంగ్లాండులో తయారైన యంత్ర సామాగ్రిని, ఇతర వస్తువులనూ మన దేశానికి దిగుమతి చేసేవారు. నవాబులకూ, సంస్థానాధీశులకూ ఆ వస్తువులను విక్రయించేవారు. ఇంగ్లీషువారు మన దేశంలో వర్తకం చేయడానికి రాక పూర్వమే డచ్చి, ఫ్రెంచి, పోర్చుగీసు దేశాల వర్తకులు వచ్చి, వర్తకం చేసేవారు. ఇంగ్లీషు వారికి ఫ్రెంచి, డచ్చి, పోర్చుగీసు దేశాల వారికి మధ్య వర్తకంలో పోటీ వుండేది. ఈ పోటీలో డచ్చి, పోర్చుగీసు దేశాల వర్తకులు ఓడిపోయి, తమ స్వదేశాలకు మరలిపోయారు. గాని ఫ్రెంచివారు పోటీలో నిలదొక్కుకొని నిలిచారు.

దేశీయ ప్రభువులకూ ఆనాటి మొగల్ పాదుషాలకూ మధ్య అంతర్ కలహాలను సృష్టించి, వారి సహాయ సహకారాలను కోరేటట్లు పరిస్థితులను సృష్టించి, ఆంగ్లేయులు మన దేశంపై ఆధిపత్యాన్ని సంపాదించగలిగారనే వాస్తవం చరిత్ర చదివిన వారందరూ ఎరిగినదే. అందుకే 'విభజించి, పరిపాలించడం ఆంగ్లేయుల రాజనీతి' అంటారు చరిత్ర కారులు. ఆంగ్లేయులు ఈ రాజనీతిని మన పూర్వీకుల నుండి తెలుసుకొని ఉంటారంటాను నేను. కులాల పేరిట ప్రజలలో అనైక్యతను సృష్టించి, శూద్ర కులాలపై పెత్తనం చెలాయించారు కదా అగ్రకులాలవారు.

ఆంగ్లేయుల పరిపాలన క్రీ॥శ॥ 1769లో ప్రారంభమైంది. క్రీ॥శ॥ 1813లో ఆంగ్లభాష అధికార భాష అయింది. ఆంగ్లభాష చదవనూ, వ్రాయనూ, మాట్లాడటం రానివారికి ప్రభుత్వోద్యోగములు లభించడం దుర్లభమయ్యేది. అంతవరకు కులవృత్తిలేక రాజోద్యోగములపైనే ఆధారపడి జీవిస్తుండిన శిష్టకరణములలో అధిక సంఖ్యాకులు నిరుద్యోగులయ్యారు. ఆంగ్లము హూణభాషయని ఆ భాషను నేర్వడానికి మొదట యిష్టపడనివారు ఉదరపోషణకు వేరొక గత్యంతరం లేక ఆంగ్లభాషను నేర్వక తప్పలేదు.

ఆంగ్లేయులు క్రైస్తవ మతస్థులు. వారి మతాన్ని మన దేశంలో విస్తరింపజేయడానికి పూనుకున్నారు. కోట్లాది ధనాన్ని వెచ్చించారు. వారి మతాన్ని స్వీకరించేవారికి ఉద్యోగావకాశాలను కల్పించారు. హరిజనులునూ హిందువులే ఐనప్పటికీ తోటి హిందువులు (అగ్రవర్ణముల వారే గాక శూద్రులు కూడా) పంచములన్న పేర అస్పృశ్యులుగా పరిగణించి ఆమడ దూరంలో ఉంచుతూ మానవత్వాన్ని మరచి, వారి పట్ల, హీనంగా ప్రవర్తించేవారు. గనుక హరిజనులకు దేవాలయ ప్రవేశ అర్హత కూడా లేకుండేది. భగవంతుని విగ్రహాలను కూడా దర్శించే భాగ్యం కలుగనిచ్చేవారు కాదు. అటువంటి నిర్భాగ్యులకు క్రైస్తవ మతం ఆకర్షించింది. ఫలితంగా హిందువులు అనేకులు క్రైస్తవ మతాన్ని స్వీకరిచారు. క్రైస్తవులలో అస్పృశ్యత వంటి సాంఘిక దురాచారములు లేవు. మానవులంతా దేవుని బిడ్డలే గనుక అందరూ సమానమే. క్రైస్తవులందరూ వారి దేవాలయమైన, ప్రార్థనా మందిరమైన చర్చిలోనికి ప్రవేశించి, ప్రార్థనలను జరుపవచ్చు. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారిలో హరిజనేతర హిందువులూ ఉన్నారు. వారిలో శిష్టకరణములూ ఉన్నారు. వీరు ప్రధానంగా విశాఖపట్నం, భీమునిపట్నం ప్రాంతాలవారు.

కేరళ రాష్ట్రంలో 4వ, శతాబ్దంలోనే ఉన్నత బ్రాహ్మణ కుటుంబాలు క్రైస్తవ మతాన్ని స్వీకరించాయి. గాని ఇతరరాష్ట్రాలలో ఈ మతం విస్తరించడం 18వ, శతాబ్దములోనే.

ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో దక్షిణ హిందూ దేశంలో స్వాతంత్ర్యం పోరాటంలో భాగంగా విద్యావిహీనులైన, హరిజన, గిరిజన తదితర వెనుకబడిన తరుగతుల వారిలో విద్యాయందాసక్తి పెంపొందించేటందుకు పెరియార్ రామస్వామి నాయకర్ నాయకత్వాన ఆందోళన జరిగింది. ఫలితంగా పైనుదహరించిన కులాల వారికి విద్యా సంస్థలలోనూ, ప్రభుత్వోద్యోగములలోనూ రిజర్వేషనులు కల్పింపబడ్డాయి. శిష్టకరణములు (ఒరియా-శిష్టకరణములుగా పిలువబడేవారు) జాతి కూడా వెనుకబడిన కులాలలో నొకటిగా గుర్తింపబడింది. ఇతర వెనుకబడిన తరగతులలో విద్యయందాసక్తి తక్కువగా ఉండేది. అందుకు కారణం ఆనాడు వ్యవసాయం, ఇతర కులవృత్తులూ కిట్టుబాటుగా ఉండడం, జనాభా తక్కువగా ఉండడం. గనుక ఉద్యోగములపై ఆధారపడిన బ్రాహ్మణ, శిష్టకరణ, తెలగా మున్నగు జాతులవారే ఉన్నత విద్యలను అభ్యసించేవారు. స్వతంత్రంగా జీవించే అభిలాష గలవారు న్యాయవాద వృత్తుల వంటివి చేపట్టడానికి అవసరమైన విద్యలనభ్యసించేవారు.

ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర విభజన జరిగిందేగాని భాషా ప్రయుక్త రాష్ట్రములు ఏర్పాటు కాలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన రాజ్యాంగ చట్టము 7వ, సవరణ 1956 సం॥లో జరిగిన తరువాతనే భాషా ప్రయుక్త రాష్ట్రముల ఏర్పాటు జరిగినది. అంతకు సుమారు రెండు దశాబ్దాల ముందు అంటే 1936 సం॥లో ఒరిస్సా రాష్ట్రం ఏర్పడింది. అంత వరకు మదరాసు రాష్ట్రములో చేర్చియున్న గంజాం జిల్లాలో కొంత భాగం ఒరిస్సా రాష్ట్రానికి పోగా మిగిలిన భాగం మదరాసు రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లాలో చేర్చబడింది. ఆ భాగం ప్రస్తుత శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాలుగా ఉన్నది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లోని శిష్టకరణములు భాషాపరంగా అల్ప సంఖ్యాకులయ్యారు. రాజకీయంగా గుర్తింపు లేని ఈ జాతి పరిస్థితి దిగజారిందనడంలో సందేహం లేదు. ఇదే జాతి ఒరిస్సా రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు కావడం వలన ఈ జాతి వారే రాష్ట్ర ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రతిపక్ష నాయకులూ ఔతున్నారు. ఫలితంగా ఈ జాతివారు ఆ రాష్ట్రంలో సాంఘికంగా, విద్యా విషయికంగా అభివృద్ధి జెంది, ఆర్థికంగా కూడా ఉన్నత స్థితిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి అధిక సంఖ్యలో శిష్టకరణములు ఒరిస్సా రాష్ట్రానికి వలసపోయారు, అభివృద్ధి చెందారు.

ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో శిష్టకరణములకు విద్యాలయములలోనూ, ఉద్యోగములలోనూ రిజర్వేషన్‌లు ఉండిన కారణంగా విద్యాలయములలోనూ, ఉద్యోగములలోనూ ప్రాధాన్యత కలిగి ఈ జాతి గౌరవంగానే బ్రతకగలిగిందని చెప్పాలి.



Scanned by CamScanner

# స్వాతంత్ర సమరములో శిష్టకరణములు, స్వాతంత్ర రాజ్యాంలో వారి పరిస్థితి

భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థిక విధానం బ్రిటిష్ దేశపు పారిశ్రామికవేత్తలకు, వ్యాపారులకూ లాభదాయకంగా రూపొందింది. భారతీయుల పేదరికాన్ని పెంచేదిగా ఉన్నదని గోపాలకృష్ణ గోఖలే, దాదాబాయి నౌరోజీ మొదలైన మితవాద నాయకులు ప్రకటించడం, అంతకు ముందు సముచిత పోరాటం లేనిదే రాజకీయ హక్కులు లభ్యం కావన్న వాదాన్ని లోకమాన్య తిలక్ వంటి అతివాద నాయకులు ప్రకటించడం జరిగాయి. 1905 సం॥లో గోఖలే అధ్యక్షతను కాశీలో కాంగ్రెస్ మహాసభ జరిగింది. లజపతిరాయ్, తిలక్, విపిన చంద్రపాల్ మొదలైన ప్రముఖులు ఈ సభలో పాల్గొన్నారు. 1906 సం॥లో కలకత్తా లో దాదాబాయి నౌరోజీ అధ్యక్షతన జరిగిన మహాసభలో స్వరాజ్య స్థాపన కాంగ్రెస్ లక్ష్యంగా ప్రకటింపబడింది. 1914 సం॥లో గాంధీ మహాత్ముడు దక్షిణ ఆఫ్రికా నుండి స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత స్వాతంత్రోద్యమంలో ఊపు అందుకుంది. 1920 సం॥ కలకత్తా కాంగ్రెస్ మహాసభ చారిత్రాత్మకమైనదిగా చరిత్రకారులు వ్రాశారు. ఈ సభలో మహాత్మాగాంధీ అహింసాయుత సహాయ నిరాకరణోద్యమాన్ని చేపట్టాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టడం, ఆ తరువాత నాగపూర్‌లో జరిగిన మహాసభ ఈ తీర్మానాన్ని ఆమోదించడం జరిగాయి. ఆనాటి నుండి 1947 సం॥లో భారతదేశానికి స్వాతంత్రం లభించేటంత వరకు అనేక స్వాతంత్రోద్యమాలు జరిగాయి. ఈ ఉద్యమాలలో దేశభక్తులెందరో చేరి, ఉద్యమాన్ని బలపరిచారు. అలా నిస్వార్థంగా స్వతంత్ర సమరంలో యోధులుగా అనేక కష్ట నష్టములకు గురియైన వారిలో శిష్టకరణములు కూడా ఉన్నారని సగర్వంగా వ్రాస్తున్నాను. అట్టి త్యాగశీలురలో శ్రీయుతులు వురిటి కృష్ణాధర పట్నాయక్; ఎల్లు మహంతి భాస్కరరావు, దుర్గుమహంతి అప్పారావు, దివాకర్ పట్నాయక్, జగ్గు మహంతి హనుమంతరావు, హరిహర పట్నాయక్, రఘుపాత్రుని లక్ష్మణమూర్తి, ఖస్సారంగనాథం, డబ్బిరు సీతారామయ్య గారలు ప్రముఖులు. ఇటువంటి దేశభక్తులెందరో ఉన్నారు. వారి వివరములు తెలియలేదు.

గ్రామ సీమలలో కరణములుగా, ఉపాధ్యాయులుగా, ఇతర రాజోద్యోగులుగా, ప్రభుత్వోద్యోగులుగా నుండిన శిష్టకరణ జాతీయులు స్వాతంత్ర పిపాసులైన కారణంగా గ్రామ ప్రజలను ఉత్తేజితులుగా చేసి స్వాతంత్ర పోరాటంలో పాల్గొనేటట్టు చేసి ఉద్యమాలకు సహకరించారు. ఇటువంటి అజ్ఞాత స్వాతంత్ర యోధులెందరో!

మన దేశానికి 1947 సం॥లో స్వాతంత్రం వచ్చింది. గాని భారతదేశం సర్వస్వతంత్రమైన ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా అవతరించినది 1950 సం॥ జనవరి 26వ తేదీన, అప్పటి నుండి జాతి, మత, స్త్రీ, పురుష విచక్షణ లేకుండా 18 సం॥లు నిండిన ప్రతి పౌరుడూ ఓటు హక్కు కలిగి ఉన్నాడు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులతో పరిపాలన జరుగుతున్నది. ఐతే ఓటు విలువ తెలియని విద్యావిహీనుల చేతులలో ఎక్కువ సంఖ్యలో ఓట్లు ఉండటం వలన, జాతి జాడ్యం విస్తరించడం వలనా ఏ జాతిలో అధిక సంఖ్యాకులు ఓటర్లు ఉన్నారో ఆ జాతివారే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడుతున్నారు. ఓటర్లు బంధుప్రీతికీ, ప్రలోభాలకూ, డబ్బుకు దాసోహం అవుతున్నారు. ఫలితంగా ధన్యాఢ్యులూ, కులబలం గలవారు మాత్రమే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడుతున్నారు. ఈ దురదృష్టకర పరిస్థితులలో అల్ప సంఖ్యాకులైన, విజ్ఞాన ధనులు మాత్రమే అయిన శిష్టకరణ జాతీయులకు రాజకీయ రంగంలో స్థానమే లేకుండా పోయింది.

కళింగ రాజుల పరిపాలన కాలంలోనూ, గజపతిరాజుల కాలంలోనూ సైనికాధి పతులు, మంత్రుల వంటి ఉన్నత పదవుల నలంకరించిన ఈ జాతివారు ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో ప్రభుత్వ కార్యాలయములలో గుమస్తా ఉద్యోగాలనైనా పొందగలిగేవారు. ఉపాధ్యాయులుగా, గ్రామ కరణములుగా వీరికి వీరే సాటి అనిపించుకున్నారు.

గాని స్వతంత్ర రాజ్యంలో వీరు జీవించడం కష్టంగా ఉన్నది. శూద్రులలో విద్యయందాసక్తి పెరిగి, వారిలో విద్యాధికులు రాజకీయ పలుకుబడితో ఉద్యోగములు సంపాదించుకుంటున్నారు. యంత్రములు రావడంతో వ్రాతకుప్రాధాన్యత పోయింది.

Scanned by CamScanner

# గ్రామ కరణములుగా శిష్టకరణములు

మనుధర్మశాస్త్రం ప్రకారం గ్రామ పరిపాలనకు గాను రాజులు గ్రామీకులను, నియమించవలసి ఉన్నది. కౌటిల్యుని అర్థశాస్త్రములో కూడా గ్రామ పరిపాలనలకు గ్రామ అధిపతులను నియమించాలని చెప్పబడింది. గ్రామాధికారుల వ్యవస్థ రామాయణ కాలం నుండి వస్తున్నదని కొందరు చరిత్ర కారులు అభిప్రాయపడుతున్నారు. 14, శతాబ్దారంభములో ఆంధ్ర ప్రాంతంలో కాకతీయ రాజుల కాలంలో మొదట గ్రామ కరణములుగా విశ్వ బ్రాహ్మణులు ఉండేవారు. ఈ విశ్వ బ్రాహ్మణులు మొదట జైన మతాన్ని, ఆ తరువాత వీరశైవ మతాన్ని స్వీకరించారు. కాకతీయ రాజులూ జైన మస్తులే గనుక వారిపై కుట్రలు జరుగుతుండేవి. రాజులకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలలో విశ్వ బ్రాహ్మణులు ప్రధాన పాత్ర వహించేవారు. ఫలితంగా అప్పటి కాకతీయ రాజైన గణపతి దేవుని కాలంలో తనయొద్ద మంత్రిగా నుండిన గోపరాజు రామప్రధాని అనే ఆంధ్ర బ్రాహ్మణుని సలహా మేరకువిశ్వ బ్రాహ్మణులను గ్రామ కరణము ఉద్యోగముల నుండి తొలగించి, ఆ మంత్రిగారి జాతివారైన ఆంధ్రబ్రాహ్మణులను గ్రామకరణములుగా నియమించారు. ఆ విధంగా ఆనాడు ఆరువేల బ్రాహ్మణులు గ్రామకరణములుగా నియోగింపబడ్డారు. గనుక ఆ బ్రాహ్మణులు 'ఆరువేల నియోగులు' అనబడ్డారు. ఆనాటి నుండి ఆంధ్రబ్రాహ్మణులలో 'ఆరువేల నియోగులు' అనే శాఖ ఏర్పడింది.

ఐతే ఆనాటికి కళింగదేశ ప్రాంతమైన గోదావరి, మహానదుల మధ్య ప్రాంతములో నుండిన అల్ప సంఖ్యాకులైన ఆంధ్ర బ్రాహ్మణులకు ప్రభుత్వోద్యోగముల యందు ఆసక్తి లేకుండెను. శిష్ట కరణములు గౌడ బ్రాహ్మణులు గనుక గ్రామ కరణములుగా శిష్ట కరణములు నియమితులయ్యారు.

ఆంగ్లేయుల పరిపాలనాకాలంలో గ్రామాధికారులకు వంశపారంపర్య హక్కు కల్పింపబడింది. మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత కాంగ్రెస్ పరిపాలనా కాలంలో ఈ హక్కు రద్దు చేయబడింది. గ్రామాధికారుల నియామకాలలో షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తరగతుల అభ్యర్థులకు ప్రాధాన్యత ఈయబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో 4800 గ్రామములు ఉన్నాయి. 1983 సం॥ అంతానికి రాష్ట్రంలో 87,600 మంది గ్రామోద్యోగులు ఉండేవారు. వీరి జీత, భత్యముల క్రింద ప్రభుత్వానికి సాలీనా రు 9,91,00,000 లు ఖర్చు అయ్యేది. కొన్ని గ్రామాలను కలిపి గ్రూపులుగా ఏర్పాటు చేసి, ఒక్కొక్క గ్రూపునకు ఒక గ్రామ సహాయకుని నియమిస్తే వారి జీతముల క్రింద సాలీనా రు. 80,00,000/- లు ఖర్చు కాగలదనీ, ఆ విధంగా ప్రభుత్వానికి సాలీన సుమారు రు. 9,11,00,000/-లు ఆదా ఔతుందని భావించిన తెలుగుదేశం ప్రభుత్వం తే 6.1.1984 దీన గ్రామోద్యోగుల వ్యవస్థను రద్దు చేసింది. ప్రభుత్వ కార్యాలయములలో గుమస్తాలుగా నియమింపబడటానికి అర్హతలు గలిగిన అభ్యర్థులను గ్రామ సహాయకులుగా నియమింపనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

గ్రామోద్యోగుల వ్యవస్థ రద్దు కాబడడంతో అంత వరకు గ్రామ కరణములుగా గౌరవంగా బ్రతుకుతుండిన శిష్టకరణములునిరాధారులయ్యారు. ఇంకొక ఉద్యోగము చేసుకొనేటందుకు విద్యార్హతలు గాని, వయసు గాని లేకనూ, వ్యవసాయము చేసుకొనుటకు భూమిగాని, పెట్టుబడిగాని అనుభవముగాని లేకనూ, పూవులమ్మిన చోటనే కట్టెలను అమ్మలేరన్న చందాన చావలేక బ్రతుకుతున్నారు.

భారత ప్రభుత్వము 'స్వర్ణ నియంత్రణ చట్టా'న్ని అమలు చేసేటప్పుడు తమ వృత్తులను కోల్పోయిన స్వర్ణకారులకు ప్రభుత్వం కొన్ని రాయతీలను కల్పించింది. అదే విధంగా రైల్వే కంపెనీలనూ, జీవిత భీమా సంస్థనూ, బ్యాంకులనూ జాతీయం చేసినపుడు అప్పటికి ఆయా సంస్థలలో పని చేస్తుండిన వారికి ఉద్యోగావకాశములను కల్పించింది. ప్రయివేటు సంస్థలలో కూడా తాత్కాలిక సిబ్బందిని తొలగించవలసి వచ్చేటప్పుడు కనీసం రెండు మాసాల వేతనం చెల్లించవలసి ఉంటుందని చట్టాన్ని చేసిన ప్రభుత్వం గ్రామకరణముల విషయంలో అటువంటి కనీస నిబంధనలనైనా పాటించకపోవడం శోచనీయం ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు వంటి కొన్ని రాష్ట్రములలో ఇంతకు పూర్వమే గ్రామోద్యోగుల వ్యవస్థను రద్దు చేశారు కదా అనే సాకును చూపుతున్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఐతే ఆయా రాష్ట్రములలో ఏ విధమైన ప్రత్యామ్నాయ అవకాశాలను కల్పించారో పూర్తిగా తెలియదు.

"తాతలనాడు నేతులు తిన్నాం...." అన్నట్టు గ్రామకరణములుగా శిష్టకరణముల వైభవాన్ని నెమరు వేసుకోడానికి కొన్ని విషయాలను జ్ఞాపకం చేయదలచాను.

క్రీ॥శ॥ 1869 లోని గంజాం జిల్లా గెజిటీర్‌లో ఆనాటి జిల్లా కలక్టరు (ఆంగ్లేయుడు) శిష్టకరణ జాతికి చెందిన గ్రామకరణముల గురించి ఈ క్రింది విధంగా వ్రాశాడు.

"శిష్ట కరణములు గ్రామ కరణం ఉద్యోగములలో ఉన్నారు. గిరిజన ప్రాంతాలలోని జమీందారీలలో వీరు మిక్కిలి పలుకుబడి గలిగి యున్నారు. వీరి ఆచారములు బ్రాహ్మణుల ఆచారములను బోలి యున్నవి. వీరు లేఖరులు. వీరిలో గౌరవ కుటుంబీకులు వారి ఆడపిల్లలకు రజస్వలం కాక పూర్వమే వివాహము చేసెదరు....."



Scanned by CamScanner

సుమతీ శతకములో గ్రామ కరణముల గూర్చి వ్రాయబడిన పద్యాలను చదివితే ఆనాటి గ్రామకరణముల జీవన విధానం కొంత వరకు అర్థమౌతుంది.

కం|| కరణము గరణము నమ్మిన
మరణాంతక మౌనుగాని మనులేదు సుమీ
కరణము దనసరి కరణము
మఱి నమ్మక, మర్మమీకముఘవలె సుమతీ

కం|| కరణమ్ము ననుసరింపక
విరసంబున దిన్నతిండి వికటించు జుమీ
యిరుసున గందెన బెట్టక
పరమేశ్వరు బండియైన బాఱదు సుమతీ

కం|| కరణము సాదై యున్నను
గరి మదముడిగినను, బాము గఱవకయున్నన్
ధర దేలు మీటకున్నను
గర మరుదుగ లెక్క గొనరు గదరా సుమతీ.

యోగి వేమన కూడా గ్రామ కరణాలపై కొన్ని పద్యములను వ్రాశాడు.

ఆ||వె|| కాపు బలిమియున్న కరణాల కదె బల్మి
కరణము బలిమెల్ల కాపు బలిమి
కాపు సంతసంబు కరణము సంతోష
మరసి జూడ లోకమందు వేమ.

గ్రామ కరణీకము ఘనతర ఉద్యోగమని 'కరణీకోద్ధారిణి' లోని ఈ క్రింది పద్యములో పొగడబడినది.

సీ|| ఉర్వీ తలంబెల్ల నొకత్రాట గొలిపింప
భూస్వభావంబెల్ల బొందుపరుప
దరముల గల్పించి ధనము నిర్దేశింప
జమ చేసి దాని భూజాని కనుప
గ్రామంబు లోపల గల సంగతుల దెల్ప
జార చోరాదుల సంహరింప
బధికుల దొరల దుర్బలుల విచారింప
ధరణీశునకు బదార్థముల బనుప

తే||గీ|| బాతి పదికయ యిది భూమిపాలునకును
దేనిచేగాని నృపతికిదేటపడదు
ఘనతరోద్యోగమైన యీ కరణీకంబు

............................

(నాకు లభ్యమైన "కరణీకోద్ధారిణి" పుస్తకములో ప్ర పద్యము యొక్క తుది పంక్తి చిరిగిపోయినది)

పూర్వ గ్రామకరణముల వేషధారణ ఎలా ఉండేదో "హంస వింశతి"లోని 3వ, అశ్వాసములోని 92వ, పద్యములో వర్ణింపబడినది. ఆ పద్యం ఈ దిగువ వ్రాస్తున్నాను.

"తెలి, తలపాగ, చొక్క, మొలతిత్తి, భుజంబున జల్వపచ్చడం,
బల చిటిస్రేల ముద్రిక,యొయారము మీర పొగాకు చుట్ట,
సొంపలరెడు కాగిదోవతి. పదాబ్జ యుగంబుగ ముచ్చెలొప్పగా
నల విభుడంత గ్రామ కరణంబటకై చనుదంచెసంతటన్.



Scanned by CamScanner

# ఉపాధ్యాయులుగా శిష్టకరణములు

ఉపాధ్యాయులుగా శిష్టకరణములకు ఒక విశిష్టత ఉన్నది, ఒక ప్రత్యేకత ఉన్నది. "ఉపాధ్యాయులుగా శిష్టకరణములు వారికి వారేసాటి" అన్నారు కీ॥శే॥ రావు సాహెబ్ శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు, బి.ఏ., యం.ర్.ఎ.యస్., గారు.

శుక్లనామ సంవత్సరం అంటే క్రీ॥శ॥ 1929 సం॥లో బరంపురం నుండి ప్రచురింపబడిన 'బంధుసేవ' అనే ప్రత్యేక సంచికకు వారు వ్రాసి పంపిన వ్యాసంలో కొంత భాగాన్ని ఈ దిగువ వ్రాస్తున్నాను.

"....... నేను సంపాదించిన విద్యకు మూలద్రవ్య మనదగిన భాషాజ్ఞానము భాషాభిమానము నాకు కలుగజేసినవారు బొంతలకోడూరు శిష్టకరణాలు బెహరా బైరాగి పట్నాయకులుగారు.

శ్రీకూర్మాం ఠాణా హిరమండలం ముఠా సముద్ధారుగా మా తండ్రిగారు పర్వతాల పేట అనే గ్రామములో ఉండగా దుందిభి సంవత్సరములో నేను పుట్టినాను. ఒక బ్రాహ్మడు నాకు అక్షరాలు, గుణింతము నేర్పినాడు. అప్పటికి నేను ఆరేళ్ళ వాణ్ణి. పేర్లయినా సరిగా నేను వ్రాయలేకపోయినందున, బ్రాహ్మణ గురువు స్థానమందు పట్నాయకులు గారిని మా నాయనగారు నియోగించి, ఆయనచేత నాకు చదువు చెప్పించినారు. ఆయన వద్ద నేను చదువుకున్న కాలము రెండు సంవత్సరాలే. ఆ స్వల్ప కాలంలో రెండు శతకములు, ఆంధ్రనామ సంగ్రహము, అమరము ప్రథమ కాండము నాకు కంఠస్థముగా చేసినారు. పెద్ద బాలశిక్షలోని చిల్లర విషయములు అనేకముగా చెప్పినారు. పంచరాశికముదాకా లెక్కలు కట్టడము నేర్పినారు. వ్యవహారిక భాషలో వ్రాసిక కథలు, ఉత్తరాలు చదవడము అలవాటు చేసినారు. అప్పుడు వల్లించిన శ్లోకాలు, పద్యాలు కొన్ని యిప్పటికిన్ని జ్ఞప్తి యందున్నవి.

విద్యలు నేర్పినవారిలోనూ , విద్యలు నేర్పిన వారిలోనూ అగ్రగణ్యులు శిష్టకరణాలు. వీరిలో ఎన్నదగిన కవులున్నారు. ప్రాచీనాంధ్రభాష, వర్తమాన వ్యవహారికాంధ్ర భాషలలో ఏది ఎట్టి రచనలో వాడవలెనో శిష్టకరణాలకు బాగా తెలుసును. లౌకిక వ్యవహారములు నిర్వహించడములో వీరికి చాలా నేర్పుగలదు. గణితము వీరికి కులవిద్య........"

శ్రీ గిడుగు వేంకట రామమూర్తి పంతులుగారు వ్రాసిన ఈ వ్యాసము కంటె వేరొక ప్రశంసా పత్రం అవసరమా ఉపాధ్యాయులుగా శిష్టకరణములు అగ్రగణ్యులనడానికి?

'ఉపాధ్యాయులకు విశాల దృష్టి అవసరం. కరడుగట్టిన పాత భావాలను విడనాడి, కాలానుగుణ్యంగా పరిస్థితులకు అనుకూలంగా మారగల సచేతన దృక్పథాన్ని ఉపాధ్యాయులు అలవరచుకోవాలి. విద్యార్హతలతో బాటు మానవత్వాన్ని పెంపొందించుకోవాలి" అన్నారు మన మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్.

విద్యార్థుల అంతరంగంలో విజ్ఞాన జ్యోతిని వెలిగించడమే అధ్యాపక వృత్తిని స్వీకరించేవారి లక్ష్యం కావాలి. అటువంటి ఉపాధ్యాయులు శిష్టకరణములలో అనేకులు ఉండేవారు, ఈనాడు ఉన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్రపతి బహుమతులను, రాష్ట్ర ప్రభుత్వ బహుమతులనూ స్వీకరించిన అధ్యాపకులు శిష్టకరణము జాతిలో ఎందరో ఉన్నారు.

'శిష్టకరణములకు గణితము కులవిద్య" అన్నారు శ్రీ గిడుగు వారు.

"లిపిస గణిత గణితంబున, విపుల జ్యోతిషమునందు పెద్దయగుచునుంట పుడమి శిష్ట కరణముల కెపుడివి ధర్మములు" అన్నారు గదా!

భారతదేశంలో ప్రథమ గణిత శాస్త్రవేత్త ఆర్యభట్టు, గణితశాస్త్రంలో మొట్టమొదటి గ్రంథము 'గణిత శాస్త్ర సంగ్రహము', దీనిని 11వ, శతాబ్దములో మహావీరాచార్యుడు సంస్కృతంలో వ్రాశాడు. పావులూరి గ్రామకరణముగా నుండిన పావులూరి మల్లన 'సార సంగ్రహ గణితం' పద్య రూపంలో తెలుగులో వ్రాశాడు. ఇదే మొదటి తెలుగుభాషా శాస్త్ర గ్రంథము. మహావీరాచార్యుడు వ్రాయని విషయముల నెన్నింటినో మల్లన వ్రాశాడు. ఈ 'సార సంగ్రహ గణితం'లో పది విభాగాలు ఉన్నాయి. అవి (1) పరికర్మ గణితం (దీనిలో గుణకారం, భాగహారం, వర్గువు, వర్గమూలం, ఘనం, ఘనమూలం, సంకలితం, వ్యుత్కలితం అనే 8 అధ్యాయాలు ఉన్నాయి.) (2) భిన్న గణితం (3) ప్రకీర్ణ గణితం (4) త్రైరాశిక గణితం (5) మిశ్రమ గణితం (6) సూత్ర గణితం (7) క్షేత్ర గణితం (8) సువర్ణ గణితం (9) ఖాత గణితం (10) ఛాయా గణితం.

మల్లన వ్రాసిన 'సార సంగ్రహ గణితము'ను క్రీ॥శ॥ 1797 లో బెంజిమన్ హైావ్ అనే ఆంగ్లేయుడు ఆంగ్లేయ భాషలోకి భాషాంతరీకరించాడు.

గణితానికి సంఖ్యలు ప్రధానమైనవి కదా! సంఖ్యలు, సంఖ్యా స్థానాలు, సంఖ్యా సంజ్ఞల గురించి మల్లన ఈ దిగువ విధంగా చెప్పాడు;



Scanned by CamScanner

ఏకం, దశకం, సహస్రం, దశ సహస్రం, లక్ష, దశలక్ష, కోటి, దశకోటి, శతకోటి, అర్బుదం, న్యర్బుదం, ఖర్వం, మహాఖర్వం, పద్మం,మహాపద్మం, క్షోణి, మహాక్షోణి, శంఖం, మహాశంఖం, క్షితి, మహాక్షితి, క్షోభం, మహాక్షోభం, నిధి, మహానిధి, పర్వతం, అనంతం, భూరి, మహాభూరి, మేరు, మహామేరు, బహుళం, మహాబహుళం, సముద్రం, సాగరం అనే 36 సంఖ్యా స్థానాలు 'సార సంగ్రహ గణితము'లో చెప్పబడ్డాయి. మహావీరుని సంస్కృత గ్రంథము 'గణిత శాస్త్ర సంగ్రహము'లో 24 స్థానాలు - అంటే మహాక్షోభం వరకు మాత్రమే చెప్పబడింది.

పావులూరి మల్లన వ్రాసిన 'సార సంగ్రహ గణితము'లో ఈ క్రింది గుణకార, భాగాహారపు లెక్కల పంటివి ఎన్నో ఉన్నాయి.

| | |
|---|---|
| $12345679 \times 9$ | $= 111111111$ |
| $12345679 \times 9 \times 2$ | $= 222222222$ |
| $12345679 \times 9 \times 3$ | $= 333333333$ |
| $12345679 \times 9 \times 4$ | $= 444444444$ |
| $37037037 \times 3$ | $= 111111111$ |
| $37037037 \times 3 \times 2$ | $= 222222222$ |
| $37037037 \times 3 \times 3$ | $= 333333333$ |
| $37037037 \times 3 \times 4$ | $= 444444444$ |
| $37037037 \times 3 \times 5$ | $= 555555555$ |
| $111111 \div 37$ | $= 3003$ |
| $111111111 \div 37$ | $= 3003003$ |
| $222222 \div 37$ | $= 6006$ |
| $222222222 \div 37$ | $= 6006006$ |
| $333333 \div 37$ | $= 9009$ |
| $333333333 \div 37$ | $= 9009009$ |
| $444444 \div 37$ | $= 12012$ |
| $444444444 \div 37$ | $= 12012012$ |
| $555555 \div 37$ | $= 15015$ |
| $555555555 \div 37$ | $= 15015015$ |

'సార సంగ్రహ గణితము' లేని శిష్టకరణముల ఇల్లు ఉండేది కాదు. బ్రహ్మాండ పురాణములో పొడవు కొలతలు ఈ క్రింది విధంగా చెప్పబడినది.

| | |
|---|---|
| 8 పరమాణువులు | = 1 అణువు |
| 8 అణువులు | = 1 రేణువు |
| 8 రేణువులు | = 1 వాలాగ్రం |
| 8 వాలాగ్రములు | = 1 లిక్ష |
| 8 లిక్షలు | = 1 యూక |
| 8 యూకలు | = 1 తిల |
| 8 తిలలు | = 1 యువ |
| 8 యువలు | = 1 అంగుళం |

అంటే అంగుళములో 64వ పంతును కూడా కొలవగలిగేవారని తెలుస్తున్నది.



Scanned by CamScanner

క్రీ॥శ॥ 1847 లో వ్రాయబడిన 'పెద్దబాలశిక్ష' యను పుస్తకములోని ఈ క్రింది పద్యములో 'గణిత మెఱిగినట్టి గరణాల నిలిపించి యడుగవలయు దేవ యవసరముగ' అంటాడు కవి.

సీ॥ ఖర్జూర ఫలములు గణికుండు కొనితెచ్చి
సగపాలు మోహాంబు సతికి నిచ్చె/ నందు
నలవపాలు సగు తమ్మునకిచ్చి, నష్ట భాగంబిచ్చె
సుతను సుతకి/ తగతొమ్మిటో పాలు తనయునకిచ్చెను
తనచేత నాల్గున్న తల్లికిచ్చె/ మొదట తెచ్చిన వెన్ని
మోహాంబు సతికెన్ని, భ్రాతకెన్ని, వాని భార్యకెన్ని,
తనయుని కెన్నిచ్చె, తదయక తల్లికి నాలుగెట్టు
లాయె నయముతోడ/ గణిత మెఱిగినట్టి
గరణాల నిలిపించి యడుగవలయు దేవ యవసరముగ,

కరణములు గణితమును బాగుగా తెలిసికొనియుండాలి. గణిత శాస్త్రము గురించి ఋగ్వేదములో 'వింధు' అనే శాస్త్రంలో చెప్పబడింది. గణితంలో మన దేశం అనాదిగా అగ్రస్థానంలో ఉంది. 'సున్న'ను కనుగొన్నవారూ, శుల్వ విద్య (క్షేత్ర గణితము), బీజ గణితములను కనుగొన్నవారూ ఆర్యులేనట.

శిష్ట కరణములు విద్యాగురువులని, విద్యారంభ కర్మను చేయించే అధికారం వీరికి ఉన్నదని భవిష్య పురాణం లోని ఈ క్రింది శ్లోకములో చెప్పబడింది.

శ్లో॥ కాయస్థః శిష్టకరణః సంస్కారిణోయది
తదాతే యోగ్య ము పూర్విద్యారంభేచవైద్విజః

Scanned by CamScanner

# లేఖరులుగా శిష్టకరణములు

'వేద నారాయణ కథా సుధారసము' నకు వ్రాయబడిన పీఠికలో ఈ క్రింది పద్యమున్నది. దానిలో శిష్టకరణముల వృత్తులు వివరింపబడినది.

కం॥ లిపిన గణిత గణితంబున విపుల జ్యోతిషమునందు
పెద్దయగుచునుం/ట పుడమి శిష్టకరణముల
కెపుడివి ధర్మములు దగ దకృత్యము సేయన్.

శిష్ట కరణములు వంగదేశపు శిష్ట కాయస్తులు గనుక మొదట వీరి మాతృభాష బెంగాలీ. వీరు దక్షిణ హిందూ దేశానికి వచ్చి ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్కళ ప్రాంతములలో స్థిరపడినందున ఆయా ప్రాంతముల భాషలను నేర్వక తప్పలేదు. ఒరిస్సా ప్రాంతములో నున్నవారు 'ఒరియా' తమ మాతృభాషగా చెప్పుకున్నారు. శిష్టకరణములు బ్రహ్మి, ఖరోష్టి, దేవనగరి, భాషలను కూడా ఎరిగినవారై ఉండేవారు. కళింగ రాజ్యములో నుండినవారు తెలుగు, ఒరియా భాషలను తప్పనిసరిగా నేర్పియుండేవారు. చాలామంది సంస్కృత భాషను కూడా నేర్చి, పాండిత్యాన్ని సంపాదించారు. ఇంతకు ముందు అధ్యాయములో చెప్పినట్టు వీరు గణితము బాగా తెలిసినవారగుటచే జ్యోతిశ శాస్త్రములో కూడా ప్రావీణ్యులు.

కాగితము, అచ్చు యంత్రములూ కనుగొనబడక పూర్వం వేదములు, వేదాంగములు, ఉపనిషత్తులు, పురాణ గ్రంథములు, వేదాంత గ్రంథములు, పురాణేతిహాసములు, స్మృతులు, ఆగమ, ఆర్థిక, గణిత, జ్యోతిషాది శాస్త్ర గ్రంథములు, మత గ్రంథములు, రాజకీయ, సంగీత, వైద్య శాస్త్ర గ్రంథములూ తాళపత్ర గ్రంథములే. కళింగ రాజ్యములో ప్రతీ శిష్టకరణము ఇంటా ఈ గ్రంథములన్నీ ఉండేవి. మహాత్ముడు చెప్పినట్టు 'Every House is a Univesity and the Parents are the Teachers' అన్నట్టు శిష్టకరణముల ఇండ్లు ఉండేవి.

ఏ గ్రంథమునకు నకలు కావలసి వచ్చినా ఏ శిష్టకరణము ఇంటికి వెళ్లి అడిగినా లభ్యమయ్యేది మహిళలు, ఇతర కుటుంబ సభ్యులూ ఒకే విధమైన చేతివ్రాతతో గ్రంథములను వ్రాసి విక్రయానికి సిద్ధంగా ఉంచేవారు.

తీరికగా, సొగసైన అక్షరములను వ్రాసే కళను ఇంగ్లీషులో 'కాలిగ్రాఫి' అంటారు. అచ్చు యంత్రములు రాక పూర్వం ఈ కళకు మంచి గిరాకీ ఉండేది. 'కాలిగ్రాఫి'లో వ్రాయబడిన గ్రంథాలకు చాలా డబ్బు వచ్చేది. ఈ విధంగా ఇంగ్లాషులో వ్రాయబడిన సెయింట్ జాన్ జీవిత చరిత్ర గ్రంథమొకటి పదిలక్షల రూపాయలకు అమ్ముడుపోయిందట ఆ చౌక రోజులలో.

'కాలిగ్రఫీ' తెలుగు, ఒరియా భాషల పుస్తకములను వ్రాసి ధనమార్జించేవారు శిష్టకరణములు. తాటియాకు మీద గంటముతో అడ్డు గీతలు గీచేటప్పుడు తాటి ఆకు చిల్లేది. గనుక ఇప్పుడున్న గుండ్ర కత్తు అక్షరముల అవశ్యకత ఏర్పడిందని శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు 'ఆంధ్ర భాషానుశాసనము' అనే గ్రంథములో వ్రాశారు. పత్రువాకార స్థానములో ఇప్పుడున్న గుండ్రకత్తును కనుగొన్నవారు శిష్టకరణములు. 'ఒరియా' లిపిని త్వరితంగా వ్రాయటానికి సాధ్యమయ్యేది కాదట. త్వరితంగా వ్రాయటానికి వీలుగా ఈనాటి లిపిని కనుగొన్నవారునూ శిష్టకరణములే, గనుక ఈ లిపిని 'కరణీలిపి' అంటారు.

శిష్టకరణముల చేతివ్రాతను కవులు ఈ క్రింది పద్యములో వర్ణించారు.

కం॥ ముత్తెపు సరుల విధంబున
గుత్తముగా నుడి సజీవ కోమలికముతోఁ
బొత్తములను వ్రాయుదురహా
చిత్తంబులు పల్లవింప శిష్టకరణముల్.

శిష్టకరణములు ఇటువంటి లేఖరులు గనుకనే కళింగ రాజ్యములో 'శిష్టి కరణములు' (రాజ శాసనములను వ్రాసేవారు)గా నియమితులయ్యారు, గ్రామ కరణములుగా నియమింపబడ్డారు, ఉపాధ్యాయులయ్యారు, నేటికినీ సబ్ రిజిస్ట్రారు ఆఫీసుల యొద్ద లేఖరులుగా వాసికెక్కారు.



Scanned by CamScanner

# కవులుగా శిష్టకరణములు

ఆంధ్ర వాఙ్మయం గురించి చెప్పవలసి వచ్చినపుడు వ్యాసమహర్షి 1,25,000 శ్లోకములతో సంస్కృతములో వ్రాసిన మహాభారతమును 11వ, శతాబ్దములో రాజరాజ నరేంద్రుని కోరికపై తెలుగులోకి అనువదించిన మహాకవి నన్నయభట్టును ఆదికవిగా చెప్తారు. నన్నయ ఆది, సభా పర్వములనూ, అరణ్య పర్వములోని చతుర్థాశ్వాసములో శరదృతు వర్ణనమునూ వ్రాశాడు. ఆ తరువాత రెండు శతాబ్దముల కాలం మహాభారతములోని మిగిలిన భాగములను తెనిగించడానికి ఎవరునూ ప్రయత్నించలేదు. ఆ తరువాత మహాకవి తిక్కన సోమయాజి విరాట పర్వము, ఉద్యోగ పర్వము, స్త్రీ పర్వము మొదలైన పదిహేను పర్వములను అనువదించాడు. గాని నన్నయభట్టు విడిచిపెట్టిన అరణ్య పర్వములో మిగిలిన భాగమును పూర్తి చేయలేదు. ఆ తరువాత కొంత కాలానికి దానిని ఎఱ్ఱన పూర్తి చేశాడు. గనుక ఈ ముగ్గురు కవులను 'కవిత్రయం' అన్నారు.

ఆ తరువాత పోతన, శ్రీనాధుడు, రామరాజ భూషణుడు, పెద్దన, తెనాలి రామకృష్ణుడు, నాచన సోమనాధుడు, దూబగుంట నారాయణకవి, కొఱవి గోపరాజు, బైవరాజు వెంకటనాధుడు, కంభం పాటి నారప్ప, నన్నిచోడుడు, శ్రీగిరికవి, శ్రీకృష్ణదేవరాయలు, కుమ్మరి మొల్ల, నంది తిమ్మన, పెద్దన, మల్లన మొదలైన కవులు వ్రాసిన గ్రంథాలు వెలువడ్డాయి.

శిష్ట కరణములు వంగదేశీయులు గనుక వారి మాతృభాష బెంగాలీ అయినప్పటకీ ఉత్తర హిందూ దేశ భాషలైన సంస్కృతం, హిందీ, ఒరియా భాషలతో బాటు ద్రవిడ భాషలలోని తెలుగులో కూడా పాండిత్యాన్ని సంపాదించారు.

తెలుగు భాష ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో ఎంతో అభివృద్ధి చెందింది. 17 వ, శతాబ్దం ప్రారంభములో క్రైస్తవ మిషనరీలు తెలుగుభాష సాహిత్యాలకు విశేషమైన సేవ చేశాయి. బైబిలునూ, క్రైస్తవ మత సిద్ధాంతాలనూ, బోధనలనూ తెలుగులోకి తర్జుమా చేయించి, ఆంధ్ర ప్రాంతంలో వారి మతాన్ని వ్యాపింపజేయడం కోసం జరిపిన కృషి వలన తెలుగుభాష అభివృద్ధి చెందింది. ఆంగ్లేయుల తెలుగు భాషకు వ్యాకరణములను, నిఘంటువులనూ రూపొందించారు. క్రీ॥శ॥ 1746-47 సం॥లో బైబిల్ తెలుగు అనువాదం ప్రష్యా దేశంలో హాలే పట్టణములో అచ్చు అయింది. అదే తెలుగులో అచ్చైన మొట్టమొదటి పుస్తకం. క్రీ॥శ॥ 1812 లో మార్కు -మత్తయి-లూకా-సువార్తల తెలుగు అనువాదములు ముద్రితమయ్యాయి. బైబిల్ లోని పాత నిబంధన, కొత్త నిబంధనలను తెలుగులోకి అనువదించి ముద్రింపించారు. క్రీ॥శ॥ 1818లో ఇవి కలకత్తా సమీపంలోని శ్రీరాంపురంలోని మిషన్‌ప్రెస్‌లో ముద్రింపించారు. క్రీ॥శ॥ 1835 ప్రాంతంలో తెలుగు వార్తాపత్రిక 'సత్యదూత' మదరాసు నుండి ప్రచురణ ప్రారంభమైంది. ఈ పత్రిక క్రైస్తవ మత ప్రచారం కోసం స్థాపింపబడింది.

ఈ విధంగా పాశ్చాత్యులు తెలుగు భాషా సేవ చేయడం వలన సమకాలీన దేశభాషా పండితులకు ఉత్తేజపరచారు. ఫలితంగా 18వ, శతాబ్దములో తెలుగులో అనేక కావ్యాలు వెలువడ్డాయి. ఆ కాలంలో పూర్వ కళింగ రాజ్య ప్రాంతమైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలలోని శిష్ట కరణములు పందలాది కావ్యాలను వ్రాశారు. వాటిలో శతకముల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది.

శతకములలో 100 లేక 108 పద్యములు ఉంటాయి. అంతకు మించి ఉంటే ద్విశతి లేక త్రిశతి అంటారు. శతకములన్నీ సంబోధనతో అంతమౌతాయి. ఈ సంబోధనలే మకుటములుగా ఉంటాయి. శతకమునకంతటికీ ఒకే మకుటం ఉంటుంది. శతకములు సాధారణంగా కంద పద్యములో, ఉత్పలమాలలో, చంపకమాలలో, మత్తేబ, శార్దూల వృత్తములలోనే ఉంటాయి. సీస పద్యములు, ఆటవెలదులు కూడా ఉండవచ్చును. వాటిలో వేమన శతకము, సుమతీ శతకములవంటి నీతి శతకములు, గోగుల పాటి కూర్మనాధకవి వ్రాసిన సింహాద్రి నారసింహ శతకము వంటి చారిత్రక శతకములు, అడిదము సూరకవి వ్రాసిన రామలింగేశ్వర శతకము వంటి నిందాస్తుతి శతకములు, ఇంకా ఎన్నో రకాల శతకములు ఉంటాయి.

మనదేశ స్వాతంత్ర్యానికి పూర్వం స్వదేశీ సంస్థానాలు, జమీందారీలూ ఉండేవి. ఈ సంస్థానాలపై ఆంగ్లేయుల ఏలుబడి సాగుతూ ఉండేది. ఈ సంస్థానాధీశులు తమ సంస్థానములలో భాషా సారస్వతాలకూ, ఇతర కళలకూ యధాశక్తి పోషిస్తూ ప్రోత్సహించేవారు. విద్వత్సభలూ, కవిగోష్టులూ, అష్టావధానము, శతావధానములూ జరుగుతూ ఉండేవి. పొరుగు సంస్థానముల నుండి కవులు, పండితులూ వచ్చి ఈ సభలలో, గోష్టులలో పాల్గొనేవారు. అర్హులైన కవులకు సన్మానాలు జరిగేవి. వారికి అగ్రహారములు, బహుమతులూ ఇచ్చేవారు. అర్హతను బట్టి ఉన్నతోద్యోగములను కూడా ఇచ్చేవారు.

క్రీ॥శ॥ 1713-1752 మధ్యకాలంలో జయపురం సంస్థానాన్ని విశ్వంభరదేవ్,అనే ఓఢ్ర రాజు పరిపాలించేవాడు. అప్పటికి జయపురం సంస్థానం నందాపురం రాజ్యాంగా పిలువబడుతూ ఉండేది. విశ్వంభరదేవ్ సాహిత్యప్రియుడు. ఒరియా, తెలుగు భాషలలో పండితులను ఆదరించి, పోషించేవాడు. అటువంటి కవులలో శిష్టకరణ జాతీయుడైన శ్రీ దొంకాడ గోపీనాధ కవి యొకడు. ఈతనిని విశ్వంభరదేవ్ మంత్రిగా నియమించాడు.

ఓఢ్రుల ఆదికవి సారళాదాసు. ఈతనిని సర్వేశ్వరదాసు అని కూడా పిలిచేవారు. ఈతడు శూద్రుడు సారళాదాసు ఒరియాలో విచిత్ర రామాయణం, మహాభారతములను వ్రాశాడు. ఈతడు వ్రాసిన విచిత్ర రామాయణాన్ని శ్రీ దొంకాడ గోపీనాధ కవి



Scanned by CamScanner

గద్యరూపంలో తెలుగులోకి అనువదించాడు. దానిని ఇంకొక శిష్టకరణ కవి శ్రీ కళ్లేపల్లి వేంకట నరసింహమూర్తి పద్యరూపంలో అనువదించాడు. ఈ విధంగా కొన్ని ఒరియా గ్రంథములను తెలుగులోనికి, తెలుగు గ్రంథములను ఒరియా లోనికి తర్జుమా చేశారు శిష్టకరణ కవులు. గనుకనే "శిష్టకరణ కవులు అటు ఓఢ్రానికి, ఇటు ఆంధ్రానికి సారధి వంటివారు" అన్నారు కళాప్రపూర్ణ పురిపండా అప్పలస్వామిగారు - "ఆంధ్రులు - ఓఢ్ర సాహిత్యం" అనే వ్యాసంలో.

శిష్ట కరణములు 19, 20 శతాబ్దములలో వ్రాసిన గ్రంథములు, శతకములు, దండకములు, కవితల వివరములను సేకరించి 1929 సం॥లో సాహిత్య సరస్వతి శ్రీమాన్ దబీరు నారాయణమూర్తిగారు 'ఉత్కళీయాంధ్ర కవుల చరిత్ర' యను పుస్తకములో వ్రాశారు. ఈ వివరములు 1929 సం॥లో వెలువడిన 'బంధుసేవ' రథయాత్ర ప్రత్యేక సంచికలో ప్రచురితమైనది. ఆ వివరములనూ, నేను సేకరించిన మరికొన్ని వివరములనూ ఈ దిగువ పట్టికలో వ్రాస్తున్నాను.

| క్రమ సంఖ్య | శిష్టకరణ కవి పేరు | | వారి కవితలు |
| --- | --- | --- | --- |
| 1) | శ్రీ దబీరు వెంకటరాయ విషగ్వరుడు, జలుమూరు. | 1800 సం॥ | (1) శారీరము అయుర్వేద శాస్త్రము-శ్లోకరచన (2) వేంకటేశ్వర శతకము |
| 2) | శ్రీ దబీరు, భాస్కర తీర్థులు, కావ్యతీర్థబిరుదాంకితులు, జలుమూరు | 1835 సం॥ | ఈశ్వర శతకము |
| 3) | శ్రీ కళ్లేపల్లి వరాహనరసింహ వైయాకరణులు, శ్రీకాకుళం | 1838 సం॥ | (1) వివేక శతకము (2) హయగ్రీవ శతకము (3) ఋతుధ్వజ చరిత్ర (4) రామస్తవరాజ సప్తసతి (5) మానస బోధ (6) నరసింహ వ్యాకరణము. |
| 4) | శ్రీ కళ్లేపల్లి వేంకట నృశింహమూర్తి, కవీంద్రుడు | 1850 సం॥ | (1) విచిత్ర రామాయణము (నిర్వచన కావ్యము) (2) టెంకాడ గోపినాధ కవి వచన విచిత్ర రామయణమునకు పద్య అనువాదము. |
| 5) | శ్రీకళ్లేపల్లి నారాయణ కవి, శ్రీకాకుళం - | 1900 సం॥ | సిద్ధి వినాయక చరిత్ర, కొండకామేశ్వరి శతకము |
| 6) | శ్రీ లక్ష్మీ నారాయణ పాత్రకులు కొట్టుపాడు | 1922 సం॥ | (1) సన్మార్గ సంగ్రహము (2) భక్తి హిత (3) స్వర విద్య (4) ద్వివద దీపిక (5) హరి స్తవము (6) సప్తాంగ యోగము |
| 7) | శ్రీ దబ్బిరు తమ్మయ్య సిద్ధాంతి, మాల్కుదారు, వడ్డెవాడ సీపురము, జలుమూరు | 1905 సం॥ | క్షీర సాగర శయన (సీస శతకము) |
| 8) | శ్రీ దబీరు కృష్ణమూర్తి సూరి, మాల్కుదారు కృష్ణపురం, జలుమూరు | 1900 సం॥ | 'కళింగ' మాసపత్రిక స్థాపక, సంపాదకులు, (1) హనుమద్విలాసము (2) అధమర్ణాంధ భాస్కరము (3) మదన సాయక (4) కాంతిమతీ విలాసము (5) విక్రమార్కము (6) ఇంద్రస్తవము (7) మార్కండేయ విలాసము (8) కృష్ణసూరి ఘట్టములు (9) వాసిష్ట రామాయణము (10) మతత్రయ దీపిక (11) హనుమంత శకతము (12) సర్వమంగళా శతకము (13) ముఖలింగ శతకము (14) స్వయంభ్వీశతకము (15) మల్లికార్జున శతకము (16) గాణా పత్యము (17) శ్రీ విక్టోరియా (18) శ్రీ సుభద్రా పరిణయము (19) చిత్ర నళీయము (2) అనులోమ విలోమ శబ్దమాలిక (21) ఆత్మబంధు మొ॥ |
| 9) | శ్రీ దబ్బిరు దాలయ్య పాత్రకులు, డిప్యూటి తహశీలుదారు జలుమూరు | 1850 సం॥ | (1) సంగ్రహ రామయణము (2) దుంగాష్టకము |
| 10) | శ్రీ దబ్బిరు వేంకటకృష్ణ కవి, జలుమూరు | 1892 సం॥ | (1) కేశవ శతకము (2) హనుమంత శతకము (3) నీలకంఠ శతకము (4) వినాయక దండకము (5) నీలకంఠేశ్వర స్తోత్రము (6) బాలదర్పణ (7) మానస బోధ (8) సువర్ణేశ్వర స్తోత్రము |
| 11) | శ్రీ దబ్బిరు భాస్కర కవి, పారశెల్లి | 1887 సం॥ | వేంకటేశ్వర శకతము |
| 12) | శ్రీ బలివాడ వరహానరసింహము, శ్రీకాకుళం | 1878 సం॥ | అమ్మవారి దండకము |



Scanned by CamScanner

| | | |
|---|---|---|
| 13) శ్రీ ఖలివాడ సింహాచల కవి, గారబంద | 1900 సం॥ | (1) విరాట పర్వము (2) నారాయణ శతకము |
| 14) శ్రీ బలివాడ భాస్కర కవి, గారబంద | 1900 సం॥ | వేణుగోపాల శతకము |
| 15) శ్రీ బలివాడ జగ్గరాట్కవి, సోంపేట | 1900 సం॥ | (1) నారాయణ శతకము (2) సీతారామ శతకము (3) బుఢా లింగేశ శతకము (4) జాంబవతి శతకము (5) చంద్రశేఖర శతకము (6) సోమేశ్వర శతకము (7) దుండకావళి (8) చిత్రకేతోపాఖ్యానము (9) సత్యభామ ప్రత్యుత్తరము (10) శ్రీరామమంత్రస్తవ రాజము (11) శ్రీ లక్ష్మీ స్తవ రాజము (12) శ్రీ కోటి లింగేశ్వర పంచ చామర పన్నములు (13) నవగ్రహ స్తోత్రము (14) గణేశాష్టపది (15) శతకీర్తి శతపత్ర మార్తాండము (16) పతివ్రతా లక్షణ దర్పణము (17) కావ్య సంగ్రహము (18) చిత్ర విచిత్ర ప్రశ్నోత్తర మాల (19) లక్ష్మీ శతకము. |
| 16) శ్రీ వెంకయ్యా సిద్ధాంతి, బూరవెల్లి | 1886 సం॥ | రామాయణ చూర్ణికలు |
| 17) శ్రీ రామస్వామి, బూరవెల్లి | 1900 సం॥ | భాగవత కలాపము |
| 18) శ్రీ వేంకట కృష్ణ కవి వెదుళ్ల వలస | 1920 సం॥ | (1) అభిమన్య వధ (2) రామాయణ పదము |
| 19) శ్రీ బెహరా సీతారామయ్యా, పోలాకి | 1876 సం॥ | (1) సీతారామ శతకము (2) మల్లేశ్వరుని యేకాంత సేవ |
| 20) శ్రీ బెహరా అనంతరాంయ్యా, తులగాం | 1898 సం॥ | (1) రామస్తవరాజము (2) పారిజాతాపహరణము (వీధి నాటకము) |
| 21) శ్రీ బెహరా రామమూర్తి, ఇచ్ఛాపురం | 1898 సం॥ | రెడ్ల చరిత్ర |
| 22) శ్రీ బెహరా సూర్యనారాయణ, తులగాం | 1921 సం॥ | (1) శ్రీ వేంకటేశ్వర శతకము (2) వింశతి రత్నావళి |
| 23) శ్రీ మణిపాత్ర సీతారామకవి, కోటబొమ్మాళి, | 1870 సం॥ | సీతారామ శతకము |
| 24) శ్రీమణిపాత్ర భాస్కర కవి, లొద్దభద్ర | 1898 సం॥ | (1) భూలోక వైకుంఠము, (2) హరిహర శతకము (3) హర శతకము |
| 25) శ్రీరఘుపాత్ర మంగయ్య సిద్ధాంతి, కోటబొమ్మాళి, | 1870 సం॥ | (1) రామాయణ కీర్తనలు (2) మంగయ్య వ్యాకరణము |
| 26) శ్రీ భీమారావు పాత్రుడు, కోట బొమ్మాళి | 1900 సం॥ | పురోహిత దర్పణము |
| 27) శ్రీ డబ్బిరు రామయ్యా, యారబాడు | 1872 సం॥ | రంగనాయక శతకము |
| 28) శ్రీ రఘుపాత్ర చిన్న తమ్మయ్యా, యారబాడు | 1900 సం॥ | సీతా కళ్యాణ పదము |
| 29) శ్రీ రఘుపాత్ర రాధాకృష్ణ కవి, కోట బొమ్మాళి | 1900 సం॥ | రామలింగేశ్వర శతకము |
| 30) శ్రీమునవలస తాండవ కృష్ణమాచార్యులు, మునగవలస | 1896 సం॥ | నారాయణ శతకము |
| 31) శ్రీ కుప్పిలి కృష్ణమూర్తి కవి, ఎక్సైజ్ ఇన్స్పెక్టరు, విజయనగరం | 1898 సం॥ | (1) కాదంబరి (2) శ్రీ ఉత్కళ విప్రవంశ ప్రదీపిక |
| 32) శ్రీ వేంకట సూర్యనారాయణ, శ్రీకాకుళం | 1923 సం॥ | (1) సాముద్రికము (2) నలచరిత్రము |
| 33) శ్రీ కొర్లాం బుచ్చిపాత్రుడు, సారవకోట | 1900 సం॥ | (1) రామచంద్ర శతకము (2) రామపంచచామర పన్నములు |



Scanned by CamScanner

| | | |
|---|---|---|
| 34) శ్రీ కొల్లాం బైరాగిరావు, సారవకోట | 1920 సంll | గజేంద్ర మోక్షము |
| 35) శ్రీ కొల్లాం సూర్యనారయాణ, సారవకోట | 1923 సంll | రామాయణ నాటకము |
| 36) శ్రీ నౌపడ రామమూర్తి, నౌపడ | 1900 సంll | స్మరణామృతము |
| 37) శ్రీ అనంత పరనాయక కుమార స్వామి, తిలారు | 1900 సంll | రామ శతకము |
| 38) శ్రీ దబీరు సకల కోటీశ్వర శర్మ, జలుమూరు | 1924 సంll | (1) కాంచనాంగి పరిణయము<br>(2) అహాల్యా పురస్థియము. |
| 39) శ్రీ మునగవలస సింహాచలము, మునగవలస | 1926 సంll | (1) శశిరేఖా పరిణయము<br>(2) గజేంద్ర మోక్షము |
| 40) శ్రీ రఘుపాత్ర రాజపాత్రులు, తులగాం | 1920 సంll | అపద్బాంధవ శతకము |
| 41) శ్రీ రఘుపాత్ర వేంకటేశము, పర్లాఖిమిడి | 1920 సంll | భక్తరంగణి |
| 42) శ్రీ నౌపడ వేంకట రమణయ్య, నౌపడ | 1920 సంll | వేంకట రమణ శతకము |
| 43) శ్రీ పోలుమహామంతి అప్పారావు, మదనాపురం | 1925 సంll | తోసంగి సూర్యనారాయణ పత్ని వియోగ స్మరణ పద్యావళి |
| 44) శ్రీ దుర్గమహాంతి సీతారామశర్మ, సోంపేట | 1925 సంll | (1) సిలవేణీ పరిణయం (2) వృద్ధ లింగేశ్వర మహాత్మ్యము<br>(3) పంచానన శతకము (4) కుమార నీతి. |
| 45) శ్రీ డొంకాడ గోపీనాధకవి, మంత్రి, సందాపురం (జెయపురం) | 1735 సంll | ఒరియాలో ఆదికవి సారళాదాసు వ్రాసిన విచిత్ర రామాయణ గద్యకావ్యము తెలుగు అనువాదము. |
| 46) శ్రీ కుప్పిలి అనంతాచార్యులు, (శ్రీ వైష్ణవ మతాచార్యులు) కుప్పిలి | 1567 సంll | రామానుజ తరంగములు |
| 47) శ్రీ సీతారామ కవి, అల్లిపురం, విశాఖపట్నం | 1860 సంll | (1) చిత్రపతి పరిణము (2) లక్షణా పరిణయము |
| 48) శ్రీ గోపాలకృష్ణ కవి, అల్లిపురం, విశాఖపట్నం | 1897 సంll | మిత్రవిందా పరిణయము |
| 49) శ్రీ నరసింహాము, అల్లిపురం, విశాఖపట్నం, | 1840 సంll | అభినవ కృష్ణకుమారి |
| 50) శ్రీ సూర్యనారాయణ, శంబర | 1880 సంll | (1) మదన గోపాల మాలిక (2) వనవిహారము |
| 51) శ్రీ కుప్పయ్య, అల్లిపురం, విశాఖపట్నం | 1880 సంll | (1) సర్వశబ్ద సంబోధిని నామక (2)సంస్కృత నిఘంటు పరిశీలన<br>ముహూర్త దర్పణము |
| 52) శ్రీ నారసింహకవి, కుప్పిలి | 1877 సంll | భద్రగిరి ధామ రామ శతకము |
| 53) శ్రీ వేంకటనరసింహ కవి, కుప్పిలి | 1870 సంll | రామాయణ కీర్తనములు |
| 54) శ్రీ రామకృష్ణ కవి, కుప్పిలి, | 1820 సంll | విష్ణు వర్ధనీయము |
| 55) శ్రీ రాధాకృష్ణ కవి, డబీరు, కలువల పల్లి | 1750 సంll | గజానాభాభ్యుదయము |
| 56) శ్రీ డబీరు అచ్యుత కవి, దివ్వెల (దిమిలి) | 1796 సంll | కలువాయి శతకము |
| 57) శ్రీ డబీరు సరసకవి, | | |
| 58) శ్రీ మధుమంత్రి బలరామదాసకవి, తట్టికోట | 1750 సంll | (1) గరుడాచల విలాస ప్రబంధము,<br>(2) శ్రీ కూర్మ మజిలీలు |



Scanned by CamScanner

| | | |
|---|---|---|
| 59) శ్రీ పక్కి అప్పయ్యమంత్రి,<br>వాల్లేరు | 1780 సం॥ | చాటువులు |
| 60) శ్రీ పక్కి లక్ష్మీనరసయ్య,<br>పాల్తేరు, | 1800 సం॥ | కర్మ విపాకము |
| 61) శ్రీ పక్కి వేంకటనరసయ్య<br>విశాఖపట్టణం | 1800 సం॥ | (1) శకుంతలా పరిణయము (2) కుమారీ శతకము (3) అమర పదకల్ప ద్రుమము (నిఘంటువు) (4) చందోదర్పణము |
| 62) శ్రీ పక్కి అప్పలనరసయ్య<br>అల్లిపురం, విశాఖపట్నం | 1900 సం॥ | (1) వేంకటేశ్వర శతకము (2) త్రినాధ వ్రత కల్పము (3) ముకుందమాల, (4) కుమార శతకము (5) అవసర ప్రసంగావళి (6) హేమంతా నిర్వచన ప్రబంధము స్త్రీ నీతిసారము |
| 63) శ్రీ పక్కి జగ్గకవి,<br>విజయనగరం | 1900 సం॥ | |
| 64) శ్రీ రంగనాయకులు | | |
| 65) శ్రీ పూడిమడక అప్పలనర్సయ్య,<br>పూడిమడక | | నిర్వచన స్వరదర్పణము<br>నరసింహశతకము |
| 66) శ్రీ ప్రతాపరావు అప్పన్న,<br>వీరసాగరము | 1898 సం॥ | నరసింహశతకము |
| 67) శ్రీ పతనాయక గోపీనాధకవి,<br>సందాపురం (జయపురం) | 1800 సం॥ | హరి శతకము |
| 68) శ్రీ శేఖరమంత్రి నరసింహము,<br>దిమిలె | 1896 సం॥ | (1) దశావతార పద్యములు<br>(2) పార్వతీ దండకము (3) వర్ష పద్యములు<br>(4) నూకాలమ్మ దండకము |
| 69) శ్రీ శేఖరమంత్రి వేంకనార్యుడు,<br>దిమిలె | 1896 సం॥ | కోటిపల్లీశ శతకము |
| 70) శ్రీ బెహరా రామకృష్ణ కవీంద్రుడు,<br>బొంతల కోడూరు | 1860 సం॥ | (1) నలచరిత్ర (2) లక్ష్మణ విజయం<br>(3) జగన్నాధ విలాసము (4) ధర్మాంగద చరిత్ర |
| 71) శ్రీ బెహరా లక్ష్మి నరసయ్య శర్మ,<br>అల్లిపురం, విశాఖపట్టణము | 1920 సం॥ | (1) కుమార విజయము (2) నవగంగా పరిణయము (3) మధురామాయణము (4) హయగ్రీవ శతకము (5) లోకజ్ఞాన బోధిని (6) మైరావణ చరిత్ర (7) నారసింహ శతకము (8) సిగరెట్టు దండకము (9) కృష్ణ లీలా విలాసము (10) శ్రీరామకీర్తనము (11) అమ్మవారి దండకము (12) భజగోవిందములు (13) భగవద్గీత తోహరాలు (14) అంబరీషోపాఖ్యానము (15) సుబుద్ధి శతకము |
| 72) శ్రీ దామన కవి, | (బొబ్బిలి తాలూకా) | గౌరీ సంవాదము |
| 73) శ్రీ నాగుమంత్రి చినకామయ్య,<br>దేశపాత్ర పాలెము | 1898 సం॥ | పైడితల్లి దండకము |
| 74) శ్రీ కంఠిమంత్రి సన్యాసయ్య,<br>అల్లిపురం, విశాఖపట్టణము | 1879 సం॥ | చంద్రదర్శిని నింద |
| 75) శ్రీ కంఠిమంత్రి వెంకయ్య,<br>భీముని పట్నం | 1866 సం॥ | సంక్షేప రామాయణము |
| 76) శ్రీ కంఠిమంత్రి నరసింహదాసు,<br>పాంద్రంగి | 1916 సం॥ | (1) ఆత్మ శతకము (2) రామ శతకము<br>(3) మానస (4) ఈశ్వర సుజ్ఞాన బోధ మార్గము |
| 77) శ్రీ త్యేడ సింహాచల కవి,<br>త్యేడ | 1862 సం॥ | వరలక్ష్మీ శతకము |
| 78) శ్రీ త్యేడ గోపీనాధుడు,<br>పాచిపెంట | 1800 సం॥ | ముకుంద శతకము |
| 79) శ్రీ దశమంతరావు అప్పలనరసయ్య,<br>అల్లిపురం, విశాఖపట్టణము | 1900 సం॥ | (1) కౌశల్యాతనయ శతకము<br>(2) నారాయణ శతకము |



Scanned by CamScanner

| | | | |
|---|---|---|---|
| 80) | శ్రీ ఎల్లుమహంతి సూర్యనారాయణ పాత్రులు, పాలకొండ, | 1859 సం॥ | సదయ గోపాల విలాసము |
| 81) | శ్రీ నారసింహపాత్రులు, పాలకొండ | 1864 సం॥ | జాతక దర్పణము |
| 82) | శ్రీ ఎల్లు మహంతి ఆదినారాయణ పాత్రులు, పాలకొండ | 1912 సం॥ | వరహాచరిత్రము (జార్జి చక్రవర్తి ఢిల్లీ దర్బారు సందర్భమున అనగా తే 12.12.1911 దీన ప్రచురింపబడినది) |
| 83) | శ్రీ కనపాక నరసింహము, పాలకొండ | 1895 సం॥ | ఆంగ్లేయ భాషా కవి. వీరి రచనల వివరములు తెలియలేదు. |
| 84) | శ్రీ భాసూరు జగన్నాథ కవి, భాసూరు | 1870 సం॥ | (1) కృష్ణ శతకము (2) కపిల శతకము (3) నారాయణ శతకము |
| 85) | శ్రీ వాండ్రంగి గోపాలకృష్ణ సిద్ధాంతి, వాండ్రండి | | పారాశరి |
| 86) | శ్రీ బలివాడ జగన్నాథం, వాసుదేవ పట్టణము, | 1862 సం॥ | రామయణ చూర్ణికలు |
| 87) | శ్రీ దబీరు వేంకట రాజనకవి, బూరిజ వలస | 1883 సం॥ | వేంకటేశ్వర శతకము |
| 88) | శ్రీ భాసూరి శ్రీరామ పాఠకులు, పాలకొండ | 1882 సం॥ | శిబి హరికథ |
| 89) | శ్రీ దశమంతరావు రామమూర్తి, అనకాపల్లి | 1902 సం॥ | మదన మోహన |
| 90) | శ్రీ పతసనాయక సూర్యనారాయణోపాధ్యాయులు, బొబ్బిలి | 1923 సం॥ | (1) రామకథా సుధారసము (2) గీతా భారతము (3) గీతా సారము (4) కవి కదంబము (5) కవి దర్పణ ఛందస్సారము (6) బాలబోధ (7) నారాయణ దండకము (8) పుత్ర శతకము (9) గౌడ నియోగి రత్నభూషణము (10) సంక్షేమ రామాయణము (11) కృష్ణ స్తవము (12) లక్ష్మి స్తవము (13) శివదర్శిని విమర్శాఖండము |
| 91) | శ్రీ గర్భాం అప్పారావు, బి.ఏ. విజయనగరం | | (1) లోక బాంధవ శతకము, (2) యయాతి చరిత్రము |
| 92) | శ్రీ పతస నాయక రామమూర్తి కవి, కోటగండ్రేడు, | 1924 సం॥ | (1) కపోత వాక్యము (2) శ్రీరామ హృదయము (3) రాఘవ శతకము (4) రామలింగేశ్వర శతకము (5) దేవయాన (6) రుక్మిణీ పరిణయ ప్రబంధము (7) సుశీల (8) గయ్యాళి గంప |
| 93) | శ్రీ బలివాడ నారాయణ దాసు, బూర్జ | 1921 సం॥ | (1) కుచేలోపాఖ్యానము (హరికథ) (2) గుణనీతి (3) సావిత్రి పరిణయము (4) శ్రీయాళ (5) హరిశ్చంద్ర (హరికథ) (6) త్రినాథ మేళా (7) జయప్రద అరసవెల్లి క్షేత్రమహాత్మ్యము |
| 94) | శ్రీ ఉరిటి సూర్యనారాయణ, మంతిన | 1921 సం॥ | (1) గౌరంగ లీలామృతము (2) శత పుష్పాంజలి |
| 95) | శ్రీ ఉరిటి జానకీరామ పాఠనాయక్, కర్గపురం, | (1901 -1954) | (1) బ్రతుకుబాట (2) ఇదా ప్రపంచము (3) నల్ల తపాలా కోర్ (4) జగతి తీరు |
| 96) | శ్రీ సాహిణి వేంకటలక్ష్మీపతిరావు, రిటైర్డు సూపరింటెండింగ్, ఇంజినీర్, రామ్‌నగర్ విశాఖపట్నము | | |
| 97) | శ్రీ బలివాడ కాంతారావు, నవలా రచయిత, శాంతినగర్, విశాఖపట్టణము | | (1) దగాపడిన తమ్ముడు (2) సంపంగి (3) వంశధార (4) పుణ్యభూమి (5) ఢిల్లీ మజిలీలు మొదలగు 19 సాంఘిక నవలలు, 250 క పైగా కథానికలు, 5 నాటకములు, అనేక రేడియో నాటికలు. |
| 98) | శ్రీ గణేష్ పాత్రో, సినీ రచయిత, మదరాసు | | (1) పావలా (నాటిక) (2) కొడుకు పుట్టాల (నాటిక) మరికొన్ని నాటికలు |



Scanned by CamScanner

| | | |
|---|---|---|
| 99) శ్రీ వాం(డంగి రామారావు (భావశ్రీ)<br>తెలుగు పండితులు, పత్రికా విలేఖరి,<br>సినీ పాటల రచయిత, సంతవురిటి | | (1) భావశ్రీ (2) పంచవటి<br>(3) రుక్మిణీ కృష్ణ (నాటకం) (4) వెంకటేశ్వర సప్తతి<br>(5) వెన్నెల వెలుగులు (6) క్రియాకల్పవల్లి (7) క్రీస్తు పురాణము (8) వీధి దీపాలు (9) మెఱపు తీగలు (10) మధుర స్వరాలు (11) పారిజాత పరిమళాలు (12) రసాభాసం (13) అర్థాలు-అనార్థలు (14) ఆశయాలు (15) ఆశలు-ఆశయాలు (16) అభ్యుదయ భాగవతము (17) చరమ చాంపేయాలు (18) జ్ఞాన గీతావళి, (19) శ్రీరామలింగేశ్వర దండకము (20) గీతా ప్రబోధము (21) కనువిప్పు (22) హృదయవీణ (23) షేక్స్పియర్ రాగాలు |
| 100) శ్రీ॥శ్రీ॥ కుమారి సదాశివుని భారతాంబ,<br>అంపలాం | 1981 సం॥ | శివ శతకం |
| 101) శ్రీమనాపురం అప్పారావు, బి.ఏ.<br>నవలా రచయిత, మదరాసు | | అసంఖ్యాకమైన సాంఘిక నవలలు |
| 102) శ్రీ ఇటికె గోపాలకృష్ణ, ఎం.ఏ. ఎల్.ఎల్.బి.<br>ప్రభుత్వ కళాశాల, శ్రీకాకుళం | | ఆధునిక ఐరోపా చరిత్ర |
| 103) శ్రీ ఆర్.ఎన్. పట్నాయక్,<br>బరంపురం | | The Salvation of God, మరికొన్ని |
| 104) శ్రీ పట్నాయకుని నారాయణ మూర్తి పట్నాయక్,<br>(పట్నాయక్ కవి) విశాఖపట్నం | | (1) కులం-నాటకం (2) సరసాల సాని -నాటకం (3) సంక్రాంతి-నాటకం (4) అభాగ్యులు-నాటకం (5) దేశం కోసం-నాటకం (6) దీక్ష-నాటకం (7) మా పల్లె -నాటకం (8) బంగారు దేశం - గేయ నాటిక (9) తాతయ్య మాట - గేయనాటిక (10) పల్లెసీమబుఱ్ఱకథ. |
| 105) ప్రౌఢకవి, కవితా కోవిద, నవ గీతాచార్య<br>బిరుదాంకితులు శ్రీ పి.వి.యస్. పాత్రో, పాచిపెంట | | (1) పూల రేకులు (బాలసాహిత్యము) (2) రసికజన మనోభిరామ (శృంగార వ్యంగ్య కావ్యము) (3) సగుణ నిర్గుణ తత్వ శ్రీరామ కందములు (4) మెదడుకు మేత (10 భాగములు) (5) ఎక్స్‌రే (కవితలు) (6) చీపురుకట్ట శతకము |
| 106) శ్రీ పి. మోహన్ ఎమ్.ఏ. బి.యిడి.<br>(బహుభాషావేది, సాహిత్య కౌముది,<br>ఆంధ్రరవీంద్ర బిరుదాంకితులు) సైనిక్ స్కూలు,<br>కోరుకొండ. | | తీర్పులు కవితలు |
| 107) కవిభూషణ, ఆంధ్రభాషా విశారద<br>శ్రీ॥శ్రీ॥ బగ్గాం సన్యాసప్పన్న కవి, భాగవతార్,<br>వసాది గ్రామం, గంట్యాడ పోష్టు,<br>(వయా) విజయనగరం<br>15-2-1915 - 7-12-1979 | | (1) చిత్రకేతూపాఖ్యానము (హరికథ)<br>(2) జడభరత చరితము (హరికథ)<br>(3) భక్త కల్పాంగము (శతకము)<br>(4) వివేక కౌముది (శతకము)<br>(5) శ్రీ రామలింగేశ్వర స్తుతి (దండకము)<br>(6) గీతాసారము (గేయము)<br>(7) తిన్నని బత్తి (అచ్చ తెలుగు పద్యకావ్యము)<br>(8) గిరిజా పరిణయము<br>(9) మత్స్యావతారము<br>(10) శ్రీ సత్యనారాయణ వ్రత మహాత్మ్యము (హరికథ)<br>(11) విశ్వ సౌభాగ్యము (ఖండ కావ్యము)<br>(12) స్వతంత్ర (జాతీయ గేయము)<br>(13) శకుంతలా రామాయణము (గీతపద్యకావ్యము) |
| 108) శ్రీ ఉరిటి సూర్యనారాయణ,<br>శిరిపురం | 1980 సం॥ | భక్త కైకేయి (పద్య కావ్యము) |
| 109) శ్రీ కుప్పిలి ఉమామహేశ్వరరావు ఎమ్.ఎ.,<br>వాసుదేవ పట్నం | 1968 సం॥ | విశ్వేశ్వర శతకము |



Scanned by CamScanner

| | | |
|---|---|---|
| 110 ) శ్రీ బలివాడ సుందరరావు,<br>ఉపాధ్యాయులు, శ్రీకాకుళం | 1985 సం॥ | (1) నిత్య పారాయణము (2) భజన పాటలు<br>(3) శ్రీకృష్ణ భగవద్గీతోపదేశ రత్నములు (4) కళి సంతరణ మంత్ర ప్రభావము (5) మానవ జన్మ - జన్మ సాఫల్యత (6) చాతుర్మాస, కార్తీక మాస, ధనుర్మాస వ్రత విధానములు (7) శ్రీమద్రామాయణ గేయామృతము (8) ఆధ్యాత్మిక ప్రబోధము మొదలగునవి. |
| 111) శ్రీ బెహరా సింహగిరి పట్నాయక్<br>కొర్లాం, (గారమండలం) | | ఏమి తినాలి, ఎందుకు తినాలి<br>(వైద్య విజ్ఞాన శాస్త్ర గ్రంథము) |
| 112 ) శ్రీ వంతరాం రామకృష్ణారావు,<br>వంతరాం | | (1) ఘంటాపథ వ్యాఖ్య (బాల వ్యాకరణము)<br>(2) ముక్త లక్షణ కౌముది (వ్యాకరణ గ్రంథము) |
| 113 ) శ్రీ ఆగూరు సింహాచలం పట్నాయక్,<br>ఆగూరు కంచరాం | | ఋతు సంహారం |
| 114 ) శ్రీ కుప్పిలి రామకృష్ణ రంగారావు, ఎమ్.ఎ.,<br>వాసుదేవపట్నం | | రామచంద్ర ప్రభో (శతకము) |
| 115 ) శ్రీ కొండ వలస శ్రీనివాసరావు,<br>ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల,<br>టెక్కలి. | | సంస్కృతి (కవితా సంపుటి) |
| 116 ) శ్రీరఘుపాత్రుని రామారావు,<br>కర్గపూర్ | | (1) శ్రీరామస్తోత్రమాల (2) ధ్యాన స్తోత్రమాల<br>(3) శ్రీ కృష్ణ గీతారసామృతము<br>(4) శ్రీమన్మానస రామగీతారసామృతము |
| 117 ) శ్రీ సాహిణి సూర్యనారాయణ,<br>బలగవీధి, శ్రీకాకుళం | | (1) నీతి శతకము<br>(2) భావ వాహిణి |
| 118 ) శ్రీ బాడండి చిరంజీవి పట్నాయక్,<br>మకువ్వ | | |
| 119 ) శ్రీ డొంకాడ అప్పల నర్సయ్య<br>గర్భాం | | (1) సమయోచిత పద్య రత్నావళి<br>(2) వేంకటేశ్వర శతకము |
| 120 ) జ్యోతిషాచార్య పక్కి సూర్యప్రకాశరావు,<br>శ్రీరామనగర్ | | (1) భజగోవింద శ్లోకములు (తెలుగు అనువాద పద్యములు)<br>(2) శ్రీమద్భగవద్గీత (ఆంధ్ర పద్యానువాదము)<br>(3) శ్రీ జాతక దర్శిని (పద్యములు) |
| 121) ఉరిటి రామ, లక్ష్మణ కవి సోదరులు,<br>శ్రీకాకుళం బలగవీధి, శ్రీకాకుళం. | | సింహాచలక్షేత్ర మహాత్యము |

Scanned by CamScanner

# శిష్టకరణముల ఆచారములు, మాతృభాష

మన దైనందిన జీవితములో ప్రధానమైనది భోజనము. తెలుగువారి భోజనములో ఒక ప్రత్యేకత ఉన్నది. ఉత్తర హిందూ దేశములోని ప్రజలు తప్పనిసరిగా గోధుమ రొట్టెలను తింటారు. ఉప్పుడు బియ్యం అన్నమే తింటారు గాని ఆంధ్ర రాష్ట్రంలో పచ్చి బియ్యం అన్నం తింటారు. ఉప్పుడు బియ్యం అన్నం తింటారు దక్షిణ హిందూ దేశంలో కూడా వండుతారు. ఉత్తర హిందూ దేశంలోనైతే పప్పును మన పులుసు మాదిరిగా పలుచగా వండుతారు. కందిపప్పు, పెసరపప్పులను ముద్దగా వండుతారు. వాళ్లు చింతపండుగాని ఇంకే పులుపు పదార్థాన్ని గాని వాడరు. దక్షిణాదివారు పప్పు పులుసు మాదిరిగా సాంబారు, కూట్‌లు వండుతారు. ఐతే ఉత్తరాదివారి పప్పులాగా పలుచగా ఉండదు. ఆంధ్రప్రదేశ్ పచ్చళ్లు, ఊరగాయలలో కూడా ప్రత్యేకత ఉన్నది. ఆంధ్రదేశంలో తయారైన ఊరగాయ, ఆవగాయ, పచ్చళ్ల రకాలు దేశంలో ఇంకెక్కడా తయారుకావు. ఇవిగాక కందిపొడి, పెసరుపొడి, పడియాలు, అప్పడాలు ఎన్నో రకాలు, ఎన్నెన్నో రకాలు. ఆంధ్రులు తిన్నంత కారం, పులుపు ఇంకెవరూ తినరు, తినలేరు, బియ్యం పిండితో తయారు చేసే 'అరిసెలు' ఆంధ్రుల ప్రత్యేక పిండివంటకం, దేశంలో ఇంకే ప్రాంతములోనూ అరిసెలు చేయరు. ఉత్తర హిందూ దేశంలో తీపి పిండివంటకాలు ప్రీతికరమైనవి. ఆంధ్రప్రదేశ్‌లో తీపి అంతగా తినరు. శ్రీకృష్ణదేవరాయలు 'ఆముక్తమాల్యద'లో ఆంధ్రుల భోజనాన్ని వర్ణించాడు. శిష్టకరణముల పూర్వులు వంగదేశీయులు అయినప్పటికీ ఆంధ్రప్రాంతపు భోజనమునకు అలవాటుపడ్డారు. అదే విధంగా ఒరిస్సా రాష్ట్రములో స్థిరపడిన శిష్టకరణములు ఒరియా వారి భోజనమునకు అలవాటు పడ్డారు.

శిష్ట కరణములు ఆర్య సంతతివారు, ఆర్యులు గొడ్డు మాంసాన్ని తినేవారు. గొడ్డు మాంసాన్ని తినని బ్రాహ్మణుడు పశువుగా జన్మిస్తాడని వేదములలోనూ, స్మృతులలోనూ ఆర్యులు వ్రాశారు. రామాయణ, మహాభారతములలోనూ వ్రాశారు. రాజసూయ యాగం చేసి ధర్మరాజు బ్రాహ్మణులకు మాంసాహారాన్ని పెట్టాడట. (వ్యాస భారతంలో వ్రాయబడినది తెలుగు తర్జుమాలో వ్రాయలేదు).

"గోవుల వధియించి, గోమాంసమును భుజించు/ వేద
రుషుల కంటె యెవడు పాపి?! ముద్దతినని లేదు
యెద్దు మాంసము, సోమ/ రసములేక బ్రాహ్మ
రుషులునాడు" అని వ్రాశారు ఈశ్వర ప్రభు.

క్రీ॥శే॥ నార్ల వెంకటేశ్వరరావుగారు ఈ క్రింది పద్యాన్ని వ్రాశారు.

"ఘోర పాపమేని గోమాంస భక్షణ/ ఎవరు పాపి
ఋషిని మించి?!/ పప్పుకూడు ఋషికి చప్పిడి కూరరా/
నవయుగాల బాట నార్లమాట"

వీరుడు, శూరుడు, స్ఫురద్రూపి, ధృఢకాయుడు అయిన కుమారుడు కలగాలంటే గర్భిణీ స్త్రీకి ఏ మాసంలో ఏ మాంసాన్ని తినిపించాలో మనుస్మృతిలోని ఈ క్రింది శ్లోకములో చెప్పబడినది.

శ్లో॥ ద్వౌమాసౌ మత్స్య మాంసేన
తీన్ మాసాన్ హారిణేవతు
ఔరభ్రేణాథ చతురః శాకునే నాథ పంచవై
షణ్మాసాం ఛార మాంసేన పార్షతేన చసప్తవై
అష్టావేణస్య మాంసేన శౌరవేణనవైవతు

పెండ్లి కుమారుడు అత్తవారి ఇంటికి వివాహానికై వచ్చినపుడు వాకిలిలో ఒక చూలుకాని పడ్డపెయ్యను కట్టే ఆచారం ఈనాటికీ కొందరు బ్రాహ్మణులలో ఉన్నది. పూర్వం పెండ్లి కుమారుడు ఆ పడ్డను చూచి 'సరే' అంటే ఆ పడ్డను చంపి, దాని మాంసాన్ని వండి పెట్టేవారట పెండ్లి కుమారునికి తన కుటుంబ సభ్యులకూ, పెండ్లి కుమారుడు 'తీసివేయండి' అని అంటే ఆ పడ్డను చంపేవారు కాదట. గొడ్డు మాంసాన్ని తినే ఆచారం పోయినా పడ్డ పెయ్యను వాకిట కట్టే ఆచారం పోలేదు కొన్ని బ్రాహ్మణ కుటుంబాలలో.

మనది వ్యవసాయిక దేశం. ఇప్పటిలాగ ఆనాడు విద్యుచ్ఛక్తితో బావుల నుండి నీరు వెలికి తీసే యంత్రశక్తిగాని, ట్రాక్టర్లనూ, లారీలనూ వ్యవసాయములో ఉపయోగించే సదుపాయములు లేవు. అన్నిటికి పశువుల సహకారం అవసరమయ్యేది. ఆహారం కోసం గొడ్లను చంపితే వ్యవసాయినిక గొడ్లు లేకుండా పోతుందనే ఉద్దేశం కలిగి గొడ్ల మాంసాన్ని తినడం నిషేధించి యుండవచ్చుననిపిస్తున్నది. బౌద్ధ, జైన మతాల వారు జీవహింసను నిషేధించారు. అహింసావాదంద్వారా దక్షిణ హిందూ దేశంలోని బ్రాహ్మణులు నేటికీ మాంసాహారులే. గాని వారునూ గొడ్డు మాంసాన్ని తినరు.

శిష్టకరణములు ఉత్తర హిందూ దేశములోని గౌడ దేశము నుండ వచ్చినవారు కదా! వీరు 'పట్టు నాయకులు' (ప్రధాన సైనికాధిపతులు)గా ఉండేవారు. మాంసం తినకుండా ఎలా కండలు పెంచగలరు? ఐతే శిష్టకరణములు పొటేలు మాంసాన్నిగాని,



Scanned by CamScanner

కోడి మాంసాన్ని గాని తినేవారు కారు. కారణం తెలియదు. మేక మాంసాన్ని, బాతు మాంసాన్ని తినేవారు. ఈనాడు చాలా కుటుంబాలు పొటేలు మాంసాన్నీ కోడి మాంసాన్నీ తింటున్నాయి. వంగదేశీయులకు చెరువు చేపలు ప్రీతికరమైనవి. పెరడులలో, చిన్న చిన్న చెరువులు త్రవ్వించి, వాటిలో చేపలను పెంచి, అవసరమైనప్పుడు గేలంతో చేపలను పట్టడం సర్వసాధారణం. తమ పూర్వులు వంగదేశీయులు కావడం వలన అనుకుంటాను శిష్టకరణములకు చెరువు చేపలంటే ప్రీతి.

వస్త్రధారణ విషయానికి వస్తే ఔత్తరాహులు నడికట్టు కట్టి నాలుగున్నర గజాల ధోవతులను కడతారు. ఆంధ్రులు మూడు గజాలు లేక మూడున్నర గజాల ధోవతులనే కడతారు. ఆంధ్రప్రాంతాలలో నాలుగున్నర గజాల ధోవతులు లభ్యం కావు. గనుక శిష్టకరణములు కూడా మూడు గజాల ధోవతులను కట్టడానికి అలవాటుపడ్డారు. ఇప్పుడు ధోవతులను కట్టేవారి శాతం అతి తక్కువ.

ఉత్తర హిందూ దేశంలో మహిళలు 'ముసుగు' వేసుకోవడం ఆచారం. శిష్టకరణముల పూర్వులు ఉత్తర హిందూ దేశము నుండి వచ్చినవారు గనుక వీరిలో కూడా ఆ ఆచారం ఉండేది గనుకనే 'పరజాల పాల్ శిష్టకరణాల సొమ్ము' అని వ్యాఖ్యానించాడు అడిదము సూరకవి.

పూర్వం స్త్రీకి స్వాతంత్రం ఉండేది కాదు. స్త్రీ గడప దాటి బైటకు పోకూడదు.

శ్లో॥ "పితా రక్షతి కౌమారే, భర్తా రక్షతి యౌవనే,
పుత్రోరక్షతి వార్ధిక్యే, నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి"

స్త్రీకి కౌమార దశలో తండ్రి, యౌవన దశలో భర్త, వార్ధక్యంలో కుమారుడూ పోషించి, రక్షించవలసిన బాధ్యత ఉన్నది. గనుక స్త్రీకి స్వాతంత్ర అవసరం లేదన్నారు. ఈనాడు స్త్రీ కూడా ఉద్యోగము చేసి, భర్తకు సహాకరిస్తే గాని ఇల్లు గడవడం లేదు.

శాలివాహన వంశస్థుడైన హాల మహారాజు అంటాడు

శ్లో॥ హసిత మదర్శిత దర్శనం, భ్రమిత మనిష్క్రాంత దేహళీ
దేశమ్, దృష్టి మనుషిప్త ముఖం, మార్గ న్యాయం కుల వధూనామ్ .

అని స్త్రీ నవ్వవచ్చునట! గాని ఆ నవ్వు పెదవులపై మాత్రం కనిపించాలట. స్త్రీ తిరగవచ్చునట! గాని ఇంటి గడపదాటకూడదట. స్త్రీ చూడవచ్చునట! గాని తలను పైకి ఎత్తకూడదట. దీనిని బట్టి ఆనాటి స్త్రీ జీవితం ఎంత దుర్భరంగా ఉండేదో, ఎటువంటి సాంఘిక కట్టుబాట్లకు లొంగి ఉండవలసి వచ్చేదో అర్థమౌతుంది.

శిష్టకరణములలో స్త్రీలు మామగారికీ, బావగారికీ కనిపించకూడదు, వారితో మాట్లాడకూడదు. కీ॥శే॥ పక్కి వెంకట నరసయ్య గారు క్రీ॥శ॥ 1800 ప్రాంతములో వ్రాసిన కుమారీ శతకములోని ఈ క్రింది పద్యములో ఆనాటి ఆచారాలను ప్రతిబింబింపజేశారు.

కం॥ పెనిమిటి వలదని చెప్పిన
పనియెన్నడు చేయరాదు, బావల కెదుటన్
గనబడగరాదు కోపము
మనమున నిడుకొనక యెపుడు మసలు కుమరీ.

మామలకు, బావలకూ కనబడకపోవడం, వారితో మాట్లాడకపోవడం శిష్టకరణముల ఆచారము, కొన్ని కుటుంబాలలో ఈనాటికీ ఈ ఆచారాన్ని పాటిస్తున్నారు.



Scanned by CamScanner

## శిష్టకరణముల మాతృభాష

శిష్టకరణముల మాతృభాష 'ఒరియా' అని వ్రాస్తూ ఉంటాం గాని వాస్తవానికి శిష్టకరణములు మాట్లాడే భాషకూ 'ఒరియా' భాషకూ చాలా వ్యత్యాసం ఉన్నది. శిష్టకరణములు మాట్లాడే భాష బెంగాళీ, ఒరియా భాషలమిశ్రమం అంటాను నేను. శిష్టకరణములు తూర్పు బెంగాల్ ప్రాంతము నుండి ఈ ప్రాంతానికి వచ్చి, యిచ్చట ఒరియా, తెలుగు భాషలను నేర్చారు. గాని మాతృభాషయైన బెంగాలీని పూర్తిగా మరువలేదు. బెంగాలీ, ఒరియా భాషలు సంకరమై ఒక కొత్త భాష తయారైంది. దీనిని శిష్టకరణముల భాష అనవచ్చును. దీనికి లిపిలేదు. తెలుగు, కన్నడ, తమిళ భాషలు ఒకే కుటుంబానికి చెందినవి. అదే విధంగా హిందీ, ఒరియా, బెంగాలీ, అస్సామీ భాషలు ఒకే కుటుంబానికి చెందినవి, బెంగాలీ, ఒరియా, శిష్టకరణ భాషలలో కొన్ని మాటలను పరిశీలిద్దాం.

| బెంగాలీ | ఒరియా | శిష్టకరణ భాష |
|---|---|---|
| హతి | హతీ | హత్తి |
| బచ్చుర్ | బచ్చురి | బచ్చురి |
| సర్ప | సపా | సప్పొ |
| మాఛ్ | మచ్చొ | మచ్చొ |
| గురు | గొరు | గొరు |
| కుకుర్ | కుకురొ | కుక్కురొ |
| బాఘ్ | బఘొ | భాగొ |
| కాక్ | కవు | కవు |
| చిల్ చిల్లా | చిల్లా | చిల్లా |
| పీఠ్ | పిఠ్ఠి | పిఠ్ఠి |
| బూక్ | బుకు | బుక్కు |
| హాత్ | హత్తొ | హత్తొ |
| నఖ్ | నొఖ్ఖొ | నొఖ్ఖొ |

పై మాటలలో 'ఒరియా' మాటలకూ, 'శిష్టకరణ భాష' మాటలకూ దగ్గర సంబంధం ఉన్నట్టుగా కనిపిస్తుంది. గాని క్రియావాచకానికి వచ్చేటప్పటికి 'బెంగాలీ', 'శిష్టకరణ భాష'లు సన్నిహితంగా ఉన్నట్టు రూఢీ అవుతుంది. ఎలాగునంటే- బెంగాలీలో 'కి కొర్ఛిన్' అనే దానిని శిష్టకరణ భాషలో 'కిసి కొరచ్చు' అంటాం. దానినే ఒరియాలో 'కోణా కొరుచు' అంటాం. అదే విధంగా బెంగాలీలో 'కొథాయ్ జచ్చెన్' అనే దానిని శిష్టకరణ భాషలో 'కోఠాకు జవ్వచ్చు' అంటాం. దానినే ఒరియా లోనైతే 'కోడె ఔచు' అంటాం

## శిష్టకరణముల వైవాహిక విషయములు

'వివాహం' అంటే 'అతి రహస్యంగా ఉంచుకోవలసిన ఉద్దేశాన్ని బహిరంగంగా ప్రకటించడం' అని నిర్వచించాడు సుప్రసిద్ధ ఆంగ్ల నాటక రచయిత జార్జ్ బెర్నాడ్‌షా. అనేక పాశ్చాత్య దేశాలలో వివాహమొక ఒప్పందం మాత్రమే. ఒప్పంద కాలం పూర్తి అయిన తరువాత భార్యా భర్తల బంధం విచ్ఛిన్నమై ఎవరికి వారే అన్నట్టు జీవిస్తారు.

మన దేశంలో వివాహాలు చట్టబద్ధంగానో, మతపరమైన ఆచార బద్ధంగానో లేక సాంఘిక ఆచార బద్ధంగానో లైంగిక సంబంధాన్ని కలిగి ఉండటాన్నీ, సంసార జీవితాన్ని గడపటాన్నీ వివాహంగా నిర్వచించారు మన పూర్వులు. కుటుంబ వ్యవస్థకు వివాహం పునాది వంటిది. వివాహం వలననే కుటుంబం ఏర్పడుతుంది. పైని చెప్పినసట్టు స్త్రీ, పురుషుల లైంగిక వాంఛను తీర్చుకోవడం కోసం మాత్రమే కాదు. సంతాన ప్రాప్తికీ, తద్వారా కుటుంబం, జాతి, సమాజం కూడా అభివృద్ధి చెందటానికి ఉద్దేశింపబడినది. గనుక హిందూ వివాహం ఒక పవిత్రమైన బంధం.



Scanned by CamScanner

పూర్వ కాలంలో హిందూ వివాహాలు ఎనిమిది విధాలుగా జరిగేవని మహాభారతంలోనూ, మనుస్మృతిలోనూ, అనేక పురాణేతిహాసములలోనూ చెప్పబడింది. అవి (1) బ్రహ్మ వివాహం (2) ప్రజా పత్యము (3) అర్ష వివాహము (4) దైవ వివాహము (5) గాంధర్వ వివాహము (6) అసుర వివాహము (7) రాక్షస వివాహము మరియు (8) పైశాచిక వివాహము.

విశిష్ట ధర్మసూత్రాలు, అపస్తర్మ సూత్రాలలో ప్రజాపత్య వివాహం ఈ రెండూ ఒకే విధానాన్ని కలిగియున్న కారణంగానే ప్రజాపత్య వివాహం గురించి చెప్పి యుండకపోవచ్చుననుకుంటాను.

పైన వివరించిన ఎనిమిది విధాల వివాహాలు ఈనాడు లేవు. గనుక ఈ ఎనిమిది రకాల వివాహాల గురించి వివరించడం అనవసరం.ఇప్పుడు అమలులో నున్న వివాహాలు (1) బ్రహ్మ వివాహం (2) గాంధర్వ వివాహము (Love Marriage) అనేవి మాత్రమే. ఈ రెండు రకముల వివాహములను ఈ క్రింద వివరిస్తాను.

**(1) బ్రహ్మ వివాహము:** పెండ్లి కుమార్తె తండ్రి గాని, సంరక్షకుడు గాని ఆ పెండ్లి కుమార్తెకు తగిన వరుని వెతికి, తన ఇంటికి ఆహ్వానించి, పెద్దల సమక్షములో అగ్ని సాక్షిగా మతాచార, కులాచారముల ననుసరించి వివాహం చేయడం.

**(2) గాంధర్వ వివాహము:** మహా భారతములో చెప్పబడిన శకుంతలా, దుష్యంతుల వివాహం, సావిత్రీ సత్యవంతుల వివాహములు గాంధర్వ వివాహములు. అంటే స్త్రీ పురుషులు ఒకరిచే ఇంకొకరు ఆకర్షింపబడి ప్రేమించుకొని వివాహం చేసుకోవడం. ఈనాడు కూడా ఇటు వంటి వివాహములు చట్టబద్ధమైనవే. ఐతే నేటి సాంఘిక నవలలోనూ, సినిమాలలోనూ చూపించే వివాహాలలాగా వర్ణాంతర వివాహములే ఎక్కువ. మతాంతర, వర్ణాంతర వివాహాలు దేశ సమైక్యతకు దోహదం చేస్తాయనే సదుద్దేశంతో మన ప్రభుత్వం ఇటువంటి వివాహాలను కూడా చట్టబద్ధం చేసింది, ప్రోత్సహిస్తున్నది కూడా.

ఎవరు, ఎవరిని వివాహం చేసుకోవాలో మనుధర్మశాస్త్రము, గృహ్యసూత్రాలూ సూచిస్తున్నాయి. మనువు మొదలు యాజ్ఞవల్క్యుని వరకు అందరూ సపిండ వివాహాలను నిషేధించారు, తండ్రి నుండి ఏడు తరాల వరకు గల బంధువులూ, తల్లి నుండి ఐదు తరాల వరకుగ ల బంధువుల సపిండులనబడతారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలలో సపిండులైన మేనత్త, మేనమామల బిడ్డలతో వివాహం చేసే ఆచారం ఉన్నది. ఇది ఉత్తర హిందూ దేశములోని ఆర్య సాంప్రదాయానికి భిన్నం. మేనమామ కుమార్తెనుగాని, తల్లి గోత్రము నందలి కన్యను గాని, తల్లి వంశపు ప్రవరతో సమానమైన ప్రవరగల కన్యనుగాని వివాహం చేసుకుంటే అటువంటివాడు ఆ కన్యను విడిచి చాంద్రాయణ వ్రతమును చేయాలని ఈ క్రింది శ్లోకములో చెప్పబడినది.

శ్లో॥ మాతులస్య సుతాముధ్వా మాతృ గోత్రాంతరై వచు
సమాన ప్రవరాం చైవత్యక్త్వా చాంద్రియణం వరేత
అ సపిండా చయా మాతురస గోత్రాచయా పితుః
సాత్విజానాం ప్రశస్తా స్త్రీ దార కర్మణి మైధునే!

దక్షిణ హిందూ దేశానికి చెందిన బౌద్ధాయనుడు కూడా సగోత్ర వివాహాలను నిషిద్ధ వివాహాలుగా పేర్కొన్నాడు. ఒక గోత్రానికి చెందినవాడు అదే గోత్రానికి చెందిన కన్యను వివాహం చేసుకుంటే వారికి పుట్టే బిడ్డలు అనారోగ్యంగా ఉంటారని అంటారు.

అబ్రహాం తన సోదరి సారాను వివాహం చేసుకున్నదని బైబిల్‌లో చెప్పబడినది. ఈజిప్టు రాణి క్లియోపాత్ర తల్లి, తండ్రీ, అన్నా, చెల్లెలు. అన్నా చెల్లెల్లుకు పుట్టిన క్లియోపాత్ర తన సోదరులు యిద్దరిని వివాహం చేసుకున్నది. ఈనాడు విదేశాలలో కూడా ఇటువంటి వివాహాలు నిషేధింపబడ్డాయి. దగ్గర బంధువులను వివాహం చేసుకుంటే లైంగిక జీవనానికి సంబంధించిన నైతిక విలువలు విచ్ఛిన్నం అవుతాయనీ, వారికి పుట్టే బిడ్డలు అనారోగ్యంగా ఉంటారనీ మన సమాజ శాస్త్రజ్ఞులు, మానవ శాస్త్రజ్ఞులూ అభిప్రాయపడుతున్నారు. బంధువులను గాక అన్యులను వివాహం చేసుకోవడం వలన తమ కుటుంబంతో కొత్త కుటుంబాలు కలసి, తమ కుటుంబం శక్తివంతంగా రూపొందుతుంది. పరిచయం లేని కొత్త స్త్రీతో లైంగిక సంబంధాన్ని ఏర్పరచుకోవడం వలన మానవుడు సహజమైన లైంగిక ఆనందాన్నీ, సంతృప్తినీ పొందగలుగుతాడనీ హెర్బర్ట్ రిస్లీ అనే మానవ శాస్త్రజ్ఞుడు అభిప్రాయపడ్డాడు. సగోత్ర వివాహాలూ, సపిండ వివాహాలూ మంచివి కావంటారు.



Scanned by CamScanner

# గోత్రం అంటే ఏమిటి?*

ప్రథమంలో గోత్ర వ్యవస్థ ఆదిమ జాతులలోనే ఉండేది. ఆర్యులలో, ద్రావిడులలో ఈ వ్యవస్థ లేకుండేది. ఆదిమ తెగల ఆచారాలను కొన్నింటిని ఆర్యులు, ద్రావిడులూ ఎలిసం చేసుకున్నారు. అటువంటి వాటిలో గోత్ర వ్యవస్థ ఒకటి.

ఒకే గోత్రానికి చెందినవారు తమ పితృవంశానికి చెందినవారై ఉంటారు. ఐతే వివాహానంతరం స్త్రీకి భర్త గోత్రం సంక్రమిస్తుంది. ఒకే గోత్రికులంతా ఒకే పూర్వీకుల సంతతివారుగా భావింపబడుతూ ఉంటారు. అంటే ఒక గోత్రానికి చెందిన యువతీ, యువకులు సోదరీ సోదరులుగా పరిగణింపబడుతున్నారు. తండ్రి నుండి ఏడు తరాలలోపు బంధువులూ, తల్లి నుండి ఐదు తరాల లోపు బంధువులూ అనే సూత్రం పాటించడం లేదు.

శిష్ట కరణములలో ఏ ఇంటి పేర్లు గలవారు ఏ గోత్రికులో తెలిపే పట్టికను వ్రాస్తున్నాను. ఎవరు ఏ ఋషి సంతతివారో వారు ఆ ఋషిపేరును వారి గోత్ర నామంగా పెట్టుకున్నారని భావింపబడుతున్నది. ఐతే అందరూ ఋషుల సంతతివారేయని భావింపవలసి యున్నది. శిష్టకరణములు చిత్రగుప్తుని సంతతి వారనీ, చిత్రగుప్తుని మునిమనుమలలో నొకడైన గౌడుని సంతతివారనీ పురాణములలో వ్రాశారు. బ్రాహ్మణ, క్షత్రియ, కాయస్త, వైశ్య, సూద్రులందరూ బ్రహ్మ ముఖము నుండి, బాహువుల నుండి, కాయము నుండి, ఊరువుల నుండి, పాదముల నుండి పుట్టినవారు కదా ఋషులకో, చిత్రగుప్తునికో, గౌడునికో ఎలా పుట్టారు? చాతుర్వర్ణములనూ నేనే పుట్టించానంటాడు శ్రీకృష్ణ పరమాత్మ. ఎవరి ఇష్టదైవాన్ని వారు కొలుచుకుంటున్నట్టు ఎవరికి ఇష్టమైన ఋషి పేరును వారు తమ గోత్ర నామంగా పెట్టుకున్నారని భావింపవలసి వస్తున్నది. ఎవరికైనావారి గోత్ర నామము తెలియనపుడు వారి పురోహితుని గోత్ర నామాన్ని వారి గోత్రంగా చెప్పుకోవాలసి శాస్త్రములు చెప్తున్నాయి. ఇద్దరు సోదరులు వేర్వేరు చోట్ల నివాసముంటే వారి పురోహితుల గోత్రములు మారవచ్చును. అటువంటి పరిస్థితులలో ఆ సోదరుల గోత్రములు మారడం తథ్యం. ఒకే ఇంటి పేరుగల వారు వేర్వేరు గోత్రికులయ్యారు. శిష్టకరణముల ఇంటిపేర్లు వారి పూర్వులు చేసిన రాజోద్యోగుముల వలన వచ్చిన బిరుదుల వలన వచ్చినవి. బెహరా, పట్నాయకుని, చౌదరి, డబీరు, మహంతులు, పాత్రులు, సాహిణి, రావులు, అంచనాల వారు, రౌతుల, నడేకారి, సర్జుల, విశాయి, వీణెం, మొదలైనవి. వివిధ సంస్థానములలో ఒక్కే విధమైన రాజోద్యోగములు చేసిన వారి బిరుదులు ఒకటే అయినప్పటికీ వారి ఇంటిపేర్లు మారవు గదా. వారి గోత్రములు మారాయి! ఉదాహరణకు శ్రీకాకుళం, బొంతల కోడూరు, నరసన్నపేట, కోటబొమ్మాళి, టెక్కలి, పలాస, మందస, సోంపేట, ఇచ్ఛాపురం, బరంపురం ప్రాంతాలలోని బెహరావారు (బొతల కోడూరు బెహరావారంటారు) భరద్వాజ గోత్రికులైతే విజయనగరం, సాలూరు, బొబ్బిలి, రాయఘుడ ప్రాంతాల బెహరా వారు నాగేశ్వర గోత్రికులు, విశాఖపట్నం, శృంగవరపుకోట, అనకాపల్లి ప్రాంతాల బెహరా వారు (కిర్లంపూడి బెహరావారు) కౌశిక గోత్రికులు, గ్రామ నామములు ఇంటిపేర్లుగా గల వారిలో కూడా ఒకే ఇంటి పేరు గలవారు వేర్వేరు గోత్రికులయ్యారు. వారి ఇంటిపేర్లు మొదట బిరుదును బట్టి వచ్చాయి. ఆ ఇంటి పేరును బట్టి గోత్రం ఏర్పడింది. ఆ తరువాత గ్రామ నామమును ఇంటిపేరుగా మార్చుకున్నారు. ఆ విధంగా రెండు గోత్రములకు చెందిన కుటుంబముల ఇంటి పేర్లు మారాయి. ఉదాహరణకు ఇప్పిలి, బలివాడ వారిలో కొందరు శాండిల్య గోత్రికులైతే మరికొందరు భరద్వాజ గోత్రికులు, 'బగ్గాం' వారిలో, కొందరు 'వాల్మీకి' గోత్రికులు, మరికొందరు ఆత్రేయ గోత్రికులు.

'శేఖరమంత్రి' వారిలో కొందరు మౌద్గల్య గోత్రికులైతే మరికొందరు నాగేశ్వర గోత్రికులు. 'పాట్నూరు' వారిలో కొందరు ఖౌశిక గోత్రికులు, మరికొందరు అంగీరస గోత్రికులు, 'కంఠిమహంతి' వారిలో కొందరు కౌశిక గోత్రికులు, మరికొందరు అంగీరస గోత్రికులు. 'కూరాడ' వారిలో కొందరు నాగేశ్వర గోత్రికులు, మరికొందరు శాండిల్య గోత్రికులు. 'కళ్లేపల్లి' వారిలో నాగేశ్వర గోత్రికులు, అంగీరస గోత్రికులూ ఉన్నారు. 'రాజమహంతి' వారిలో కొందరు నాగేశ్వర గోత్రికులు, మరి కొందరు కౌశికగోత్రికులు, మౌద్గల్య గోత్రికులలో కొందరు, శాండిల్య గోత్రికులు కొందరు, కళ్లేపల్లి వారిలో కొందరు, కౌశిక గోత్రికులు కొందరు, రఘుహమంతి, రఘుపాత్రుని, మండాకురిటి, కిమిడి, కాశ్యప గోత్రికులైన మక్కువ వారిలో కొందరూ తమ గోత్ర నామం 'నాగేశ్వర గోత్రం'గా మార్చుకున్నారు. మొదట ఋషుల పేర్లు మాత్రమే గోత్ర నామములుగా ఉండేవి. కొందరు ద్రవిడ సాంప్రదాయాన్ని అనుసరించి భౌతిక పదార్థాల పేర్లను (హరిత, శంఖు, వెలిశెల, మొదలైనవి) గోత్ర నామములుగా పెట్టుకున్నారు.

## పినతండ్రితో వివాహం చట్టసమ్మతమే

స్త్రీకి వివాహమైన వెంటనే తన గోత్రం మారుతుంది కదా! ఆమె భర్త చనిపోయినా ఆమె గోత్రం మారదు. విధవయైన ఆమె పరగోత్రికురాలు గనుక పినతండ్రిని వివాహం చేసుకోడానికి చట్టం అనుమతిస్తున్నది. వితంతు వివాహాలు చట్ట సమ్మతమే కదా! ఐనప్పటికీ ఇటువంటి వివాహాలు ఎక్కడా జరిగినట్టు దాఖాలాలు లేవు.



Scanned by CamScanner

# శిష్టకరణముల వివాహకర్మ

గౌడ బ్రాహ్మణులుగా, ఉత్కళ బ్రాహ్మణులుగా, క్షత్రియులుగా చెప్పుకున్న శిష్టకరణములకు ఉపనయనం ఉన్నది. పూర్వం ఈ ఉపనయనములు బాల్యంలోనే జరిగేవి. వివాహం కాకపోయినా కనీసం ఉపనయనమైనా జరిగితే పితృకర్మలు చేయడానికి అర్హుడౌతాడని బాల్య దశలోనే ఉపనయం చేసేవారు. పూర్వం వివాహాలు కూడా బాల్యంలోనే జరిగేవి. ఈనాడు వివాహ సమయంలోనే ఉపనయనం జరిపిస్తున్నారు. (ఈనాటి యువకులలో యజ్ఞోపవీతం ఉంచుకోవడానికి యిష్టపడేవారు 10 శాతం కూడా ఉండరేమో!)

తేక పురాణములలో చెప్పబడిన వివాహ కర్మ విధానంలో కన్యాదానం, శశీపూజ, వివాహం, చతుర్థి అనే నాలుగు కర్మలు ప్రధానమైనవి.

శ్లో॥ కన్యాదానం శచీయోగో వివాహోథ చతుర్థికా
వివాహమే తత్కథితం యత్రకర్మ చతుష్టయమ్

కన్యాదానం అంటే – "నీకు గృహకృత్యములలో సహకరించేటందుకూ, ఆమె వలన నీకు సంతాన ప్రాప్తి కలిగేటందుకూ నీకు నా కుమార్తెను దానంగా యిస్తున్నాను" అని కన్యాదాత వరునికి వధువును దానంగా ఈయడం, "ధర్మార్థ కామములలో నీవు ఆమెను విడువరాదు" అని కూడా కన్యాదాత చెప్తాడు – వరునికి.

'కన్యాదానం' అయిన తరువాత 'ఉద్వాహం' జరుగుతుంది. పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెను స్వీకరించడాన్ని 'ఉద్వాహం' అంటారు. ఆ తరువాత కన్యకు ఉండే దోషములు పోవడానికి ఉపనిషత్తులలోని కొన్ని మంత్రములను పురోహితుడు చదువుతాడు, అనంతరం 'శచీపూజ' జరుగుతుంది. ఈ శచీ పూజ ఆంధ్ర, ఉత్కళ ప్రాంతాలలో చేయడం లేదు. ఉద్వాహం తరువాత వరునిచే వధువుకూ, వధువుచే వరునకూ జీలకర్ర బెల్లం నుదుట పెట్టిస్తారు. ఇది చాలా ప్రధానమైన కర్మ. ఆ తరువాత మంగళసూత్ర ధారణ జరుగుతుంది. (మంగళ సూత్రం గురించి వేదములలో వ్రాయబడలేదు. దానిని బట్టి ఈ ఆచారం వేదకాలం తరువాతనే వచ్చిందని భావించవలసి ఉన్నది. 'వివాహిత' యని తెలియజేయడానికి ఈ ఆచారం ప్రవేశ పెట్టబడియుండవచ్చును. మంగళసూత్ర ధారణ కంటె జీలకర్ర, బెల్లం పెట్టడానికి ప్రాధాన్యతనిస్తారు, వివాహకాండలోని 'నాగవల్లి' గురించి గాని, గృహ ప్రవేశానంతరం చేయించే 'స్థాలీపాకము' గురించి గాని వేదములలోనూ, ధర్మ సూత్రములలోనూ లేదు. 'స్థాలీపాకము' అంటే 'వంట పాత్రలో వంట చేయడం' 'యావత్ జీవితకాలం వంట యింటిలో, వంట చేస్తూ ఉంటాను' అని వధువు చేత చెప్పించడం, వంటను ప్రారంభింపజేయడం ఈ 'స్థాలీపాకము' ఉద్దేశం.

శిష్ట కరణముల వివాహములు విష్ణు పురాణము నందూ, అథర్వణ వేదములోనూ, ఉపనిషత్తులలోనూ చెప్పబడిన విధంగా జరుగుతున్నవి. మంగళారోపనతో ప్రారంభించి, నాందీశ్రాద్ధము, యజ్ఞపవీత ధారణ, నూతన వస్త్రధారణ, కుంభపూజ, కంకణ ధారణ, పాణిగ్రహణము, నగర జూప (దీనినే 'వరుణ పసూజ' అని కూడా అంటారు) పుణ్యాహ వచనము, స్వస్తి వచనము, హోమం, వసంతోత్సవము, వధూవరుల గవ్వలాట, కంకణోద్వాసము, మొండాబిద్దా ఈ కర్మలు ప్రధానమైనవి. మధుపర్కములను ధరించడం, మకుటములను ధరించడం శిష్టకరణముల వివాహ కర్మలలో ప్రత్యేకతలు. మకుట ధారణ క్షత్రియ ధర్మాన్ని సూచిస్తున్నది. శిష్ట కరణములు క్షత్రియులు (శిష్ట కాయస్థులు) కదా!

శిష్ట కరణములు వరుని విద్యా, శీలములను పరిశీలించి తృప్తి జెందిన మీదట అట్టి వారికి తమ కుమార్తెనిచ్చి వివాహం చేసేవారట. అదే విధంగా కన్య యొక్క కుల, గోత్ర, శీలములను చూచి, కన్యను వివాహం చేసుకొనేవారు. వరకట్నం, ఆడబిడ్డల లాంఛనములు, కానుకల పేరిట కన్యల తల్లిదండ్రులకు దివాలా తీయించి, అప్పుల పాలుచేసే దురాచారం, అడిగినపుడల్లా కోరినంత డబ్బు ఈయని కారణంగా మానవత్వాన్ని మరచి, పాపభీతి లేకుండా కోడళ్లను చంపే అత్తమామలు, ఆడబడచులు ఆనాడు లేరు. వరుని విద్యార్హతలు తెలుసుకోడానికి ఆనాడు సర్టిఫికేట్లు లేవు. గనుక స్వజాతీయులైన పండితులను రావించి, విద్యా విజ్ఞానములు పరీక్షలను జరిపించేవారు. ఈ పరీక్షలో చేతివ్రాత ప్రధానమైనదని ఆనాటి కవులు వ్రాసిన ఈ క్రింది పద్యము వలన తెలియగలదు.

ఆ॥వె॥ వ్రాయి వ్రాయమన్న వ్రాయకుండగ రాదు
వ్రాలు మునుపె బ్రహ్మ వ్రాసినాడు
వ్రాలు జూచి మీరు వనిత మాకిచ్చుట
వ్రాలు పూర్వజన్మ వ్రాత ఫలము

ఇంకొక పద్యములో–

"వ్రాతను గాంచియె కరణము
కూతురు నిచ్చున్ వరునకు" అన్నాడు కవి.



Scanned by CamScanner

వ్రాత పరీక్షలో నెగ్గిన వరునకు తాళపత్రములనూ, గంటమునూ బహూకరించేవారట., వధువునిచ్చి వైభవంగా వివాహం
చేసేవారట, మరి ఈనాడో, పులిని చూచి నక్క వాతలు పెట్టుకొని చచ్చినదట, ధనవంతులైన కమ్మవారు, రెడ్లు, వైశ్యులు మొదలైన
కొన్ని జాతుల వారు తమ కుమార్తెలకు భూవసతులు, గృహ వసతులను కల్పించడంతో బాటు విలువైన బంగారు
ఆభరణములనూ, లక్షలాదిగా పైకమునూ ఈయడాన్ని చూచి, తమకు ఆస్తిపాస్తులు లేకపోయినా తమ కుమారులు రూపరులు
కాకపోయినా, తన కుమారులకు విద్యార్హతలు, ఉద్యోగమూ లేకపోయినా తమ కుమారులకు కుమార్తెల నిచ్చేవారు లక్షలాదిగా
వరకట్నం చెల్లించి, ఆడపిల్లల లాంఛనముల పేరిట కట్నంలో 10 % కంటె ఎక్కువగా గుంజుతున్నారు. కొత్తగా కుటుంబమును
ఏర్పరచుకొనేవానికి ఇల్లు నిలబెట్టడానికి తన అత్తమామల యిల్లు పడగొట్టే ప్రయత్నం జరుగుతున్నది. గౌరవ కుటుంబములో
జన్మించి, అందచందములతో బాటు, విద్యా విధేయతలు కలిగియున్న వధువు తల్లిదండ్రులు కూడా ఆడపిల్లను గన్న నేరానికి తన
జీవిత కాలంలో కష్టపడి సంపాదించినదంతా జరిమానాగా చెల్లించవలసి వస్తున్నది. వరుడు, వరుడు తండ్రీ, తృప్తి జెందినా వరుని
తల్లి, తోబుట్టువులూ తృప్తి జెందడం లేదు. కని, పెంచి, విద్యాబుద్ధులను చెప్పించి, ఆభరణములను పెట్టి, వైభవంగా వివాహం
చేసిన తల్లిదండ్రులను విడిచి, భర్తతో దాంపత్య జీవితం గురించి అత్తవారింట అడుగుపెట్టిన వధువు తానుకన్న కలలన్నీ
చెదిరిపోయిననాడు ఎంతగా క్షోభిస్తుందో! కొందరు అబలల దుస్థితి ఇది. కట్టుకున్నవాడు విద్యాధికుడైనా తల్లి చేతిలో కీలుబొమ్మ
కావడం, చేతకాని చవట కావడం వలన స్త్రీ నిస్సహాయురాలై ఆత్మాహుతికి పాల్పడుతున్నది. లేదా చంపబడుతున్నది. వేరొక
వివాహం చేసి కట్న రూపంలో మరికొంత డబ్బు సంపాదిస్తున్నారు. అటువంటి దురాశాపరులు వారు చేసిన హత్యా నేరానికి
శిక్షింపబడుతున్నారు. సాక్ష్యాధారములు లేక కొందరు తప్పించుకోగలిగినా చేసిన నేరానికి జీవితాంతం మానసిక క్షోభను
అనుభవించి, నరకప్రాప్తిని పొందుతారు. ఇటువంటి దారుణమైన సంఘటనలు తరచుగా వింటున్నాం. దీనికి పరిష్కారం ఏమిటి?
స్త్రీకి కూడా పురుషునితో సమాన హక్కును తండ్రి ఆస్తిలో కల్పిస్తే బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీలకు కూడా
ఆస్తి హక్కును కల్పించింది. ఈ శాసనం వలన ఫలితం ఎలాగు ఉంటుందో చూడాలి.

వరకట్నం వంటి సాంఘిక దురాచారాలు మరికొన్ని మన సమాజంలో ఉండేవి –బాల్య వివాహాలు, సతీ సహగమనం,
బహుభార్యత్వం వంటివి. 1930 సం॥లోని జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 1 సం॥లోపు వయసు గల చంటి పిల్లలు
5000 మంది విధవలుగా ఉన్నారు. దానిని బట్టి ఆనాడు 1 సం॥రం నిండని బాలికలను కూడా అధిక సంఖ్యలో వివాహం చేసేవారని
అర్థమౌతున్నది గదా! అంతకు ముందు సంవత్సరమే అంటే 1929 సం॥లో బాల్య వివాహాల నిషేధ చట్టం (Child Marriage
Restraint Act, XIV of 1929) అమలు చేయబడింది. ఈ చట్టాన్ని 1977 సం॥లో సవరిస్తూ, వధువు కనీస వయస్సు 18 సం॥
గానూ, వరుని కనీస వయస్సు 21 సం॥లుగానూ నిర్ణయించియున్నారు. బాల్య వివాహాల దురాచాం ఈనాడు లేదనే చెప్పవచ్చు.

వేదకాలంలో వితంతు వివాహాలు ఉండేవి - అప్పటికి స్త్రీల జనాభా తక్కువగా ఉండేది కాబట్టి. ఆ తరువాత కాలంలో
వితంతు వివాహాలను సమాజం బహిష్కరించింది. బాల్య వివాహాలు అమలులో నుండిన కాలంలో బాల్యదశలోనే వితంతువులైతే
జీవితాంతం తల్లిదండ్రులపైనా, అన్నదమ్ములపైనా ఆధారపడి జీవిస్తూ, వారి లైంగిక వాంఛలను అణచివేసుకుంటూ, జీవచ్ఛవంలా
జీవించవలసినదే. ఛీత్కారాలకు, వేధింపులకూ తలఒగ్గవలసినదే. 1856 సం॥లో హిందూ వితంతు వివాహాలు చట్ట సమ్మతం
చేయబడ్డ తరువాత యవ్వన దశలో నున్న వితంతువులకైనా అక్కడక్కడా వివాహాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రాంతంలో
మొట్టమొదట 1881 సం॥ డిశంబరు 11న రాజమండ్రిలో శ్రీ॥శ్రీ॥ కందకూరి వీరేశలింగం పంతులుగారి ఆధ్వర్యంలో వితంతు
పునర్వివాహం జరిగింది. మోడు వారిని కొన్ని జీవితాలైనా చిగురిస్తున్నాయి.

ఒక బహు భార్యత్వం విషయానికి వస్తే క్రీ॥పూ॥ 3వ, శతాబ్దములో చైనా దేశాన్ని పరిపాలించిన చిన్‌షియాంగ్‌కు 13,140
మంది, భార్యలు ఉండేవారట. సాలమన్ రాజుకి 700 మంది భార్యలు ఉండేవారు. వీరుగాక ఇంకొక 300 మంది ఉంపుడు
గత్తెలు ఉండేవారట. అక్బర్ చక్రవర్తికి 5000 మంది ప్రియురాండ్రు ఉండే వారట. క్రీ॥శ॥ 1450 ప్రాంతంలో విజయనగరం
సామ్రాజ్యాన్ని పరిపాలించిన 2వ, దేవరాయలుకు 12,000 మంది భార్యలు ఉండేవారట. 17వ, శతాబ్దములో మొరాకోరాజైన
మౌళి ఇస్మాయిల్‌కు 543 మంది భార్యలు ఉండేవారట. వారి వలన ఇతనికి 545 మంది కుమారులు, 340 మంది కుమార్తెలూ
కలిగారట, 885 మంది సంతానం గల తండ్రి ప్రపంచంలో ఇంకెవరూ లేరనుకుంటాను. హైదరాబాదు నవాబుకు సుమారు 300
మంది ఉంపుడు కత్తెలు ఉండేవారట. ఇస్లాం మతస్తులు ఎంతమంది భార్యలనైనా వివాహం చేసుకొనేవారు. ఈ బహుభార్యత్వమనేది
మన దేవుళ్లలో ప్రారంభమైనదనుకుంటాను. ఈశ్వరుడు, మహావిష్ణు, శ్రీకృష్ణుడు, సూర్యుడు, శ్రీ వెంకటేశ్వరుడు, వీళ్ళంతా
బహుభార్యల భర్తలే కదా!

భర్త చనిపోతే భార్యను భర్త చితిపై సజీవ దహనం చేసే ఇంకొక సాంఘిక దురాచారం ఉండేది. ఈ దురాచారాన్ని చట్టపరంగా
నిషేధించి అరికట్టకలిగింది ప్రభుత్వం. బాల్య వివాహాలు, నిషేధ చట్టం, వితంతు వివాహాలు చట్ట సమ్మతం చేయడం, బహు
భార్యత్వ నిషేధ చట్టం వంటి చర్యల వలన ఈ దురాచారాలు మాన్పగలిగింది ప్రభుత్వం. వరకట్న నిషేధ చట్టం (Dowry
Prohibition Act, 1961) చేసినప్పటికీ ఈ చట్టం అమలు పరచడంలో కొన్ని యిబ్బందులు ఉండడం వలన నేరం చేసినవారు అందరూ
పట్టుపడడం లేదు. పట్టుపడ్డవారు శిక్షింపబడుతూనే ఉన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు వేటిని చేసినా శిక్షార్హులే. చోరులు,
జారులు, హంతకులు, స్త్రీలపై అత్యాచారములను చేసే వారిని ఈ సమాజం ఏ విధంగా హీనంగా చూస్తున్నదో వరకట్నం తీసుకొనే
వారని కూడా హీనంగా చూడాలి. పోలీసులకు పట్టి యివ్వాలి. అనాడే వరకట్న నిషేధ చట్టం సక్రమంగా అమలు పరచే
వీలుంటుంది. విద్యాధికులై యుండి కూడా చట్ట వ్యతిరేకంగా వరకట్నం తీసుకోవడం ద్వారా శిక్షార్హమైన నేరం చేస్తున్నావని



Scanned by CamScanner

తెలిసికొని, సిగ్గుపడి, భయపడిననాడే ఈ చట్టం సత్ఫలితాలనిస్తుంది. మానవత్వం, మనోస్థైర్యం ఉన్న యువకుల ఈ విషయంలో మాత్రం తల్లిదండ్రులను ఎదిరించిననాడే సమాజంలో ఇటువంటి దురాచారం మాయమౌతున్నది.

"నాకు ఒక్కడే కుమారుడు, ముగ్గురు కుమార్తెలూ ఉన్నారు. కుమార్తెలను వివాహం చేయడానికి ఒక్కొక్కరికి రు. 50 వేల అయినా కట్నం యివ్వాలి. రు. 1,50,000/- ఎక్కడి నుండి తేను. అబ్బాయి వల్లనే కదా అప్పైకాన్ని రాబెట్టాలి" అని సమర్థించుకో ప్రయత్నించే ప్రబుద్ధులున్నారు. అంత కట్నం ఎవడిస్తాడు? వరుడు 30 ఏండ్లవాడైనా అంత డబ్బు యిచ్చేవాడు దొరక్క, పెండ్లి కాదు. ఇక తన తల్లిదండ్రులు తన పెండ్లి చేయరని నిస్పృహ చెంది, తనకు అందుబాటులో ఉన్న అమ్మాయిని ప్రేమించి, పెళ్లి చేసుకుంటాడు. అటువంటి వివాహాలు సాధారణంగా కులాంతర వివాహాలే. ఇక కట్న కానుకల ఎలా వస్తాయి? అప్పుడు చూడాలి ఆ తల్లిదండ్రుల పరిస్థితి. అటువంటి దురాశాపరులకు ఇటువంటి శాస్తి జరగవలసినదే! యువతరం కదిలితే సాధించలేనిదేముంటుంది?

యువతలు స్వశక్తితో బ్రతకగలిగే ధైర్యస్థైర్యాలను పెంపొందించే ఉన్నత విద్యల నభ్యసించడం కూడా చాలా అవసరం.

పూర్వం వివాహాలు వారం రోజులు జరిగేవి. ఐతే అప్పుడు విద్యుద్దీపాల అలంకరణ, ఫొటోలు, వీడియోలు, బ్యాండు మేళాలు, పులావుల వంటి ఖరీదైన భోజనములు, పంచదారతో తయారు చేసిన స్వీట్లూ లేవు. లక్షలు కట్నాలు, వేల మొత్తంలో ఆడపిల్లల లాంఛనాల వంటివి లేవు. వేల విలువైన చీరలు, సూట్లూ, వందల విలువైన బూట్లూ లేవు. బంగారం తులం రు. 30/- ఉండే రోజులవి.

ఈనాటి వివాహాలు ఒక్క రోజు కాదు కొన్ని గంటలు మాత్రం జరుగుతున్నా అమితమైన ఖర్చుతో కూడుకున్నది. ఈ ఖర్చును కన్యాదాత భరించాల్సి ఉంటుంది. సాధారణంగా, కన్యాదాత వెన్నెముకను విరగగొట్టే ఆర్భాటపు వివాహాలను మానవలసిన అవసరం ఉంది. వివాహాలకు బంధు, మిత్రులను ఆహ్వానించే ఆచారం ఎందుకు ఏర్పడింది? వధూవరుల వివాహానికి సాక్షులుగా ఆహ్వానిస్తాం. అంతమంది సాక్షులెందుకు? ఆర్భాటం దేనికి? ఆ విధంగా అనవసరపు ఖర్చులు మాని, తద్వారా అదా చేసిన పైకమును ఆ నూతన వధూవరులకు యిస్తే వారి కొత్త సంసారానికి కావలసిన వస్తు సామాగ్రిని సమకూర్చుకుంటారు గదా!

ఆర్థిక స్థోమత గలవారి ఇంట వివాహం జరిగేటప్పుడు మన కులానికి చెందిన పేదవారి వివాహాలను అదే వేదికపై చేసుకొమ్మని ఆహ్వానిస్తే ఆ పేదవారెంత ఆనందిస్తారు! అదనంగా మీకు అయ్యే ఖర్చు ఏ మాత్రం? ఇటువంటి సామూహిక వివాహాలను ప్రోత్సహించడం మంచిది. దక్షిణ కొరియాలోని సియోల్‌లో 1975 సం॥లో ఒక రోజున క్రైస్తవ మతానికి చెందిన 1800 జంటలు సమూహిక వివాహం జరిగినదట! మన దేశంలో వివిధ దేవాలయాలలో ఒకే ముహూర్తాన ఎన్నో వివాహాలు జరుగుతున్నాయి. అవి సమూహిక వివాహాలేగదా!

బ్రిటిష్ యువరాజు ఛార్లెస్ వివాహానికి 1600 కోట్లు ఖర్చు అయినదట. రాజులు కదా! జపాన్ దేశంలో పెండ్లి ఖర్చులు చాలా అధికం. ఒక హోటల్ యజమాని పెళ్ళి ఖర్చు 2 కోట్లు అయినదట. వింటేనే భయం వేస్తుంది కదూ!

రిజిస్ట్రారు ఆఫీసులో యిద్దరు సాక్షుల సమక్షంలో వివాహం చేసుకోవచ్చు. ఐతే నెలరోజులు ముందుగా దరఖాస్తు పెట్టుకోవలసి ఉంటుంది. ఈ పెండ్లి ఖర్చు రు. 100/- లోపు ఉంటుంది. సామాన్య ప్రజలు, పేదవారూ అవలంబించదగ్గ విధానం.

వర్ణాంతర, మతాంతర వివాహాలు కూడా చట్టబద్ధమైనవే. 1872 సం॥లో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ వివాహాలని చట్టబద్ధం చేసింది. శిష్టకరణ యువకులు ఇటీవల కాలంలో వర్ణాంతర వివాహాల పట్ల మోజు చూపుతున్నట్టు కనిపిస్తున్నది. ఇది విద్యాధికులలోనూ, కట్నాలకు ఆశించి వివాహాలు సకాలంలో జరుగని యువకులలోనూ, తన కంటె విద్యాధికురాలై ఉన్నతోద్యోగులైన యువతులు ఇతర వర్ణముల వారైనా లభించినపుడు, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడగలవన్న ఆశలో చేసుకుంటున్నారే తప్ప వేరొకటి కాదని నా అభిప్రాయము.



Scanned by CamScanner

# శిష్టకరణముల బిరుదులు*

బిరుదులు అనగానే పద్మశ్రీ, పద్మ విభూషణ, భారత రత్న, గాన విశారద, గానకోకిల, నటశేఖర, నటరత్న, సాహిత్య రత్న, మొదలైన బిరుదులే జ్ఞాపకానికి వస్తాయి ఈ తరం వాళ్లకు.

చరిత్రను బట్టి శిష్టకరణముల పూర్వులు వివిధ రాజోద్యోగములలో ఉండేవారని తెలుసుకున్నాం. వారు నిర్వహించిన ఉద్యోగములను బట్టి ఆనాడు వారికి బిరుదులు వచ్చాయి. పూర్వులకు ఈయబడిన బిరుదులు వారి కుటుంబములు తరతరాలుగా పెట్టుకుంటున్నాయి. ఆంధ్ర బ్రాహ్మణులలో యాజులు, సోమయాజుల, కవిరాయుని మొదలైన ఇంటిపేర్లు వచ్చినట్లే.

పద్మ పురాణములోని ఈ క్రింది శ్లోకములో శిష్టకరణముల బిరుదులను గురించి వివరింపబడినవి.

శ్లో॥ మమాబుద్ధి తయాతేతు మహాతాసయిస్మృతః  
స్వజాత్యుత్కర్షభ్యాంగతే శిష్టకరణం మతః  
సపతః ప్రాప్యశటీకాం పట్టునాయక్కతం గతాః  
శిష్యాద్యయన కారిత్వనాయకః పరికీర్తితః  
కేతులోకే మమాఖ్యాత మమాప్రాస్త్యతాం మతః  
మహాయోగ్య త్రయోతేతు మమాపాత్రోతియారితః  
లగ్రహణయిత దాతర్మదం లభీతి మర్ధలాః  
మర్ధిల వాదానం చంతు వీణావాదన వైణికః

అంటే- బహ బుద్ధిమంతుడగుటచే 'మహంతి' యనీ, స్వజాతిలో నుత్కృష్ట సాధనలను చేయుట వలన 'శిష్టకరణ' యనియు, రాజులకు పట్టాభిషేక సమయములో పట్టు కిరీటమును ధరింపజేయించువారు అగుటచే 'పట్టు నాయకులు' అనీ, శిష్యులకు విద్య గరపుటచే 'నాయకులు' అనీ, లోకమందు మంచి కీర్తిని వహించుటచే 'మహ ప్రశస్తా'యనీ, మహాయోగ్యులగుటచే 'మహాపాత్రో' అన్నారనీ, సంగీతము, మృదంగము, వీణలను వాయించుటలో ప్రవీణులు గనుక వైణికులన్నారనీ ఈ శ్లోకములో చెప్పబడినది. ఆ జాతిలో పుట్టిన నేను 'శిష్టకరణములు మమా బుద్ధిమంతులు కారు' అన గలనా! బుద్ధిమంతులే కావచ్చు. స్వజాతిలో నుత్కృష్ట సాధనములను చేసినవారు కావచ్చు. విద్యా గురువులు, మంచి కీర్తి గలవారు, మహ యోగ్యులు కావచ్చు. గాని చరిత్రను బట్టి వారి బిరుదులకు ఆధారములు, అర్థములు వేరని చెప్పక తప్పదు; శిష్టికరణములుగా, శిష్టకరణములుగా, సృష్టి కరణములుగా వీరు ఎందుకు పిలువబడుతున్నదీ ఇంతకు ముందే వివరించియున్నాను. అదే విధంగా పట్టునాయకులు, పట్నాయకులు అని ఎందుకు పిలువబడుతున్నదీ వ్రాశాను.

ఉత్తర హిందూ దేశములో ఇంటిపేర్లు ఉండవు. బెహరా, పాఢీ, పాణిగ్రహి, పాత్రో, మహాపాత్రో, మహంతి, పండా, ముఖర్జీ, చటర్జీ, చతుర్వేది, బోస్, చౌధురి, పాండే, మల్లిక్, భైమిక్, నెహ్రూ, గాంధీ, దేశాయ్, పాత్రా, మహాపాత్రా, దేవ్, పట్నాయక్ మొదలైన బిరుదులు మాత్రమే కలిగ ఉంటారు. అవే వారి ఇంటిపేర్లు. అవి వారి పేరు తరువాత వ్రాస్తారు. ఆంధ్ర ప్రాంతములో లాగా పేరుసకు ముందు ఇంటి పేరు వ్రాయరు. శిష్టకరణములు ఉత్తర హిందూ దేశములోని వంగ దేశము నుండి వచ్చినవారు గనుక వీరికి ఉండిన బిరుదులను- పట్నాయక్, చౌదరి, డబీరు, పాత్రో, మహాపాత్రో వంటి వాటిని - పేరు వెనుకనే వ్రాసేవారు. ఐతే ఆంధ్ర ప్రాంతములో ఇంటి పేరు ముందు వ్రాసి, వ్యక్తి పేరును వెనుక వ్రాయడం ఆచారం గనుక శిష్టకరణములు కూడా తమ ఇంటి పేరును ముందు వ్రాసుకోనారంభించారు, అంతేకాదు ఆంధ్ర ప్రాంతములో నున్న ఆచారాన్ని బట్టి వారు నివాసముండే గ్రామ నామమును తమ ఇంటి పేరుగా పెట్టుకున్నారు, మరికొందరు వారి పూర్వుల బిరుదును తమ పేరు వెనుక వ్రాస్తూ, గ్రామ నామమును ఇంటి పేరుగా (పేరుసకు ముందు) వ్రాస్తున్నారు., ఇంకొందరు తమ కుటుంబ మూల పురుషుని పేరు, బిరుదునూ కలపి తమ ఇంటిపేరుగా పెట్టుకున్నారు. గ్రామ నామములు ఇంటిపేర్లుగా పెట్టుకున్నవి ఈ దిగువ వ్రాస్తున్నాను.

(1) అమరాం (2) అడారు (3) అంపలాం (4) అల్లువాడ (5) అవలంగి (6) అల్లైన (7) ఆగూరు (8) ఆదూరు (9) ఆరిక తోట (10) అరసాడ (11) ఆమిటి (12) ఇప్పిలి (13) ఇటిక (14) ఇప్పల వలస (15) ఉరిటి (16) ఉద్దవోలు (17) ఊటపల్లి (18) ఉర్లాం (19) ఏలూరు (20) కందిస (21) కొట్టిస (22) కసపాక (23) కొండ వలస (24) కరక వలస (25) కొండపల్లి (26) కొండదాడి (27) కుప్పిలి (28) కళ్లేపల్లి (29) కొర్లాం (30) కన్నాం (31) కూరాడ (32) కొంకాడ (33) కొట్టు (34) కొట్టుగుమడ (35) కోట గంట్రేడు (36) కొట్టక్క (37) కవిటి (38) కవిటి భద్ర (39) కోడూరి (40) కస్పా (41) కిమ్మి (42) కిమిడి (43) కొంపల్లి (44) కస్ప ముక్కువ (45) ఖస్పా (46) గంట్రేటి (47) గార (48) గలావిల్లి (49) గురువాం (50) గర్భాం (51) గొడబ (52) గిజబ (53) గడగమ్మ (54) గుణుపురం (55) చిక్కాల వలస (56) చిలకల పల్లి (57) చంచలాం (58) చిసగొడబ (59) దొంకాడ (60) తారా (61) తొగరాం (62) త్యాడ (63) తలసముద్రం (64) తుంబలి (65) తాళ్లబురిడి (66) తోసంగి (67) తట్టికోట (68) టాము ఖండి (69) దుగ్గివలసి (70) పాలవలస (71) సోరాం



Scanned by CamScanner

(72) పొన్నాడ (73) పువ్వాడ (74) పట్టువర్ధనం (75) పిట్టాడ (76) పెదపెంకి (77) పోలా (78) పూడిమడక (79) పార్వతీపురం (80) పద్మాపురం (81) పరశురాం పురం (82) పెదిపెంట (83) పాత్రేరు (84) పొట్నూరు (85) పంచాది (86) పక్కి (87) బలగ (88) బగ్గాం (89) బెలగాం (90) బాసంగి (91) బట్లంకి (92) బొమ్మగంటి (93) బలివాడ (94) బంటుపల్లి (95) బూరవిల్లి (96) బొండపల్లి (97) బందలుప్పి (98) బుడుమూరు (99) బడేయవలస (100) బుదరాయవలస (101) బైశాయవలస (102) బాలంకి (103) బాడండి (104) భాసూరు (105) భోగిల (106) ములగ (107) మునగవలస (108) మేడపల్లి (109) మరిపల్లి (110) మామిడిపల్లి (111) మడపాం (112) ముగడ (113) మానాపురం (114) మండవకురిటి (115) మార్కొండపుట్టి (116) మక్కువ (117) మతిన (118) వంతరాం (119) వాడాడ (120) వాంద్రంగి (121) వప్పంగి (122) వెదుళ్ళ వలస (123) వీర ఘట్టాం (124) జయతి (125) జక్కువ (126) శివ్వాం (127) శిర్లాం (128) సాలిహుండం (129) సింహాం (130) సారేయవలస (131) సిరిపురం (132) సంత ఉరిటి (133) సాలూరు (134) లావర (135) లావేటి (136) లావుడి (137) లుంబూరు (138) లోచర్ల (139) నందిగాం (140) నందివాడ (141) నీలాయ వలస (142) నీలాడి (143) నౌపడ (144) నర్సిపురం (145) నాగూరు (146) నడుకూరు ()147) రాయఘడ (148) రొట్టి వలస (149) రేగుల వలస (150) రొంపిల్లి (151) రావుపల్లి (152) రాజాం (153) రేగ (154) రాజపురం (155) రాజేటి (156) రేగిడి (157) బుక్కూరు (158) అడ్డాపుశీల

బిరుదులను ఇంటిపేర్లుగా మార్చుకున్నవారు:

(1) పట్నాయకుని: ప్రధాన సైనికాధిపతులుగా నుండినవారిని 'పట్టునాయకులు' అనేవారు. అది 'పట్నాయకులు'గా రూపాంతరం చెందింది. ప్రధాన సైనికాధిపతిగా నుండిన ఒకని కుటుంబము తమ ఇంటి పేరును 'పట్నాయకుని'గా పెట్టుకున్నారు.

(2) అనంత పట్నాయకుని: 15వ, శతాబ్దములో పట్టునాయకుడు అనంతామాత్యుడు మంత్రి పదవి నలంకరించాడు, ఈతడు సంస్కృతాంధ్ర భాషలలో గొప్పకవి. 'భోజరాజీయము', 'ఛందో దర్పణము' మొదలైన గ్రంధములను వ్రాశాడు. తన అనంతరం తనపట్ల ఉన్న గౌరవ శూచకంగా తన కుటుంబీకులు తమ ఇంటిపేరును 'అనంత పట్నాయకుని'గా మార్చుకున్నారు.

(3) మహంతులు: 'మహంతి' అంటే మఠాధిపతి లేక పీఠాధిపతి యని అర్థము. పూర్వము మఠాధిపతులుగనో పీఠాధిపతులుగనో ఉండిన శిష్టకరణముల కుటుంబములు ఆ విధంగా మహంతుల పేర్లను తమ ఇంటిపేర్లుగా పెట్టుకున్నారు. అవి (1) అయ్యన్న మహంతి (2) అక్కు మహంతి (3) అంతర మహంతి (4) కంఠి మహంతి (5) కాశీ మహంతి (6) కంద మహంతి (7) కొండు మహంతి (8) కొండల మహంతి (9) కవి మహంతి (10) కనక మహంతి (11) చంద్ర మహంతి (12) చక్రధర మహంతి (13) జగ్గు మహంతి (14) జన్ను మహంతి (15) జొద్దు మహంతి (16) జోగి మహంతి (17) పాత్రుని మహంతి (18) పోలు మహంతి (19) పోతు మహంతి (20) పురుషోత్తమ మహంతి (21) పేరు మహంతి (22) గురు మహంతి (23) నాగు మహంతి (24) నారాయణ మహంతి (25) రాజ మహంతి (26) రామమహంతి (27) రఘు మహంతి (28) రుద్ర మహంతి (29) శింగు మహంతి (30) శేఖర మహంతి (31) శంభు మహంతి (32) శాంతి మహంతి (33) లక్ష్మీధరమహంతి (34) బలరామ మహంతి (35) దుర్గు మహంతి (36) ఎల్లు మహంతి (37) వెంకుమహంతి (38) మాధవ మహంతి (39) దాసు మహంతి (40) దీప్తి మహంతి (41) విష్ణుమహంతి (42) యోధీ మహంతి (43) వీరు మహంతి మొదలైనవి.

(4) రావులు: 'రావు' అంటే అధిపతి. సైన్యానికి అధిపతులు కదా శిష్టకరణముల (పట్టునాయకులు) రాజులకు కూడా పతులంటారు గనుకనే బొబ్బిలి వెలమ రాజులు 'రావులు' అయ్యారు. వారి ఇంటి పేరు 'రావు' అయింది. ప్రఖ్యాత సినీమా నటుడు శ్రీ రావు గోపాలరావు బొబ్బిలి వెలమరాజులు వంశమువాడే. అంగ్లేయుల పరిపాలనా కాలంలో వారి అభిమానాన్ని చూరగొన్నవారికి రావు సాహెబ్, రావు బహదూర్ వంటి బిరుదు ప్రదానం చేసేవారు.

శిష్టకరణములలో సైన్య అధిపతులుగనో, రాజులుగనో ఉండినవారి కుటుంబములు ఆ అధిపతుల పేర్లకు 'రావు' అనే బిరుదును చేర్చి తమ ఇంటిపేర్లుగా పెట్టుకున్నారు. అవి (1) మురహరిరావు (2) గజరావు (3) దధిరావు (4) ప్రతాపరావు (5) మద్దారావు (6) దశమంత రావు (7) గజగంటరావు (8) శతమంత రావు (9) రధిరావు (10) ఉద్దండ రావు మొదలైవి.

'కుప్పిలి' ఇంటిపేరుగల ఒక సైనికాధిపతి యుద్ధములో తన ప్రతాపాన్ని చూపినందుకు ఆయనకు బొబ్బిలి రాజులు 'ప్రతాపరావు' అనే బిరుదును యిచ్చారంటారు.

'బగ్గాం' ఇంటి పేరుగల ఒక బలసంపన్నుడు ఎవరికీ లొంగని ఏనుగును లొంగదీసి, దాని మెడలో గంటను కట్టినందుకు 'గజగంటరావు' అనే బిరుదును విజయ నగరం రాజులు యిచ్చారంటారు.

ఈ అధిపతుల పేర్లను గాక వారి బిరుదులను వారి కుటుంబములు తమ యింటిపేర్లుగా పెట్టుకున్నారట.

(5) పాత్రులు: 'పాత్రము' అంటే మంత్రి పదవి. శిష్ట కరణములలో మంత్రి పదవులను అలకరించినవారు అనేకులన్నారు. సంతతివారు (1) మంత్రి (2) మధుమంత్రి) (3) నాగుమంత్రి (4) జగ్గుమంత్రి యని ఇంటిపేర్లను పెట్టుకున్నారు. అదే విధంగా (5)



Scanned by CamScanner

దామోదర పాత్రుని (6) రాజపాత్రుని (7) మణిపాత్రుని (8) రఘుపాత్రుని (9) కంఠిమ్మంత్రి (10) శేఖరమంత్రి (11) పాత్రుని మంత్రి అనే ఇంటిపేర్లు కూడా వచ్చాయి.

(6) బెహరా: 'బెహరము' అంటే వ్యవహారము లేక వ్యాపారము. 'బెహరము' నుండి పుట్టినదే బేరము. రాజ వ్యవహారములను చక్కదిద్దేవారిని 'బెహరా' అనేవారు. ఆ విధంగా బెహరాలుగా నుండిన కుటుంబములు వారి ఇంటిపేరును 'బెహరా' అని పెట్టుకున్నారు.

(7) చౌదరులు: 'చౌ' అంటే నాలుగు. మీమాంసము, న్యాయము, పురాణము, ధర్మశాస్త్రము ఈ నాలుగు విద్యలలో ధురీణులకు 'చౌదరి' అని పిలిచేవారు. అదే వారి ఇంటిపేరయినది.

(8) డబీరు: 2వ, శతాబ్దములో గౌడ దేశపు కాయస్థులు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడ్డారు. వారు ఆర్య సాంప్రదాయాలను విడచి, ద్రవిడ సాంప్రదాయాలను అవలంబించారు. మహారాష్ట్రలో వీరు మంత్రి పదవుల నలంకరించారు. మహారాష్ట్ర భాషలో మంత్రిని 'డబీరు' అంటారు. గనుక మంత్రి పదవుల నలంకరించిన వారు గనుక డబీరులనే గౌరవనామము వచ్చినది. (పారశీక భాషలో 'డబీరు' అంటే చక్కగా వ్రాసేవాడని అర్థము).

17వ. శతాబ్దములో గోల్కొండ నవాబుచే శ్రీకాకుళం తక్తుకు సైనికాధిపతిగా పంపబడిన నారాయణ డబీరు సంతతివారే జలుమూరు డబీరువారు. ఒకప్పుడు జలుమూరు గ్రామములో సుమారు 150 శిష్టకరణ కుటుంబములు ఉండేవారని చరిత్ర వలన తెలుస్తున్నది.

విశాఖపట్నం జిల్లాలోని 'దిమిలె' గ్రామములోనూ డబీరు వారి కుటుంబములు ఉన్నాయి.

'డబీరులు' పూర్వ కళింగరాజ్యానికి వచ్చిన తరువాత శిష్టకరణములుగా పిలువబడుతూ, తిరిగి ఆర్య సాంప్రదాయాలకు మారారు.

(9) కరణము: 'కరణము' అంటే వ్రాసేవాడని అర్థము. అదే వృత్తిని కలిగిన శిష్టకరణ కుటుంబమొకటి ఆనాడు తమ ఇంటపేరును 'కరణము'గనే పెట్టుకున్నది. కాపు తదితర జాతులలో లేఖరులుగా నుండిన కుటుంబములు కూడా వారి ఇంటిపేరును 'కరణం'గా పెట్టుకున్నారు. శిష్టకరణములలో 'నౌపథ' వారు కొందరు తమ ఇంటి పేరును 'కరణం'గా మార్చుకున్నారు.

(10) సాహిణి: 'సాహిణి' అంటే గుర్రపుసాల. పాలకొండ రాజుల గుర్రపుసాల అధికారిగా నుండిన కుటుంబమునకు 'సాహిణి వారు' అనేవారు. అదే వారి ఇంటిపేరైంది.

కళింగ రాజుల నాటి ఒక శిలాశాసనములో 'కళింగ గజ సాహిణి రాజరాజ బ్రహ్మ మహాధిరాజు.... అని ఉన్నది. దీనిని బట్టి 'సాహిణి' 'దళము' అనే అర్థం కూడా ఉండేదేమో అనిపిస్తున్నది. సాహిణి వారు దావేలు పూజలూ, సర్వమంగళ దేవతారాధనా చేస్తారు. 'సాహిణి' అనేది ఒక క్షుద్రదేవత పేరని అంటారు సహజకవి శ్రీ సాహిణి వెంకట లక్ష్మీపతిరావుగారు.

(11) వీణం: వీణను వాయించే వారిని వైదికులంటారు, రాజ సంస్థానములలో కవులు, సంగీత, నృత్య కళాకారులూ పోషింపబడేవారు. అటువంటి ఒక శిష్టకరణ కుటుంబము (వీణ వాయించే వాని కుటుంబం) వీణం వారిగా ఇంటిపేరు పెట్టుకున్నారు, రావ్ బహద్దూర్ వీణం వీరన్న గోదావరి ఆనకట్ట నిర్మాణంలో సబ్ ఇంజనేరుగా పనిచేశారు.

(12) పట్టాభి: శ్రీకాకుళం జిల్లాలోని తొగరాం గ్రామవాస్తవ్యులు శ్రీ డబ్బీరు వేణుగోపాలం గారికి ఔరంగజేబు పరిపాలనా కాలంలో కొంత భూమిని పట్టాకు యిచ్చారని అందుకనే వీరి కుటుంబానికి పట్టాభి వారన్నారని చెప్పారు. ఈ వేణుగోపాలరావు సోదరులు గోపన్నయనీ, ఆయన ఇంటిపేరు 'డబ్బీరు' గానే ఉండినది గాని 'పట్టాభి'గా మారలేదని చెప్పారు. ఇది వాస్తవం కాదనిపిస్తున్నది.

శ్రీ జవహర్‌లాల్, మహాత్మాగాంధీ గార్ల రాజ కీయ సహచరుడు కీ॥శే॥ పట్టాభి సీతారామయ్య గారి ఇంటి పేరు 'పట్టాభి' దీనిని బట్టి 'పట్టాభి' అనే ఊరు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడో ఉండి ఉంటుందని భావించవచ్చును.

(13) రౌతుల: పూర్వం రాజుల యొద్ద అశ్వదళాలు ఉండేవి. గుర్రపు స్వారీ చేసే వారిని 'రౌతు' అంటారు. దానికి సంబంధించిన ఇంటి పేరు ఇదియని నా ఉద్దేశము.

(14) నడేకారి: శిష్టకరణములు రాజుల సంస్థానములలో కోశాధిపతులుగా కూడా ఉండేవారు. 'నడేకారి' అంటే పైకమును యిచ్చి పుచ్చుకోవడం, గనుక కోశాధికారిగా నుండిన ఒక శిష్టకరణ కుటుంబము వారి ఇంటి పేరు నడేకారి అయినది.

(15) అంచనాల వారు: భూములలో పండిన పంటను అంచనా వేసి, పండిన పంటపై శిస్తు నిర్ణయం చేసే అధికారిని అంచనాల అధికారి అనేవారు. గజపతిరాజుల పరిపాలన కాలంలో పురుషోత్తమ గజపతి కోట బొమ్మాళి ఎస్టేటులో మణిపాత్రుని అంచనాల



Scanned by CamScanner

అధికారిగా నియమించినట్టు చరిత్ర వలన తెలుస్తున్నది. అదే విధంగా ఆ కాలంలో అంచనాల అధికారిగా ఉద్యోగము చేసిన కుటుంబములకు 'అంచనాల' అనే ఇంటిపేరు వచ్చినది.

(16) కుప్పన్న గారి, సుందరిగారి, గురువుగారి: కుప్పిలి కుప్పన్న అనునాతని కుటుంబము కుప్పన్నగారి కుటుంబంగా పిలువబడేది. కుప్పిలి అనే గ్రామ నామమును విడిచిబెట్టి 'కుప్పన్నగారి' అని వాడుకలోకి వచ్చి, అదే ఇంటిపేరుగా స్థిరపడింది.

అదే విధంగా సుందరిగారి, గురువుగారి అనే ఇంటి పేర్లు వచ్చాయి.

(17) సదాశివుని: పురుషోత్తమ గజపతిచే కోట బొమ్మాళి సంస్థానములో ఖజానా అధికారిగా నియమితుడైన నందిగాం సదాశివుని కుటుంబము వారు 'నందిగాం' అను గ్రామ నామమును విడిచి బెట్టి, సదాశివుని వారుగా తమ ఇంటి పేరును మార్చుకున్నారు.

(18) నాగమణి, చంద్రశేఖరుని: సదాశివుని, కుప్పన్నగారి, సుందరిగారి, గురవుగారి అనే యింటిపేర్లు వచ్చినట్టే ఈ ఇంటి పేర్లు కూడా వచ్చాయి.

(19) సాతుజోడ: సాత్ అంటే ఏడు కదా. పంచల చాపును ఒరియాలో 'జోడా' అంటారు. అల్లునికి వివాహకాలమందు 7 పంచల చాపులు యిచ్చారట. వాటిని పుచ్చుకున్న వరుని ఇంటి పేరు సాతు జోడ అయింది.

(20) సర్జులు: ఇది గ్రామ నామము కాదు. బిరుదు కానేకాదు. ఈ పదము నిఘంటువులో లేదు. అయితే సజ్జల సర్జులగా రూపాంతరం చెంది ఉంటుంది. 'సజ్జల' అంటే యుద్ధములో ఉపయోగించే కవచమునకు సంబంధించినది. పూర్వం కవచములను సరఫరా చేసేవారిని సజ్జల వారనేమో. అదే యింటి పేరైనది.

(21) విశాయి: 'విషయి' అంటే రాజని అర్థము. రాజ్యము లేలిన శిష్టకరణములున్నారు. అటువంటి కుటుంబము 'విషయి'గా తమ ఇంటిపేరును పెట్టుకుంటే అది రూపాంతరం చెందిన 'విశాయి'గా మారినది.

(22) మంగరాజు: 'మంగరాజు' అనే రాజు కుటుంబికులు వారి ంటి పేరు మంగరాజులుగా పెట్టుకున్నారు.

(23) భద్రాచలం ప్రాంతములో కొన్ని శిష్టకరణ కుటుంబములు స్థిరపడ్డాయి. అచ్చట విరుకాంట్రాక్టులు, వ్యాపారములు చేస్తున్నారు. వారి ఇంటిపేర్లు

జయన: రణరంగములో జయముపొదిన సైనికాధిపతి కుటుంబం అంటారు.

నడేకారి- గడేకారి: వీరిని గురించి ఇంతకు ముందే వ్రాశాను. కోశాధిపతులని. డబ్బు గడించే కుటుంబం గనుక వీరిని గడేకారులన్నారు. వారిలో కొందరు 'నడేకారి'గా వ్రాసుకుంటున్నారు అంటారు.

ఈ విధంగా శిష్టకరణములలో సుమారు 250 ఇంటి పేర్లు ఉన్నాయి. నేను తెలుసుకున్నవి 243. ఉత్తర హిందూదేశంలో ప్రధానంగా ఒరిస్సా రాష్ట్రములో స్థిరపడిన శిష్టకరణములు అక్కడ సాంప్రదాయాన్ని అనుసరించి తమ పేరునకు ముందు ఇంటి పేరు వ్రాయడాన్ని స్వస్తి చెప్తున్నారు.



Scanned by CamScanner

# శిష్టకరణముల గోత్రములు

| గోత్రము పేర్లు | ఇంటి పేర్లు |
|---|---|
| 1) యాజ్ఞవల్క్య లేక ఉల్కేశ్వర | (1) కుప్పిలి (2) కుప్పన్నగారి (3) ప్రతాపరావు (4) బొండపల్లి (5) కొట్టక్కి (6) తట్టికోట (7) బెలగాం (8) గడగమ్మ (9) గలావిల్లి (10) ముగడ |
| 2) భరద్వాజ | (1) పక్కి (2) భోగిల (3) రాయఘడ (4) మద్దారావు (5) రాజేటి (6) డొంకాడ (7) సింహాపు (8) వంతరాం (9) వీరఘట్టాం (10) దధిరావు (11) కూరాడ (12) భాసూరు (13) రేగులవలస (14) మణిపాత్రుని (15 నాగమణి (16) చౌదరి (17) కొట్టిస (18) రేగిడి (19) కొట్టు గుమడ (20) కిమ్మి (21) మానాపురం (22) బెహరా (బొంతల కోడూరు బెహరావారు) (23) రధిరావు (24) ఆరికతోట (25) చిలకల పల్లి (26) గొడబ (27) వాడాడ (28) ఊటపల్లి (29) నీలాయవలస (30) శివ్వాం (31) శిర్లాం (32) చంద్రశేఖరుని (33) కన్నాం (34) మేడపల్లి (35) బలివాడ (36) శేఖర మహంతి (37) గురుమహంతి (38) పొన్నాడ (39) రుద్ర మహంతి (40) నాగుమంత్రి (41) బందలుప్పి (42) కస్పా |
| 3) గౌతమ | (1) కరకవలస (2) రొట్ట వలస (3) ఉద్దవోలు (4) పాత్రుని మహంతి (5) మామిడిపల్లి (6) జక్కువ (7) బంటు పల్లి (8) గర్భాం (9) కొంపల్లి (10) బుదరాయ వలస (11) సామిణి (12) పోరాం (13) బూశాయ వలస (14) అక్కు మహంతి. |
| 4) ఆత్రేయ | (1) కొండవలస (2) మునగవలస (3) వాండ్రంగి (4) బగ్గాం (5) లావర (6) కలి మహంతి (బగ్గాం వారిలో కొందరు వాల్మీకి గోత్రికులున్నారు) |
| 5) మౌద్గల్య (ముద్గల) | (1) శేఖరమహంతి (వీరిలో భరద్వాజ గోత్రికులు కూడా ఉన్నారు) (2) శేఖరమహంతి (వీరిలో నాగేశ్వర గోత్రికులూ ఉన్నారు) (3) పంచాది (4) రేగ (5) తామరఖండి (6) మార్కొండ పుట్టి (7) మార్కొండ పట్నాయకుని (8) అరసాడ. |
| 6) వశిష్ట | శింగుమహంతి |
| 7) కౌండిల్య (కుండిన) | (1) మంత్రి (2) గజగంటరావు (3) మురహరిరావు (4) అమరాం (5)చిక్కాల వలస (6) వెంకు మహంతి (7) జయతి (8) ఆగూరు (9) గార (10) కొర్లాం |
| 8). శాండిల్య | (1) ఇప్పిలి (2) బలివాడ (వీరిలో భరద్వాజ గోత్రికులూ ఉన్నారు) (3) అమిటి (4) లోచర్ల (5) నందిగాం (6) కవిటి భద్ర (7) రావుపల్లి (8) పాచిపెంట (9) కూరాడ (10) శేఖరమహంతి (వీరిలో మౌద్గల్య గోత్రికులు కూడా ఉన్నారు) (11) బెహరా |
| 9) పరాశర | (1) నీలాడి (2) చక్రధర మహంతి (3) వీణెం |
| 10) కాశ్యప | (1) ముక్కువ (2) డబీరు (3) త్యాడ (4) కూనేటి (5) రాజపురం (6) గార (7) కోట గంద్రేటి (8) ఖస్పా (9) పురుషోత్తమ మహంతి (10) పద్మాపురం (11) బలగ (12) పట్నాయకుని (13) కణపాక (14) కొట్టు (15) లావుడి (16) అల్లెన (17) గంద్రేటి (18) సారయ వలస (19) కస్పా ముక్కువ (20) అల్లువాడ (21) శంభు మహంతి (22) దాసు మహంతి (23) శాంతి మహంతి (24) కాశీమహంతి (25)రాజాం (26) బిన్ను మహంతి (27) కొండు మహంతి (28) గౌతుల (29) ఏలూరి (30) తుంబలి (31) కొట్లంకి. |
| 11) శ్రీవత్స | (1) రాలపాత్రుని (2) సదాశివుని (3) అంపలాం (4) నందిగాం (వీరిలో శాండిల్య గోత్రికులూ ఉన్నారు) (5) బొద్దు మహంతి (6) పోలు మహంతి (7) పోతు |



Scanned by CamScanner

| | | |
|---|---|---|
| | | మహంతి (8) పోలాక (9) బోగి మహంతి (10) జగ్గు మహంతి (11) ఖాలంకి (12) ఇప్పల వలస |
| 12) | అంగీరస: (నాగేశ్వర, నాగాంగీరస, నాగఋషి, నాగశిర) | (1) పాపడ (2) రఘుపాత్రుని (3) ఉరిటి (4) నాగు మహంతి (5) జగ్గు మహంతి (6) నారాయణ మహంతి (7) పాట్నూరు (8) పెదపెంకి (9) సంత పురిటి (10) మక్కువ (11) అనంత పట్నాయకుని (12) పట్నాయకుని (13) కళ్లేపల్లి (14) మడపాం (15) మండాకురిటి (16) ఉద్దండరావు (17) శమంతరావు (18) వెదుళ్ళవలస (19) మరిపల్లి (20) కిమిడి (21) కూరాడ (22) రాజమహంతి (23) బెహరా పార్వతీపురం ప్రాంతీయులు) (24) కస్పా (25) వెంకుమహంతి (26) ఉర్లాం (27) కంద మహంతి (28) కంఠి మహంతి (29) రఘుమహంతి (30) లుంబూరు (31) ఊటపల్లి (32) పిట్టాడ (33) దీప్తి మహంతి (34) సింగు మహంతి (35) పేరు మహంతి. (36) [illegible] |
| 13) | కౌశిక | (1) ఎల్లు మహంతి (2) చంద్ర మహంతి (3) బలరామ మహంతి (4) రామమహంతి (5) కాశీ మహంతి (6) రాజ మహంతి (7) దుర్గ మహంతి (8) సాలి హుండాం (9) తోనంగి (10) కొర్లాం (11) శృంగవరపు కోట ప్రాంతపు బెహరా (12) పాట్నూరు (వీరిలో అంగీరస గోత్రికులూ ఉన్నారు) (13) తలసముద్రం (14) కంఠి మహంతి (వీరిలో అంగీరస గోత్రికులూ ఉన్నారు) వీరిలో కొందరు కణితి మహంతి అని వ్రాస్తున్నారు. |
| 14) | హరిత | (1) నర్సిపురం (2) దామోదర పాత్రుని (3) ములగ (4) చినగొడబ |
| 15) | శంఖు | (1) బాడంగి (2) చంచలాం |
| 16) | నాగేశ్వర | (1) లుంబూరు (2) ఇటిక (3) ఉరిటి (4) విశాయి (5) పార్వతీపురం (6) బెహరా (పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు ప్రాంతం వారు) (7) పాట్నూరు (8) కస్పా (9) రఘుపాత్రుని (10) రఘుమహంతి (11) రాజ మహంతి (12) మండాకురిటి (13) కూరాడ (వీరిలో శాండిల్య గోత్రికులు కూడా ఉన్నారు) (14) కిమిడి (వీరిలో కొందరు అంగీరస గోత్రికులు) (15) వెదుళ్ల వలస (16) మక్కువ (వీరిలో కాశ్యప గోత్రికులూ ఉన్నారు) (17) కళ్లేపల్లి (మొదట వీరు అంగీరస గోత్రికులు) (18) ఊటపల్లి (19) కాశీ మహంతి. (మొదట కౌశిక గోత్రికులు) (20) రాయఘడ (21) మరువాడ. (22) అప్పన్న మహంతి |
| 17) | గరుడోదర | దామోదర పాత్రుని |
| 18) | విశ్వాస (కాశ్యప నుండి) | బట్లంకి |
| 19) | వెలిసల | నడేకార, గడేకారి |
| 20) | అల్మిష | దశమంతరావు |
| 21) | విష్ణువర్ధన | మసపళ్ళ |



Scanned by CamScanner

# ఈ గ్రంథమును వ్రాయడానికి నాకు ఉపయోగపడిన్న ప్రధాన గ్రంథములు


(1) కూర్మ పురాణముల (2) పద్మ పురాణము (3) భవిష్య పురాణము (4) బ్రహ్మాండ పురాణము (5) విష్ణు పురాణము (6) స్కంద పురాణము (7) బృహద్ధర్మ పురాణము (8) దశవిధ బ్రాహ్మణ శాఖా వివరము (9) బృహన్నారదీయము (10) వేదనారాయణ కథాసుధారసము (11) పరాశరస్మృతి (12) నాడీ శాస్త్రము (13) విప్రవంశము (14) ఉజ్వరము (15) చరణ వ్యూహాము (16) శ్రీ ఉత్కళ విప్రవంశ ప్రదీపిక (17) గౌడ నియోగి రత్న భూషణము (18) శిష్టదర్శిని విమర్శాఖండము (19) బృహజ్యోతిషార్ణవము (2) శిష్టకరణ కులేతి హాస సంగ్రహము (21) మహా భారతము (22) రామాయణము (23) రఘువంశము (24) అమరము (25) మనుస్మృతి (26) స్మృతి ముక్తాఫలము (27) బృహజ్జాతిక (28) కరిణికోద్ధారిణి (29) హరివంశతి (30) ఉపనిషద్రత్నాకరము (31) గీతామకరందము (32) బైబిల్ (33) ఖురాన్ (34) ఆముక్త మాల్యద- శ్రీకృష్ణ దేవరాయలు (35) బ్రిటిష్ హిస్టరీ (36) ఇండియన్ హిష్టరీ (37) శ్రీగౌరంగ లీలామృతము - ఉరిటి జానకిరామ పాఠనాయకులు, (38) ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి - ఆచార్య ఖండవిల్లి లక్ష్మీరంజనం, శ్రీ ఖండవిల్లి బాలేందు శేఖరం (39) ఆంధ్ర సర్వస్వము -శ్రీ మాగంటి బాపినీడు (40) ఆంధ్రుల చరిత్ర - శ్రీ చిలుకూరి వీరభద్రరావు (41) ఆంధ్రదేశ చరిత్ర సంగ్రహము - శ్రీ మల్లంపల్లి సోమశేఖర వర్మ (42) ఆంధ్రుల చరిత్ర - శ్రీ నేలటూరి వెంకట రమణయ్య. (43) ఆంధ్రుల సాంఘిక చరిత్ర (శ్రీ సురవరపు ప్రతాపరెడ్డి, (44) ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర - మనచరిత్ర. శ్రీ ఏటుకూరి బలరామమూర్తి (45) ఆంధ్ర వాచస్పత్యము - శ్రీ కోట్ర శ్యామల కామశాస్త్రి (46) ఆంధ్రభాషా సంజీవని (1871) (47) కాకతీయాంధ్రయుగ చరిత్ర- శ్రీ చిలుకూరి వీరభద్రరావు (48 శాతవాహన సంచిక - శ్రీ మారేమండ రామారావు (50) శూద్రులెవరు - డాక్టరు అంబేద్కర్ (51) కుల నిర్మూలన - డాక్టర్ అంబేద్కర్ (52) శూద్రులు, ఆర్యులు - డాక్టర్ అంబేద్కర్ (53) వేదాలంటే ఇవేనా? శ్రీయల మంచిలి వెంకటప్పయ్య (54) తెలుగు సాహిత్యంపై ఇంగ్లీషు ప్రభావం - డా॥ కొత్తపల్లి వీరభద్రరావు (55) వర్ణ వ్యవస్థ శ్రీ సి.వి. (56) రుగ్వేద ఆర్యులు - శ్రీ రాహుల్ సాంకృత్యాయన్ (57) వేమన శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ (58) విజ్ఞాన సర్వస్వము - తెలుగు భాషా సమితి, హైదరాబాదు వారి ప్రచురణ (59) విశ్వ విజ్ఞాన దర్శిని - శ్రీ జె. నరేంద్రదేవ్ (60) సుజన రంజని (1867) (61) తత్వబోధిని (1864-69) (62) వివేకవర్ధిని (1874) (63) బంధుసేవ (1929) (64) బహుజన వారపత్రికలు - సర్దార్ గౌతులచ్చన్న సంపాదకీయం (65) తెలుగువాణి - ప్రపంచ మహాసభల ప్రత్యేక సంచిక (1975) (66) సకల విద్యాభివృద్ధిని (1872) (67) నవ్యభారతి పత్రికలు, (68) మహాగోవింద సూత్రాంతము (69) దధ వంశము (70) A forgotten chapter of Andhra History _- M.S. Sarma (71) Early history of Andhra Country - K. Gopalachari (72) Early dynastics of Andhra Desa - B.V. Krishna Rao (73) Village Communities in the east and West Merry Naire (74) Culture and Civilisation in Ancient India - Kosambi (75) Early Indian Religions - Benarje (76) Religion and Society among Coorg. (77) Sri Venkateswara Oriental Series NO. 38 - Prof. P.V. Ramaniya Swamy(78) సుమతీ శతకము (79) కుమారీ శతకము (80) కళింగదేశ చరిత్ర (81) భారత రాజ్యాంగ చట్టము (82) ఇండియన్ ఏంటిక్యుయరీ (83) హిష్టరీ ఆఫ్ మైగ్రేషన్స్ (84) దక్షిణ హిందూ దేశ శాసనముల సంపుటి (85) సార సంగ్రహ గణితము (86) గణిత శాస్త్ర సంగ్రహము (87) క్రీ॥శ॥ 1847 నాటి పెద్ద బాలశిక్ష. (88) ఆంధ్రభాషాను శాసనము - మల్లాది సూర్యనారాయణ శాస్త్రి ఇంకా ఎన్నో-ఎన్నెన్నో.


Scanned by CamScanner

## ప్రముఖుల ప్రశంసలలో కొన్ని

**P.S.PRAKASA RAO,** B.A.,B.L.
President,
All India Sista Karanam Association

Parvatipuram,
8th November'86

I read 'Sista Karanamula Sumpoorna Charitra' wirtten by Sri Kondavalasa Chalapathi Rao Patnaik of Srikakulam. It is a masterly production reflecting deep study and Collection of data from pre-historic and historic sources.

I am proud of the author and I hope every member of our community will be benefited by reading the book.

Sd/-
**P.S. PRAKASA RAO**

**ER. PRAHALLAD PATNAIK,** B.Sc (Eng) Hons,
D.A.C. (Glasgow); (U.K.); F.I.E. (India).,
Chief Engineer (Retd), Govt of orissa
Vice President, All India Sista Karanam Association.

9, Forest Park,
Bhubaneswara-9
Dt: 11-12-1986

I was glad to glance through Sri K. Chalapathi Rao Patnaik's look "Sista Karanamala Sampoorna Charitra". I hope it will receive the attntion of our community people.

I entreat every member of our community to go through the valuable information collected by our brother Sri Chalapathi Rao Patnaik and transformed into a book for our guidance.

I wish him success in his humanitarian endeavours.

Sd/-
**PRAHALLAD PATNAIK**

**R.S. PRASAD PATNAIK,**
District and Sessions Judge,
Presently Registrar, Administrative Tribunal,
ORISSA STATE

BHUBANESWAR,
20.12.1986

The author of this book Sri K. Chalapathi Rao Patnaik needs no introduction as he is popular in Andhra Pradesh for his social, refermative and political activities. His book on Sista Karan Community is a monumental biblegraphy depecting the origin, development, cultural, social aspects of the Sista Karan Community.

This book gives a graphic picture of the Characteristic features of the Sista Karan Community with historic background little known to the Society. The author's elucidation with facts and figures not only speak of his depth of knowledge but also a pride for the Community in particular and the Society in general. Nothing gives me more pleasure than to see this book in wide circulation because it is readable, palatable and digestable.

Sd/-

**R.S. PRASAD PATAIK**



Scanned by CamScanner

**Dr. T. JOGA RAO, MAJOR, I.A.M.C. (RETD)**
HONOURARY PRESIDENT,
ANDHRA PRADESH SISTA KARANAM ASSOCIATION,

TEKKALI,
24-10-1987

I am gald I could go through the book "The Complete history of Sista Karanams" written by sri K. Cha Rao Patnaik. It reveals a lot deep scholarship, patient research dotted with references and cross references and is, the authoritative.

Sd/-
**I. JOGA RAO**
Anantha Villa,
Ambedkar Junction, Srikakula
17-4-1990

**A. JAYAMANMADHA RAO, B.A., L.L.B.,**
Deputy Collector (Retired)

A rare collection of valuable information of antiquity called out from records published by eminent writers also un-published and yet reliable records consigned to Rickety racks, this Compendium, which is a genuine pro of untiring efforts put in for 8 long years by the author's the first of its kind, in the history of Sista Karanam ca Collection, by siering Chauff from grain, the redundant from the essential, is no mean job and it calls for courage determination and in this, he author has accomplished his job with admirable ease and absolute confidence. I am s this realisation gives the author the greatest satisfaction.

The only service any one of us can do as an acknowledgement to his service is to see that as many copies possible of this book are rolled out and each house of our Sista Karanam Caste possesses one such.

Sd/-
**A. JAYAMANMADHA RAO**

Sarva Mangala Nivas
Gandhi Nagar,
SRIKAKULAM,
Dt. 22-04-1990

**SAHINI SATYANARAYANA PATNAIK,**
Retired District Educational Officer,
Ex-Chairman, Ist Class Bench Court,
Ex-President, House Building Society.

It is with great pleasure that I read the book entitled 'The Complete history of Sista Karanams" wirtten by S K. Chalapathi Rao Patnaik. I felt in my heart of hearts that a useful book pertaining to our community is a real lon felt need and this book is useful, interesting and informative. I congratulate the author for attempting such a herculea task which requires patient and deep study for years together, with understanding clarity of thought, clarity of ideas an guide the posterity. In my humble openion this book satisfies them.

Sd/-
**S. SATYANARAYANA**

లాల్ బహదూర్ శాస్త్రి నగర్.
శ్రీకాకుళం. తే 5-5-1988

**బూరవిల్లి కృష్ణ మూర్తి, ఐ.ఆర్.యస్,**
రిటైర్డు ఇన్‌కమ్ టెక్స్ ఆఫీసరు.

రచయిత అవిరళ కృషిసల్పి, తమ బంధు వర్గానిక్కీ, భావి తరానికి మార్గదీపికను సృష్టించుట ఎంతో అభినందనీయు. రచయితకు గౌరవాభివాదములు.

శ్రీ బి. కృష్ణమూర్తి



Scanned by CamScanner